ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 321, పేజీలు : 10+4 వెల : 6.50

సిరిల్ రాంఫోసాకే మళ్లీ దక్షిణాఫ్రికా పగ్గాలు 5లో
మే 9 నుంచి ఎంసెట్ పరీక్షలు 7లో

# ఆరు రాష్ట్రాల్లో కిసాన్ సెల్‌లు

- ఈ నెలాఖరు లోగా ప్రారంభం
- క్రిస్మస్ తర్వాత దేశమంతా బిఆర్ఎస్ కార్యాలయాలు
- ఆంధ్ర నుంచి భారీగా చేరికలకు సంప్రదింపులు
- ఏపిలో జిల్లాల వారీగా కార్యాలయాలు
- నెలాఖరున ఢిల్లీలో సిఎం కెసిఆర్ జాతీయ మీడియా సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** క్రిస్మస్ పండుగ తర్వాత దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు డిసెంబర్ నెలాఖరు నుంచి ఊపందుకోనున్నాయి. పార్టీ అధినేత కెసిఆర్ సూచనలతో పలు రాష్ట్రాల్లో ఇప్పటికే క్షేత్ర స్థాయిలో ప్రారంభానికి బిఆర్ఎస్ సిద్దమైంది. డిసెంబర్ నెలాఖరు కల్లా 6 రాష్ట్రాల్లో భారత రాష్ట్ర కిసాన్ సమితి(బిఆర్ఎస్ కిసాన్ సెల్) ప్రారంభం కానున్నాయి. మహారాష్ట్ర,కర్ణాటక,ఒడిసా సహా పలు రాష్ట్రాల్లో బిఆర్ఎస్ జెండాలు ఎగరనున్నాయి. తద్వారా బిఆర్ఎస్ జాతీయ స్థాయిలో తన వాణిని వినిపిస్తూ దేశ ప్రజలను ఆకర్షిస్తూ చారిత్రక దశలో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించనున్నది. ఈమేరకు దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ భావజాల వ్యాప్తి కోసం పలు భాషల్లో పాటలు,సాహిత్యం సిద్ధం చేస్తున్నారు. ఈ దిశగా సిఎం కెసిఆర్ కన్నడ, మరాఠా, ఒడిస్సా సహా పలు భారతీయ భాషల సాహిత్యకారులు,పాటల రచయి తలకు సూచనలు ఇస్తున్నారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు పలు రాష్ట్రాలు సహా ఆంధ్రప్రదేశ్ నుంచి భారీ ఎత్తున సంప్రదింపులు జరుగుతున్నాయి. మద్దతు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో పలువురు ప్రముఖులు సంస్థలు సంప్రదింపులు జరిపారు.డిసెంబర్ నెలాఖరు కల్లా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఢిల్లీలో జాతీయ మీడియా సమావేశం నిర్వహించనున్నారు. బిఆర్ఎస్ విధి విధానాలు ప్రకటన చేయనున్నారు. పార్టీపేరును మార్చుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ≫7



ఐఐటి ఫ్యాకల్టీ నియామకాల్లో
## రిజర్వేషన్లు పాటించండి
### కేంద్రానికి 'సుప్రీం' ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశంలోని అన్ని ఐఐటిల్లో బోధనా విభాగంలో రిజర్వేషన్లు పాటించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. కొత్త నియామకాలు, పదోన్నతులు, రీసెర్చి డిగ్రీ పథకాలు, కేంద్ర విద్యాసంస్థల్లో టీచర్ల కేడర్‌లో రిజర్వేషన్ల చట్టం 2019ని అమలు చేయాలని ఆదేశించింది. ఎస్ఎన్ పాండే అనే ప్రముఖుడు దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం వెంటనే కేంద్రంతోపాటు ఐఐటిలన్నింటికీ కూడా వర్తించేలా ఆదేశాలు జారీచేసింది. ఐఐటిలు పూర్తిస్థాయిలో రిజర్వేషన్‌విధానాలు అమలు చేయాలని కోరింది. ఇప్పటివరకూ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు సుప్రీం గుర్తించింది. జస్టిస్ ఎంఆర్‌షా, సిటి రవికుమార్ న్యాయమూర్తులున్న బెంచ్‌పైకి విచారణఖు వచ్చిన ఈ పిటిషన్‌పై వాదోపవాదనలు విన్న తర్వాత కేంద్ర విద్యాసంస్థలు టీచర్స్ కేడర్ రిజర్వేషన్ చట్టం ≫2



# ఇడి ఛార్జిషీటులో కవిత.. మాగుంట

## రామచంద్రపిళ్లై, గౌతమ్, అభిషేక్‌రావు, రాఘవరెడ్డికి 'ఇండోస్పిరిట్'లో వాటా

### ఢిల్లీ లిక్కర్ స్కాం కొత్త మలుపు

**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ, ఎంఎల్‌సి కవిత పేరు మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే ఒకసారి కవిత పేరును ప్రస్తావించిన ఈడీ అధికారులు, ఇదే అంశంపై ఆమెను ఇటీవల హైదరాబాద్‌లో విచారించ డం తెలిసిందే. ఇక తాజాగా ఇదే కేసులో మంగళవారం నాడు ఢిల్లీ సిబిఐ స్పెషల్ కోర్టులో సమీర్ మహేంద్రు విషయమై ఈడీ అధికారులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో కవిత పేరును మరోసారి ప్రస్తావించారు. కవితతో పాటు ఎపిలోని వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహా ఇంకొందరి పేర్లను ఈడీ సమీర్ మహేంద్రు ఛార్జిషీట్‌లో ప్రస్తావించింది. ఈ ఛార్జిషీట్‌లో అనేక సంచలన విషయాలను ఈడీ వెల్లడించింది. సమీర్ మహేంద్రు కంపెనీ ఇండో స్పిరిట్‌లో కవితతో పాటు మాగుంట శ్రీనివా సులు రెడ్డికి 32 శాతం వాటా వుందని ఈడీ తన అభియోగ పత్రంలో పేర్కొంది. ఈ విషయాన్ని స్వయంగా సమీర్ మహేంద్రు చెప్పినట్లుగా వెల్లడించింది. ఆ కంపె నీలో వీరిద్దరు నిజమైన భాగస్వాములుగా వున్నారని ఈడీ పేర్కొంది. ఇదే కేసులో రామచంద్ర పిళ్లై, ముత్తా గౌతం, అభిషేక్‌రావు, మాగుంట రాఘవరెడ్డిలకు కూడా వాటావుందని ఈడీ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణంలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలను ముందుకు నడిపేందుకుగానూ ఒబెరాయ్ హోటల్ లో మాగుంట శ్రీనివాస్ రెడ్డి సమావేశం ≫2

రెండో రోజు కొనసాగిన రోహిత్‌రెడ్డి విచారణ 7లో

## సిఎం కెసిఆర్‌తో పంజాబ్ సిఎం మాన్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్20:** పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ హైదరాబాద్‌లో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుతో సమావేశమయ్యారు. పలు ≫2



మంగళవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన పంజాబ్ సిఎం భగవంత్ మాన్



# డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ

## అవాస్తవమని తేలితే.. చెప్పుతో కొట్టుకునేందుకు బండి సిద్ధమేనా?

### సంజయ్‌కు సవాల్ విసిరిన మంత్రి కెటిఆర్

### పనికి మాలిన మాటలు వద్దు.. కరీంనగర్‌కు ఏం చేశావో చెప్పాలి

### నిజంగా హిందువు అయితే వేములవాడ అభివృద్ధికి రూ.500 కోట్లు తేవాలి: మంత్రి

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** డ్రగ్స్ టెస్ట్ కోసం నా రక్తం, బొచ్చు కూడ ఇచ్చి తాను నిజాయితీగా భయటకు వస్తానని తెలిపారు. నిజాయితీగా భయటకు వచ్చిన తరువాత కరీంనగర్ కమాన్ చౌరస్తా వద్ద బండి సంజయ్ తన చెప్పుతో కొట్టుకునేందుకు సిద్దంగా ఉండాలని మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు సవాల్ విసిరారు. సిరిసిల్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు బండిసంజయ్ మనిషా.. పశువా అంటూ విరుచుకుపడ్డారు. రాజకీయంగా ఎదుర్కొనలేని దద్దమ్మలు వేట కుక్కలను ఉసిగొల్పుతున్నాయని ధ్వజమెత్తారు. పాల్త్ మాటలు, రాజకీయాలు ఎందుకు.. చెప్పుతో కొట్టుకునేందుకు సిద్ధమయితే ఇక్కడే ఉంటా దమ్ముంటే డాక్టర్‌ను తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. తమ ప్రత్యర్థులు తెల్లారి లేవగానే కెసిఆర్‌ను తిట్టడం తప్ప చేసిన మంచి పని లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గత ఎనిమిదన్నర సంవత్సరాలుగా కెసిఆర్ నాయకత్వంలో ప్రగతి శీల పద్దతిలో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాక ముందు సెస్ పరిధిలో 34 విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఉండేవని తెలంగాణ వచ్చిన తరువాత 51 కోట్లతో 34 సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మరో ఐదు కొత్త సబ్ స్టేషన్‌లు ఏడున్నర కోట్లతో త్వరలో ప్రారంబించుకోబోతున్నట్లు తెలిపారు. సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయం పాటించినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 15 స్థానాల్లో బలహీనవర్గాలకు 9స్థానాలను కేటాయించినట్లు తెలిపారు. మార్కెట్ కమిటిల్లో మహిళలకు, వైన్స్ షాపులలో రిజర్వేషన్‌లు కూడ కల్పించినట్లు గుర్తుచేశారు. సెస్ పరిధిలో నేతన్నలకు 50శాతం విద్యుత్ సబ్సీడి ఇస్తున్నామని అలాగేనాణ్యమై విద్యుత్‌ను సరఫరా చేస్తూ ముందుకు వెళుతున్నామని పెర్కోన్నారు. రైతులకు, నేతన్నలకు మేలు చేసే బిఆర్ఎస్ మద్దతు ఇస్తున్న అభ్యర్థులకు గెలిపించాలని కెటిఆర్ కోరారు. ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులకు విమర్శలు తప్ప చెప్పుకోవడానికి ఏం లేవన్నారు. తెలంగాణ ఏర్పడ్డకా ఏం జరిగిందో రైతులు, నేతన్నలు, ఆసాములు ఆలోచించాలన్నారు. దుర్భిక్ష ప్రాంతంగా ఉన్న సిరిసిల్లను దాన్యాపు రాశుల బండగారంగా మార్చామని మంత్రి చెప్పారు. ఎర్రటి ఎండల్లో కూడ చెరువులు మత్తడి దూకుతున్నాయంటే అది కెసిఆర్ ఘనత అన్నారు. బిజెపి నాయకులకు దమ్ముంటే నేతన్నలకు చేసిన ఒక మంచి పని చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌కు చాతనయితే సిరిసిల్లకు మెగా పవర్ లూం క్లస్టర్‌ను తేవాలని మంత్రి డిమాండ్ ≫2



## గాంధీభవన్‌లో పైరవీకారులకే చోటు: కోమటిరెడ్డి

2లో




## కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు రెడీ

### నేటి నుంచి 9 జిల్లాల్లోని గర్భిణులకు సాయం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్‌ను నేటి(బుధవారం) నుంచి పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిలాలోన్ల కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్‌ను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నేడు కామారెడ్డి నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. కామారెడ్డి కలెక్టరేట్ నుంచి మంత్రి హరీష్ రావు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. మిగిలిన ≫2

# సంక్షోభ పరిష్కారానికి రానున్న దిగ్విజయ్



### కాంగ్రెస్ నేతలకు ఫోన్ చేసిన ఖర్గే
### పెద్దల సూచనతో సమావేశం రద్దు చేసుకొన్న సీనియర్లు
### దిగ్విజయ్‌తో మాట్లాడిన వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** రాష్ట్ర కాంగ్రెస్ కమిటీల ప్రకటనతో రేగిన అసంతృప్తి జ్వాలలను చల్లార్చేందుకు పార్టీ అధిష్టానం రంగంలోకి దిగింది. వలసవాదులకు పదవులు దక్కాయని... జెండా మోసిన వాళ్లకి అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ఇటీల సమావేశమైన అసంతృప్తుల వర్గం.... ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి నివాసంలో మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు. ఈ పరిణామాలతో పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొన్న వేళ.... అధిష్ఠానం రంగంలోకి దిగింది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు... ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్,దిగ్విజయ్‌సింగ్ స్వయంగా అసంతృప్త నేతలతో మాట్లాడారు. మహేశ్వర్‌రెడ్డి నివాసంలో సాయంత్రం అసంతృప్తనేతల భేటీకి ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలోనే దిగ్విజయ్‌సింగ్ ఆయనకు ఫోన్ చేశారు. తాజా పరిణామాలను ఆరా తీసిన దిగ్విజయ్... రెండు రోజుల్లో హైదరాబాద్ వస్తామని,ఏమైనా సమస్యలుంటే చర్చిద్దామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని రద్దు చేయాలని ఆయన సూచించారు. ఈ క్రమంలోనే సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఫోన్ చేశారు. దిగ్విజయ్‌సింగ్ రాష్ట్రానికి వచ్చి సీనియర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఖర్గే హామీ ఇచ్చారు. సమావేశం రద్దు విషయాన్ని తక్షణమే అందరికీ చేరవేయాలని సూచించారు. మరోవైపు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ ఫోన్ చేసి సమావేశాలను వాయిదా వేసుకోవాలని,సమస్యలు ఉంటే కూర్చొని చర్చిద్దామని స్పష్టం చేశారు. దీంతో మంగళవారం జరగాల్సిన సమావేశం రద్దయింది. కాగా, కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న ఎంపీకోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిగ్విజయ్‌సింగ్‌కు ≫7





'అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం' సందర్భంగా పార్లమెంటువద్ద ప్రదర్శన తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తదితరులు

# కెసిఆర్‌తో పంజాబ్ సిఎం మాన్ భేటీ

≫ కార్యక్రమాల నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ హైదరాబాద్ నగరానికి వచ్చారు. సాయంత్రం ప్రగతి భవన్‌కు చేరుకున్న పంజాబ్ ముఖ్యమంత్రికి సిఎం కెసిఆర్ పూల బొకే ఇచ్చి సాదరంగా స్వాగతం పలికి లోపలికి తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా దేశ పరిస్థితులు,జాతీయ రాజకీయాలతో పాటు కేంద్ర ప్రభుత్వ వైఖరి,రాష్ట్రాల ఇబ్బందులు ఇతర అంశాలపై ఇరువురు ముఖ్యమంత్రులు చర్చించినట్లు సమాచారం. తెలంగాణ ప్రగతి, పంజాబ్ రాష్ట్ర పాలన తదితర అంశాలపై ఇరువురు ముఖ్యమంత్రులు చర్చించారు. భారత్ రాష్ట్ర సమితి కేంద్ర కార్యాలయాన్ని సిఎం కెసిఆర్ ఇటీవల ఢిల్లీలో ప్రారంభించారు.

నాటి నుంచి పలు రాష్ట్రాలకు చెందిన ఆయా పార్టీలకు చెందిన నాయకులు,రైతు సంఘాల నాయకులు కెసిఆర్‌తో సమావేశమవుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న రైతు వ్యతిరేక నిర్ణయాలు ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. జాతీయ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన నేపథ్యంలో పంజాబ్ సిఎం మాన్ సిఎం కెసిఆర్‌ను ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ చర్చల అనంతరం,సిఎం కెసిఆర్ పంజాబ్ సిఎం మాన్‌కు శాలువా కప్పి,మెమొంటో బహూకరించి వీడ్కోలు పలికారు. ఈ సమావేశం సందర్భంగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్,ఎమ్మెల్సీ ఎస్.మధుసూధనాచారి,కడియం శ్రీహరి,ప్రభుత్వ విప్ బాల్క సుమన్,ఎమ్మెల్యేలు ఎ.జీవన్‌రెడ్డి,గువ్వల బాలరాజు, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, సిఎం కార్యదర్శి భూపాల్‌రెడ్డి,మాజీ ఎంపీ ఎస్.వేణుగోపాలచారి, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఛైర్మన్ రవీందర్‌సింగ్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఊడిగ ఆంజనేయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛార్జిషీటులో కవిత.. మాగుంట

≫ ఏర్పాటు చేసినట్లు ఈడీ వెల్లడించింది. ఈ సమావేశంలో కవితతో పాటు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, విజయ్ అరోరా తదితరులు పాల్గొన్నారని ఈడీ పేర్కొంది. దీని తరువాతే ఈ కుంభకోణం తాలూకు పనులు వేగం అందుకున్నాయని ఈడీ వెల్లడిం చింది. కాగా ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జిషీట్‌లో వెలుగు చూసిన వివరాల నేపథ్యంలో కవిత, మాగుంట శ్రీనివాస్ రెడ్డి తదితరులను ఈడీ అ ధికారులు మరోదఫా విచారించే వీలుందని సమాచారం. ఈ కేసులో ఇంతకు ముందే కవిత పాత్ర వుందని ఈడీ తేల్చడం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా వున్న వారికి చెందిన 32 సెల్‌ఫోన్లను కవిత ధ్వంసం చేసినట్లు ఈడీ ఆరోపించడం విదితమే. ఈఫోన్ నంబర్ల వివరాలు, అవి ఎక్కడ కొన్నదీ, ఎక్కడ ధ్వంసం చేసిందనే వివరాలను కూడా ఈడీ పేర్కొనడం తెలిసిందే.

ఢిల్లీ లిక్కర్ స్కాంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూలో గల సిబిఐ ప్రత్యేక కోర్టులో మంగళవారం విచారణ మొదలయ్యింది. ఈ ఛార్జిషీట్‌లో కీలక నిందితుడుగా వున్న సమీర్ మ హేంద్రును ఈడీ అధికారులు ఈ సందర్భంగా కోర్టులో హాజరు పరిచారు. సమీర్ మహేంద్రుకు చెందిన నాలుగు గోల్‌మాల్ కంపెనీలపై మూడు వేల పేజీలతో కూడిన ఛార్జిషీట్‌ను ఈడీ దాఖలు చేయడం తెలిసిందే. కాగా విచారణ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు కోర్టులో తమ వాదనలు వినిపిస్తూ సమీర్ మహేంద్రు ఈ స్కాం లో కీలకంగా వున్న వ్యక్తిగా తెలిపారు. ఇండో స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు సమీర్ మహేంద్రు డైరక్టర్‌గా వున్నాడని, ఈ కేసులో 14వ నిందితుడుగా వున్న రామచంద్ర పిళ్లైతో కలిసి అతను అనేక రకాల వ్యాపారాలు చేస్తున్నాడని న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ఈ స్కాంలో సమీర్ మహేంద్రుతో పాటు రామచంద్ర పిళ్లై కలిసి రెండు కోట్ల 30 లక్షల రూపాయలు కమీషన్‌గా వసూలు చేశారని వారు కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో కమీషన్ రూపంలో వచ్చిన డబ్బులను ఢిల్లీ ప్రభుత్వంలోని పెద్దలకు ఇచ్చారని వారు వివరించారు. కాగా ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్న సిబిఐ ప్రత్యేక కోర్టు మొదటి విచారణను చేబట్టి దీనిపై తదుపరి వి చారణను జనవరి ఐదవ తేదీకి వాయిదా వేసింది.

## గాంధీభవన్‌లో పైరవీకారులకే చోటు: కోమటిరెడ్డి

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో పైరవీకారులకే చోటు దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్త పిసిసితో సమానమేనని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ కమిటీలో తామిచ్చిన పేర్లను పట్టించుకోలేదని, సీనియర్లకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరికీ ఒకే గౌరవం ఉంటుందన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ నుండి ఫోన్‌లో మాట్లాడి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్‌ను నియమించారని చెప్పారన్నారు. పార్టీ రాష్ట్ర అబ్జర్వర్‌గా దిగ్విజయ్‌సింగ్‌ను అధిష్టానం కేటాయించడం హర్షణీయమన్నారు. ఆయనకు రాష్ట్రంలోని పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. సీనియర్లతో మాట్లాడి హుజూరాబాద్‌లో టిపిసిసి ఎందుకు ప్రచారం చేయలేదో, మునుగోడు నియోజకవర్గంలో నాకు తెలియకుండా సభ పెట్టి నన్ను తిట్టడం, మార్ఫింగ్ వీడియోలనపూఐ విచారణ చేయాలన్నారు. జిల్లా కమిటీతో పాటు కొన్ని చోట్ల పీసీసీ కమిటలో బలమైన నాయకులకు చోటివ్వలేదని, గాంధీ భవన్‌లో పైరవీకారులకు ఇచ్చిన లిస్టును జిల్లా సీనియర్ నాయకులతో చర్చించలేదని, 20 మాసాలవుతున్నా జిల్లాల వారీగా పీసీసీ ప్రెసిడెంట్ మీటింగ్ పెట్టలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పులపాలు చేశారని, ఆరోగ్యశ్రీ లేక ఎంతో మంది పేదలు అనారోగ్యాలకు గురై అప్పులపాలవుతున్నారన్నారు. బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు జనవరి నెలలో రైతు పాదయాత్రను నిర్వహిస్తామన్నారు. అనుమతి ఇవ్వకుంటే కోర్టు నుండి అనుమతి తెచ్చుకోనైనా పాదయాత్ర చేపడతామన్నారు. మరో రూ. 100 కోట్లు పెడితే సొరంగ మార్గం పూర్తి అవుతుందన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నన్ను ఎన్‌కౌంటర్ చేసినా రైతుల కోసం పాదయాత్ర చేస్తానన్నారు. ఆయన వెంట నిరంజన్‌రెడ్డి, దైద రవీందర్, వంగూరి లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి ఉన్నారు.

# కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు రెడీ

≫ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారు. మతాశిశు సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కేసీఆర్ కిట్స్‌ను అందిస్తున్న రాష్ట్ర సర్కార్.. ఇప్పుడు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లకు రూపకల్పన చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నేటి నుంచి 9 జిల్లాల్లో కిట్లు పంపిణీ చేసేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అత్యధికంగా ఎనీమియా(రక్త హీనత) ప్రభావం ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రికొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కుమ్రురంభీం ఆసిఫాబాద్, ముగులు, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్‌ను వైద్య, ఆరోగ్య శాఖ తరపున పంపిణీ చేయనున్నారు. అధికారుల లెక్కల ప్రకారం 1.25 లక్షల మంది గర్భిణీలకు ఇది ఉపయోగపడనుంది. మొత్తంగా 2.50 లక్షల కిట్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందు కోసం రూ. 50 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్‌ల పోషకాహారం ద్వారా అందించి రక్తహీనత తగ్గించడం, హీమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రిషన్ కిట్ల లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో కిట్‌ను రూ. 1962తో రూపొందించి, కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. గర్భిణీలకు 13 నుంచి 27 వారాల మధ్య జరిగే రెండో ఏఎన్‌సీ చెకప్ సమయంలో ఒకసారి.. 28 నుంచి 34 వారాల మధ్య చేసే మూడో ఏఎన్‌సీ చెకప్ సమయంలో రెండోసారి ఈ కిట్లను ఇవ్వడం జరుగుతుంది. 9 జిల్లాల్లోని 231 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్‌ను పంపిణీ చేయనుంది.

**గర్భిణీల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు..**

మాతాశిశు సంరక్షణలో భాగంగా ప్రభుత్వం కేసీఆర్ కిట్స్‌ను అందజేస్తుంది. ఇప్పటి వరకు 13,90,634 మంది లబ్ధిదారులకు రూ. 243 కోట్ల విలువ చేసే 12,85,563 కిట్లను పంపిణీ చేసింది. రూ. 1261.61 కోట్లను ఆర్థికసాయం కింద, డీబీటీ ద్వారా ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఇలా కేసీఆర్ పథకం కోసం ఇప్పటి వరకు రూ. 1500 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు గణనీయంగా పెరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30 శాతంగా ఉన్న ప్రసవాలు నేడు గణనీయంగా పెరిగి 66 శాతానికి పెరిగాయి. అలాగే అనవసర సీ-సెక్షన్ల రేటును తగ్గించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇస్తుంది. ఇప్పుడు కొత్తగా అమలు చేయనున్న కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ గర్భిణీలకు వరంగా మారనున్నాయి.

**ఎనీమియా నుంచి విముక్తి కోసం..**

రక్తహీనత(ఎనీమియా) గర్భిణీల పాలిట శాపంగా మారుతోంది. గర్భిణీలకు ప్రసవాలు సంక్లిష్టంగా మారుతున్నాయి. ఎనీమయా నివారించడం వల్ల మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. మతాశిశు సంరక్షణ కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మాతృ మరణాలు తగ్గించడంలో గొప్ప వృద్ధిని నమోదు చేసింది. ఈ నెలలో కేంద్ర ప్రభుత్వ శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వేన ప్రకారం, మాతృ మరణాల రేటు 2014లో 92 ఉండగా.. ప్రస్తుతం 43కి తగ్గింది. మాతృ మరణాలను తగ్గించడంలో దేశంలో 3వ స్థానంలో నిలిచింది. ఈ సంఖ్యను మరింత తగ్గించేందుకు గానూ కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని అమలు చేస్తుంది. తొలిదశలో భాగంగా గర్భిణుల్లో ఎనీమియా ప్రభావం ఎక్కువగా ఉన్న 9 జిల్లాల్లో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుంది. 9 జిల్లాల్లో ఎనీమియా శాతం.. ఆదిలాబాద్-72, భద్రాద్రి కొత్తగూడెం- 75, జయశంకర్ భూపాలపల్లి-66, జోగులాంబ గద్వాల్- 82, కుమ్రంభీం ఆసిఫాబాద్- 83, ములుగు- 73, నాగర్‌కర్నూల్- 73, కామారెడ్డి-76, వికారాబాద్- 79 శాతంగా ఉంది. ప్రభుత్వం పంపిణీ చేయనున్న కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్‌లో.. కిలో న్యూట్రిషన్ మిక్స్ ఫౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్, ఒక కప్పు, ఒక ప్లాస్టిక్ బాస్కెట్ ఉంటాయి.



మంగళవారం రాజస్థాన్‌లో కొనసాగిన జోడోయాత్రలో సంప్రదాయ కళలను తిలకిస్తున్న రాహుల్

# డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ

≫ చేశారు. అడ్డమైన చట్టాలు తెచ్చి 13 నెలల పాటు రైతులను అరిగోస పెట్టి వందలాది మందిని చంపిన ఘనత కేంద్రానిదేనన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ భైంసాను దత్తత తీసుకుంటానని చెప్పాడని నిన్ను గెలిపించిన కరీంనగర్‌కు చేసిన మంచి పనులు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లకు పవర్‌లూం మెగా క్లస్టర్ కావాలని గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలోని అడ్డమైన మంత్రుల వద్దకు పోయి దండం పెట్టిన స్పందన లేదని ఆరోపించారు. దమ్ముంటే సంజయ్ సిరిసిల్లకు మెగా పవర్ లూం క్లస్టర్ ఇప్పించాలని మంత్రి కెటిఆర్ డిమాండ్ చేశారు. నిజంగా నువ్వు హిందువయితే, హైందవధర్మం మీద ప్రేమ ఉంటే వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి 500 కోట్లు ప్రధానమంత్రితో మాట్లాడి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఉత్త సొల్లు పురాణం, మాటలు తప్ప ఏం లేదని మంత్రి ఎద్దేవా చేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నపుడు తప్పించుకుని తిరుగుడు కాదని నాలుగు పైసలు తెచ్చి ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. సిఎం కెసిఆర్‌ను తిడితే ఓట్లు రావని మేము చేసే పనుల కంటే పెద్ద పనులు చేసి చూపించాలని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని దేశంలో ఎవరు పట్టించుకోవడం లేదని తాము కూడ పట్టించుకునే స్థితిలో లేమన్నారు. నలుగురు గుజారాతీలు ఢిల్లీలో చక్రం తిప్పగ లేనిదీ తెలంగాణ వారు జాతీయ పార్టీ పెడితే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణలో జరిగిన మంచి పనులను దేశంలో చేయాలనే సంకల్పంతో కెసిఆర్ డిల్లీతో యుద్ధానికి భయలుదేరారని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు.

మన తెలంగాణ బిడ్డ కెసిఆర్ జాతీయ పార్టీ పెడితే ఇక్కడ ప్రతిపక్షాలకు నొప్పెంటంటూ విమర్శించారు. కెసిఆర్ దార్మికుడని అన్ని మంచి పనులు అద్భుతంగా చేసిన నాయకునికి అందరు అండగా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ అట్టర్ ప్లాప్ అని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించడాన్ని మంత్రి ఖండించారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటున్న మహరాష్ట్ర, కర్నాటకలో అనేక గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలనంటున్నారంటే ఎవరు అట్టర్ ప్లాపో తెలుస్తుందన్నారు. తలరాత రాసేది ప్రజలని వారి తీర్పుకోసం ఎదురు చూద్దమన్నారు. ఈ సారి రైతుబందుతో రైతుల ఖాతాల్లో 65 కోట్లు జమ చేసినట్లు అవుతుందన్నారు. 66 లక్షల మంది రైతుల ఖాతాల్లో త్వరలో రైతుబందు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులను ఆదుకునే మంచి సిఎం కెసిఆర్ కన్నా దేశంలో ఎవరున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో టెస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ ఛైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, పవర్‌లూం కార్పోరేషన్ ఛైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

21-12-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె మూల
త్రయోదశి ఉ.07-50; అనూరాధ తె.05-24
వర్జ్యం ఉ.10-07 ల 11-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సలహాలు పాటించండి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**వృషభం:** చిరు వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు పనిఒత్తిడి ఉంటుంది.

**మిథునం:** ఊహించని వార్తలు వింటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ ఉంటుంది. శుభ వార్తలు వింటారు.

**సింహం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**కన్య:** కుటుంబ సౌఖ్యం. విందు-వినోదాల్లో పాల్గొంటారు. గృహ యోగం.

**తుల:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండండి. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మీనం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రిజర్వేషన్లు పాటించండి

≫ 2019ను తప్పకుండా అమలు చేయాలని, ఈ చట్టంప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలనిసూచిస్తోందని తెలిపారు. ప్రభుత్వం తరపున నియమితులయిన కౌన్సెల్ తన వాదనలు వినిపిస్తూ అన్ని కేంద్ర విద్యాసంస్థలు, ఐఐటిలతో సహ రిజర్వేషన్లు అమలవుతున్నట్లు తెలిపారు. అయితే పాండే తన పిటిషన్‌లో ఎక్కడా అమలుకావడంలేదని స్పష్టం చేస్తూ ఆధారాలను కోర్టుకు నివేదించారు. దీనిపై న్యాయమూర్తులు వెంటన ఏస్పందించి 2019 చట్టంప్రకారం రిజర్వేషన్లు విధిగా అమలుచేయాలనికోరారు. న్యాయవాది అశ్వినీ కుమార్‌దూబే పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. విద్యార్థులు, స్కాలర్లు నుంచి ఎదురవుతున్న వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక యంత్రాంగం కూడా ఏర్పాటుచేయాలని, ఇందుకోసం ఒక సాంకేతిక నిపుణులతోకూడిన కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ప్రస్తుత ఫ్యాకల్టీ పనితీరుపై ఈ కమిటీ అధ్యయనంచేసి నివేదిక ఇవ్వాలని వాదించారు. పనితీరు సక్రమంగా లేని ఫ్యాకల్టీ నియామకాలను రద్దుచేయాలని, ఎందుకంటే రిజర్వేషన్ నియమాలు పాటించకపోవడంతో వెంటనే రద్దుచేయాలని కోరారు. అలాగే పారదర్శకమైన రిక్రూట్‌మెంట్ పాలసీ అమలు చేయాలనిసూచించారు. ప్రస్తుతం ఐఐటిల్లో అమలవుతున్న నియామక విధానం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలప్రకారం ఐఐటిల్లో మార్గదర్శకాలు అమలుకావడంలేదన్నారు. అర్హులు కాని వారికి బోధనా ఫ్యాకల్టీలో నియామకాలు జరుగుతున్నాయని ఇలాంటిప్రతిష్టాకర సంస్థల్లో ఉద్యోగాలు రాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తంచేసారు. ఐఐటిలు, ప్రభుత్వం ఇద్దరూ కూడారిజర్వేషన్ విధానాలను నిస్సిగ్గుగా ఉల్లంఘిస్తున్నారన్నారు. ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 17% ఒబిసిలకు 27% రిజర్వేషన్లు విధిగా అమలుచేయాలని సూచించారు.

## కరోనాపై కేంద్రం హై అలర్ట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాల్లో కరోనా కేసులు పెరుగుతుండటంతో భారత్ ఇపుడు అన్ని రాష్ట్రాలను అప్రమత్తంచేసింది. జపాన్, అమెరికా, బ్రెజిల్, చైనా దేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. కరోనాపరంగా చైనాలో అయితే వచ్చే ఏడాదినాటికి 60శాతానికిపైగా కరోనా వ్యాప్తిచెందుతుందన్న అధికారిక గణాంకాలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వం చెపుతున్న లెక్కలకంటే అనధికారికంగా చైనాలో మరింతమంది మృతిచెందారని పేర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి వారం కనీసం 35 లక్షల కోవిడ్‌కేసులు నమోదవుతున్నాయి. ఇన్సాకాగ్ నెట్‌వర్క్‌ను పరికిస్తే కరోనా వైరస్ కేసులను ఎక్కువ ట్రాక్‌చేయగలుగుతున్నట్లు తెలుస్తోంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:20/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 536397
2nd Prize Rs.7000/- 01527
3rd Prize Rs.3500/-
05302 07223 12565 20171 52425
62339 67495 94895 95007 98991
4th Prize Rs.200/-
0961 1974 3314 3684 4137 6224 6765
7302 8329 9014
5th Prize Rs.100/-
1666 2722 4482 4834 5331 5589 5636
5942 6472 7120
6th Prize Rs.50/-
0049 0912 2271 3517 4769 6501 9284
0183 0926 2351 3526 4788 6509 9303
0199 1039 2354 3581 4789 6906 9378
0260 1118 2402 3668 4840 6976 9428
0281 1405 2445 3672 4852 7048 9586
0290 1475 2491 3750 5020 7354 9607
0301 1505 2551 3894 5027 7500 9715
0310 1601 3125 3905 5115 7737 9823
0476 1650 3275 3970 5382 7871 9884
0754 1898 3308 4025 5457 8211 9982
0760 1968 3371 4034 5651 8445
0773 2104 3401 4061 5897 8582
0830 2106 3436 4227 6041 8726
0866 2182 3438 4280 6063 8860
0873 2256 3473 4426 6448 9234

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 813452
2nd Prize Rs.7000/- 93028
3rd Prize Rs.3500/-
01440 07541 31478 39832 50166
68293 68562 77062 82829 92247
4th Prize Rs.200/-
0592 2011 2681 2699 6308 6667 7053
7546 8275 8862
5th Prize Rs.100/-
1496 2177 3876 4187 4655 5087 7725
9594 9631 9637
6th Prize Rs.50/-
0054 2831 4419 5722 6986 8021 9182
0061 2900 4453 5830 7083 8076 9354
0376 2901 4550 5853 7095 8093 9363
0489 3064 4554 5892 7098 8170 9456
0520 3267 4625 6079 7126 8184 9462
0672 3419 4667 6217 7307 8323 9493
0704 3472 4699 6220 7313 8382 9537
0870 3497 4704 6332 7399 8473 9552
0978 3562 4771 6367 7439 8566 9615
1031 3785 4970 6440 7501 8659 9687
1992 3841 5146 6538 7630 8760
2052 3892 5172 6556 7741 8797
2444 4158 5193 6859 7790 8808
2616 4266 5621 6950 7904 8829
2668 4293 5678 6969 7917 8971

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:20/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 243341
2nd Prize Rs.7000/- 61143
3rd Prize Rs.3500/-
04805 16997 20648 48356 53701
53951 68665 74266 87463 95990
4th Prize Rs.200/-
0569 0894 2356 2688 4913 5700 6350
7756 9721 9995
5th Prize Rs.100/-
0584 0975 1404 3045 6027 6557 6627
7174 7503 7748
6th Prize Rs.50/-
0034 1997 3503 4761 6785 7718 9167
0076 2023 3699 4816 6882 7833 9203
0191 2037 3744 5113 6958 8006 9237
0269 2320 3756 5241 7059 8010 9262
0273 2336 3804 5277 7111 8151 9297
0412 2411 3825 5297 7183 8337 9311
0544 2678 3838 5525 7216 8352 9607
0565 2959 3928 5559 7285 8795 9618
0753 3214 3935 5586 7307 8938 9744
0816 3216 4116 5698 7339 8984 9866
0897 3217 4395 5718 7383 9032
1063 3235 4537 5724 7509 9064
1558 3265 4569 5757 7546 9066
1705 3334 4636 6201 7606 9088
1941 3419 4738 6499 7700 9099

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 782975
2nd Prize Rs.7000/- 03386
3rd Prize Rs.3500/-
13104 25183 30354 36907 53716
66695 74670 77887 90313 91563
4th Prize Rs.200/-
3924 4594 4797 4986 6203 7484 8294
8365 8393 8906
5th Prize Rs.100/-
2320 2357 2511 2592 2841 4554 4653
5604 7057 9086
6th Prize Rs.50/-
0070 1348 3099 5223 6289 7955 9300
0086 1462 3339 5361 6297 8165 9430
0105 1587 3843 5388 6385 8266 9468
0249 1827 3928 5402 6505 8328 9509
0374 1836 4171 5515 6512 8472 9673
0380 2131 4351 5678 6680 8546 9710
0480 2173 4370 5702 6967 8631 9727
0595 2222 4462 5853 7016 8753 9853
0803 2250 4664 5885 7300 8780 9877
0814 2458 4790 6061 7310 8791 9964
1016 2864 4911 6070 7368 8820
1081 2898 4913 6101 7413 8989
1118 2913 4917 6182 7835 9145
1230 3083 4955 6200 7911 9160
1247 3087 5125 6215 7940 9179

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:20/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 134149
2nd Prize Rs.7000/- 24100
3rd Prize Rs.3500/-
07721 09846 22058 34034 64007
65789 65810 69442 76362 77542
4th Prize Rs.200/-
0415 3180 4122 4413 5131 6312 7237
8401 8802 9767
5th Prize Rs.100/-
1103 1746 4585 4706 4850 5435 6628
7388 7674 7904
6th Prize Rs.50/-
0138 1465 2837 5239 6649 7550 8791
0173 1527 2851 5438 6661 7704 8954
0312 1647 2959 5507 6683 7756 9062
0472 1662 3091 5606 6765 7853 9261
0502 1831 3143 5693 6808 7988 9275
0534 1842 3198 6037 6820 7998 9301
0783 1970 3365 6088 6829 8131 9389
0905 1979 3655 6111 6880 8205 9449
0920 1991 3833 6185 7040 8210 9535
0976 2016 4097 6212 7159 8411 9805
1253 2052 4120 6419 7247 8445
1354 2112 4535 6421 7411 8511
1358 2254 4788 6439 7497 8525
1377 2407 5137 6582 7509 8685
1408 2454 5226 6634 7533 8747

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 326834
2nd Prize Rs.7000/- 43746
3rd Prize Rs.3500/-
01647 24617 41265 45101 51000
51205 70140 70552 94804 97524
4th Prize Rs.200/-
0685 1203 1273 4013 6288 6728 7088
7816 8436 8545
5th Prize Rs.100/-
1080 1099 1679 2131 4147 4615 4845
8195 8501 8830
6th Prize Rs.50/-
0081 1664 2972 4322 5929 7029 8997
0256 1697 2974 4521 6032 7034 9015
0363 1987 3111 4599 6058 7234 9020
0459 1992 3123 4752 6115 7343 9047
0533 2189 3176 4807 6145 7393 9050
0816 2412 3499 4909 6169 7465 9259
0850 2422 3634 5237 6294 7712 9477
0911 2510 3739 5281 6339 7963 9617
1014 2562 3841 5405 6445 8006 9824
1037 2613 3885 5453 6507 8249 9848
1264 2618 4035 5512 6610 8472
1367 2643 4060 5552 6853 8505
1378 2658 4077 5609 6946 8551
1546 2692 4215 5701 6979 8901
1656 2729 4226 5753 7015 8976

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:20/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 213710
2nd Prize Rs.7000/- 40297
3rd Prize Rs.3500/-
13659 22084 30246 30273 44870
58782 78256 93836 93984 96772
4th Prize Rs.200/-
1934 2065 2195 3540 4273 4958 7526
8474 9184 9693
5th Prize Rs.100/-
0290 1354 1750 5683 6873 7864 7930
8279 8578 8859
6th Prize Rs.50/-
0035 0804 1885 3214 4678 5825 8329
0045 0930 1906 3232 4702 5962 8334
0113 1155 1987 3446 4950 6366 8939
0118 1192 2000 3559 4980 6426 9260
0134 1237 2259 3601 5113 6522 9321
0238 1239 2378 3735 5157 6982 9826
0350 1296 2400 3775 5245 7047 9837
0432 1337 2456 3812 5316 7261 9862
0439 1390 2530 3930 5419 7367 9863
0470 1460 2666 3972 5518 7469 9969
0551 1650 2690 3976 5523 7528
0599 1717 2950 4021 5596 7660
0606 1831 3053 4352 5751 7773
0623 1844 3070 4504 5763 7959
0711 1874 3190 4592 5808 8035

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 639741
2nd Prize Rs.7000/- 68067
3rd Prize Rs.3500/-
01085 05341 07983 11587 17715
21239 33902 69149 93312 99103
4th Prize Rs.200/-
0474 0621 4236 4877 5032 5959 7061
8169 8593 8639
5th Prize Rs.100/-
1665 2465 2646 2997 6228 7817 8016
8893 9756 9997
6th Prize Rs.50/-
0007 1176 2671 5055 6083 7520 8894
0150 1195 2682 5272 6280 7651 9031
0161 1197 2780 5402 6429 7796 9094
0175 1268 3091 5487 6498 7842 9362
0183 1312 3368 5502 6545 7874 9721
0377 1618 3651 5576 6564 8102 9754
0489 1768 3699 5604 6613 8114 9845
0495 1929 3759 5697 6667 8129 9887
0500 2091 4269 5702 6711 8368 9977
0580 2157 4385 5715 6821 8391 9992
0738 2332 4409 5738 6850 8464
0865 2528 4473 5849 6903 8540
0878 2549 4485 5967 6943 8586
1069 2627 4694 5970 7100 8666
1149 2638 4773 6014 7404 8863

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:20/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 944608
2nd Prize Rs.7000/- 27119
3rd Prize Rs.3500/-
00430 06666 07724 16837 37410
37635 59438 69999 92164 96379
4th Prize Rs.200/-
0422 0633 1561 2104 2883 3455 3857
6285 7081 7876
5th Prize Rs.100/-
0873 0999 1261 3422 3894 4223 4851
6354 7365 8766
6th Prize Rs.50/-
0171 1892 3353 4615 6215 8064 9148
0215 1938 3527 4705 6295 8066 9159
0252 2062 3614 4708 6360 8189 9197
0571 2079 3942 4887 6398 8360 9387
0664 2087 3996 5106 6430 8380 9538
0676 2414 4016 5422 6535 8778 9680
0774 2650 4026 5527 6616 8822 9725
1245 2700 4120 5592 6649 8830 9733
1301 2871 4242 5603 6716 8852 9860
1365 2894 4299 5614 7359 8899 9950
1393 2941 4365 5668 7496 8954
1467 3026 4402 5679 7529 8969
1507 3042 4412 5739 7726 8978
1662 3156 4443 6041 7989 9048
1741 3192 4537 6077 8035 9128

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 647346
2nd Prize Rs.7000/- 35137
3rd Prize Rs.3500/-
02975 07448 10845 13945 35323
36698 61276 61906 66990 90319
4th Prize Rs.200/-
0984 1510 2260 4021 6207 7397 7543
7722 7778 9596
5th Prize Rs.100/-
0659 0791 1675 4668 5499 5756 6517
7985 8569 8577
6th Prize Rs.50/-
0112 1554 3336 4862 6403 8230 9420
0140 1768 3459 4920 6410 8256 9461
0143 2148 3646 5234 6571 8306 9518
0215 2164 3704 5318 6634 8474 9621
0317 2311 3841 5335 6891 8509 9677
0350 2572 3886 5378 7317 8565 9695
0426 2632 3976 5472 7447 8586 9701
0542 2646 3980 5512 7476 8605 9745
0720 2745 4018 5570 7480 8695 9819
0919 3045 4044 5804 7518 8971 9949
1095 3166 4061 5820 7610 9009
1234 3194 4064 5829 7831 9041
1281 3203 4223 5999 7951 9141
1454 3292 4364 6247 8142 9260
1489 3314 4585 6387 8162 9373

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:20/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 952738
2nd Prize Rs.7000/- 74201
3rd Prize Rs.3500/-
17328 28209 39706 41141 41727
52603 63443 74710 85834 96342
4th Prize Rs.200/-
0527 0610 4966 5224 5600 5809 6355
7028 7231 9983
5th Prize Rs.100/-
0777 0940 2338 2701 3022 3350 4547
5795 5922 9966
6th Prize Rs.50/-
0000 1494 3026 4971 6478 7597 9005
0317 1735 3340 4973 6479 7714 9209
0348 1825 3819 5073 6481 7729 9217
0422 1892 3967 5594 6520 7838 9567
0623 1927 4190 5708 6644 7868 9594
0692 1932 4197 5713 6681 8159 9654
0742 1957 4232 5903 6727 8200 9680
0755 2135 4301 5948 6736 8243 9682
0860 2162 4430 5978 6939 8354 9732
0961 2458 4482 6307 7093 8400 9949
1077 2509 4688 6311 7104 8759
1158 2547 4715 6335 7149 8814
1267 2567 4753 6371 7245 8852
1313 2665 4789 6427 7278 8914
1338 2812 4900 6451 7551 8943

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 173193
2nd Prize Rs.7000/- 49542
3rd Prize Rs.3500/-
16740 27273 38136 49206 49908
51837 62530 73762 84952 95731
4th Prize Rs.200/-
0516 2033 2645 3942 4194 4786 6047
7924 8329 8669
5th Prize Rs.100/-
0196 0234 1268 2437 5118 5264 8764
9349 9534 9966
6th Prize Rs.50/-
0175 1848 2866 4185 5959 7520 8901
0451 1966 2954 4215 5962 7595 9024
0526 2068 2973 4266 6006 7730 9268
0668 2137 3178 4315 6359 7736 9346
0717 2264 3183 4559 6377 7805 9363
0886 2313 3257 4590 6506 7963 9562
0918 2369 3361 4721 6527 8055 9657
1127 2397 3362 4919 6585 8057 9909
1380 2401 3458 5077 6641 8094 9924
1445 2405 3612 5162 6809 8274 9982
1471 2426 3782 5554 6994 8288
1613 2547 3849 5605 7186 8386
1718 2694 3852 5805 7251 8459
1737 2708 4092 5843 7347 8485
1740 2730 4095 5888 7489 8879

# హిమాచల్ సిఎం సుఖ్వీందర్‌కు కరోనా

## ప్రధాని మోడీతో సమావేశం వాయిదా



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు కరోనా బారిన పడ్డారు. ప్రధానిని కలిసేందుకు ఢిల్లీకి వెళ్లిన ఆయన పరీక్ష చేయించుకోగా, కరోనా పాజిటివ్ అని తేలింది. దాంతో, షెడ్యూల్ ప్రకారం సోమవారం ప్రధాని మోడీతో సుఖ్వీందర్ సమావేశం కావాల్సి ఉండగా, అది రద్దయింది. అయితే, సుఖ్వీందర్‌కు కరోనా లక్షణాలు లేవని (ఎసింప్టమేటిక్ అని).. అయినప్పటికీ ముందు జాగ్రత్తగా ఆయన ఎవరినీ కలవకుండా క్వారంటైన్‌లోకి వెళ్లారని హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకోగా, ఆ పార్టీ తరఫున సుఖ్వీందర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సుఖ్వీందర్‌తోపాటు డిప్యూటీ సిఎం ముకేశ్ అగ్నిహోత్రి, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ ప్రతిభాసింగ్‌తోపాటు 38మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిసెంబర్ 16న రాహుల్ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. ఆ తర్వాత మూడోరోజునే సుఖ్వీం దర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ కావడం గమనార్హం. ఢిల్లీ వెళ్లిన సుఖ్వీందర్ అక్కడ కొందరు కాంగ్రెస్ నేతలను కూడా కలిశారు.

# పత్తి వ్యాపారుల సిండికేట్‌కు సిసిఐ చెక్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి వ్యాపారులు సిండికేట్‌గా మారి కొనుగోలు ధరలను తగ్గించినందున కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వారికి చెక్ పెడుతోంది. పతితన కొనుగోళ్లలో రైతులకు నష్టం జరుగకుండా ఉండేందుకు రంగంలోకి దిగుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వ్యాపారులు సిండికేట్‌గా మారి గత రెండు నెలలుగా పత్తి ధరలు తగ్గిస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మార్కెటింగ్ సీజను ప్రారంభంలో వేలం పాటలో ప్రైవేటు వ్యాపారులు పత్తిని క్వింటాలు 8,500 రూపాయల వరకూ కొనుగోలు చేశారు. మధ్యలో అది 9 వేల రూపాయలకు పెంచినా మళ్లీ దాన్ని తగ్గించేశారు. నెల రోజులుగా 8 వేల రూపాయల కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఏడాది అధిక వర్షాలతో పత్తి దిగుబడి తగ్గిపోయింది. రూపాయల వరకూ కొనుగోలు దీన్ని దృష్టిలో ఉంచుకుని సీసీఐ కమర్షియల్ కొనుగోళ్లు జరపాలని ఇప్పటికే సీసీఐని రైతులు కోరారు. ఈ విధంగానే ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యాపారులు కుమ్మక్కై రైతుల నుండి కొనుగోలు చేసే పత్తికి ధరలు తగ్గించేశారు. ఈ క్రమంలో ముంబాయి సీసీఐ కేంద్రం నుండి వచ్చిన ఆదేశాల మేరకు కమర్షియల్ కొనుగోళ్లు జరిపేందుకు జిల్లా సీసీఐ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

# మూడు యూట్యూబ్ ఛానళ్లపై కేంద్రం వేటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** 33 లక్షలమంది చందాదారులు కలిగిన మూడు యూట్యూబ్ ఛానళ్లపై కేంద్రం వేటువేసింది. ప్రధాని నరేంద్రమోడీ, భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఇతర కీలక సంస్థలపై బోగస్ ప్రచారంచేస్తున్నట్లు కేంద్రం గుర్తించి వాటిపై వేటువేసింది. న్యూస్ హెడ్‌లైన్స్, సర్కారీ అప్‌డేట్, ఆజ్‌తక్‌లైవ్ ఛానళ్లకు కేంద్రం క్రమశిక్షణ ఆంక్షలు అమలవుతున్నాయి. ఈ మూడుఛానళ్లపైనా దర్యాప్తుజరిపించామని వాస్తవాలను పరిశీలించామని పిఐబి ఆధ్వర్యంలోని తనిఖీ విబాగం బోగస్ సమాచారం వ్యాప్తిచేస్తున్నట్లు నిర్ధారించిందని కేంద్రం వెల్లడించింది. మొత్తం 40 ఫాక్ట్‌చెక్స్ నిర్వహించింది. అనేక విడియోల్లో ప్రధాన మంత్రిపై బోగస్ సమాచారం వ్యాప్తిచేస్తోంది. అలాగే భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం, ఇవిఎం వోటింగ్ వ్యవ్థ వంటి వాటిపై ఈవిడియోలు ఉన్నట్లు పిఐబి తనిఖీ విభాగం నిర్ధారించింది. ఈ విడియోలను సుమారు 30 కోట్లసార్లు వీక్షించినట్లు కూడా రికార్డు ఉంది. బోగస్ వార్తలు, భవిష్యత్తు ఎన్నికల అంచనాలపేరిట నిర్వహణ, అలాగే భవిష్యత్తులో బ్యాలట్ పత్రాలపైనే ఓటింగ్ జరుగుతుందన్న వార్తలు కూడా ఉన్నాయి. అలాగే ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సొమ్ములు వేస్తోందన్న ప్రచారం కూడా జరిగింది. టివిఛానళ్ల లోగోలను వినియోగించి ప్రముఖ న్యూస్ యాంకర్ల ఫోటోలను వినియోగిస్తూ వీక్షలకులను మోసంచేస్తున్నాయని ఈ వార్తలు వాస్తవమన్న భ్రమను కలిగిస్తున్నాయన్నారు. అంతేకాకుండా వ్యాపారప్రకటనలు కూడావీటిలో కనిపిస్తున్నట్లు తేలింది. యూట్యూబ్‌లో అవాస్తవ సమాచారంతో అడ్వర్టయిజ్‌మెంట్లు కూడా సాధిస్తున్నట్లు పిఐబి వెల్లడించింది.

# వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలు ముందుకు రావాలి

## దళిత మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగడం అభినందనీయం: కేంద్రమంత్రి రాందాస్ అథ్వాలే

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** మహిళలు వ్యాపార, వాణిజ్య రంగాల్లో మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని కేంద్రం సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి రాందాస్ అథ్వాలే అన్నారు. ఆత్మనిర్మల్ భారత్‌లో భాగంగా న్యూఢిల్లీలో ఇంటర్ నేషనల్ అచీవర్స్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కాన్ఫరెన్స్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కంపెనీలకు అవార్డులను అందజేశారు. అందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన శ్రీను టెక్నాలజీ కంపెనీకి కూడా ఫాసెస్ట్ గ్రోవింగ్ ఇండియన్ కంపెనీ ఎక్స్‌లెన్స్ అవార్డును దక్కించుకుంది. ఇందుకు సంబంధించిన అవార్డును కేంద్ర మంత్రి రాందాస్ అథ్వాలే చేతుల మీదుగా కంపెనీ ఎండీ శ్రీను, చిల్కా కావ్యశ్రీ అందుకున్నారు. వ్యాపార రంగంలో యువ దళిత మహిళ రాణించడం ఎంతో అభినందనీయమని కేంద్ర మంత్రి అన్నారు. భవిష్యత్‌లో మరింత ఎదగాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో డిజిటల్ మార్కెటింగ్ అత్యంత ముఖ్యమైన భూమికను పోషిస్తుందన్నారు. తక్కువ కాలంల్నోఏ తమ సంస్థ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు. సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# డిజిపి ఎంపికకు మొదలైన కసరత్తులు

- కేంద్ర సర్కారుకు ముగ్గురు సీనియర్లతో కూడిన జాబితా
- అంజనీకుమార్, రవిగుప్తాల్లో ఒకరికి పదవి వరించే ఛాన్స్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన డిజిపి ఎంపికకు సంబంధించిన కసరత్తులను సర్కారు ఎట్టకేలకు చేబట్టింది. నిబంధనల ప్రకారం కొత్త డిజిపి ఎంపిక ప్రక్రియ మూడు నెలలు ముందుగానే మొదలు కావాల్సి వున్నా రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల క్రితమే దీనిని చేబట్టి ముగ్గురు సీనియర్లతో కూడిన ఒక జాబితా ను కేంద్రానికి పంపినట్లుగా తెలుస్తోంది.

నిబంధనల ప్రకారం డిజిపి రేసులో సీనియర్‌గా వున్న 1989 బ్యాచ్ అధికారి ఉమేష్ షరాఫ్ పేరును మొదట వుంచిన సర్కారు ఆ తరువాత రెండవ పేరును పోలీసు టెక్నికల్ విభాగం డైరక్టర్, హోం శాఖ ఇంఛార్జి ముఖ్య కార్యదర్శి 1990 బ్యాచ్ అధికారి రవిగుప్తా, ఎసిబి డిజిగా వున్న ఇదే బ్యాచ్ అధికారి అంజనీ కుమార్‌ల పేర్లతో కూడిన జాబితాను సర్కారు కేంద్రానికి పంపినట్లు సమాచారం. అయితే ఇందులో ఉమేష్ షరాఫ్ వచ్చే జూన్ నెలలో పదవీ విరమణ చేయనుండడంతో డిజిపి ఎంపికలో ఆయన పేరును కేంద్రం పరిగణలోకి తీసుకునే అవకాశాలు లేవు. ఇక రవిగుప్తాకు మూడేళ్ళ, అంజనీ కుమార్‌కు నాలుగేళ్ల సర్వీసు వుండడంతో వీరిద్దరిలో ఒకరిని డిజిపిగా ఎంపిక చేయాలని కేంద్రం రాష్ట్రానికి సూచించే అవకాశాలున్నాయి. అయితే ఇదంతా జరగడానికి కనీసం ఐదారు నెలల సమయం పట్టే వీలుంది. అప్పటి వరకు అంజనీ కుమార్, రవి గుప్తాలలో ఒకరిని ఇంఛార్జి డిజిపిగా సర్కారు నియమించే అవకాశాలు న్నాయి. ప్రస్తుత డిజిపి మహేంద ర్ రెడ్డి ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనుండడం తెలిసిందే. ఐదేళ్లకు పైగా ఆయన డిజిపి పదవిలో కొనసాగడం గమనార్హం.

### డిజిపి నియామకం రోజునే ఐపిఎస్‌ల బదలీ?

ఇదిలా వుండగా కొత్త డిజిపి నియామకం ఈ నెల 30 లేదా 31వ తేదీన జరిగే వీలుంది. ఇంతకు ముందు డిజిపిగా వున్న అధికారి పదవీ విరమణ చేసిన రోజునే నూతన డిజిపి నియామకంపై సర్కారు ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే.

ఈసారి కూడా ఇదే విధంగా జరిగే వీలుందని తెలుస్తోంది. అయితే ఒకరోజు ముందుగా కూ డా సర్కారు నిర్ణయం తీసుకునే వీలుందని వార్తలు కూడా వస్తున్నాయి. కాగా డిజిపి నియామకం జరిగిన రోజునే కొందరు సీనియర్ ఐపిఎస్ అధికారుల బదిలీలు జరిగే వీలుందని సమాచారం. డిజిపిగా వున్న మహేందర్ రెడ్డి ప్రస్తుతం సిఐడి బాధ్యతలను కూడా చూస్తున్నారు. సిఐడి చీఫ్‌గా వున్న గోవింద్ సింగ్ గత నవంబర్ నెలాఖరు న పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో సర్కారు ఎవరినీ నియమించకుండా డిజిపి మహేందర్ రెడ్డికి అదనపు బాధ్యతలను అప్పగించింది. ఇక శాంతి భద్రతల అ దనపు డిజి జితేందర్ రెండేళ్లుగా జైళ్ల శాఖ డిజిపిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఇదే రీతిన మరికొందరు సీనియర్ ఐపిఎస్‌లు పలుచోట్ల తాత్కాలిక పోస్టింగులతో పనిచేస్తున్నారు. ఇంకొందరు వెయిటింగ్‌లో వున్నారు. వీరిందరికి డిజిపి నియామకం రోజున పోస్టింగులు వచ్చే వీలుందని తెలుస్తోంది.

# జి-20 అతిథులకు చిరుధాన్యాల వంటకాలనే వడ్డించాలి

- కబడ్డీ క్రీడలను ఎంపిలందరూ ప్రోత్సహించాలి
- బిజెపి పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశంలో చిరుధాన్యాల సాగు, ఉత్పత్తి, వినియోగాన్ని ఒక ఉద్యమంగా ప్రోత్సహించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పిలుపు నిచ్చారు. వచ్చే ఏడాది అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించి నందున చిరుధాన్యాలను దేశవ్యాప్తంగా మరింతగా ప్రోత్సహించాలని, అత్యధిక పోషకవిలువలున్న చిరుధాన్యాల సాగు, వినియోగం, విక్రయాలను కూడా మరింతగా ప్రచారంచేయాలని పార్టీ కేడర్‌కు సూచించారు. మంగళవారం బిజెపి కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీపార్టీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతేకాకుండా పార్లమెంటు సభ్యులు క్రీడలను కూడా ప్రోత్సహిం చాలన్నారు. క్రీడలతో పాటు చిరుధాన్యాలను ప్రోత్సహించడం ద్వారా పౌష్టికా హారం, పోషక విలువలున్న ఆహార ఉత్పత్తులకు దేశవ్యాప్త ప్రచారం కల్పించాలని ఆయన సూచించారు. జి20 దేశాల అతిదులకు రాగి, సజ్జలతో చేసిన ప్రత్యేక వంటకాలనే అందించాలని సూచించారు. అంతర్జాతీయ చిర ుధాన్యాల సంవత్సరంలోనే జి20 దేశాల సదస్సుకూడా జరుగుతున్నం దున ఈ చిరుధాన్యాలకు ఎక్కువ ప్రచారం కల్పించాలన్నారు. ఎంపిలు కూడా చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహారాలు, మిఠాయిలనే తమ సమావేశాల్లో ఏర్పాటుచేయాలన్నారు. దేశంలోని 85శాతానికిపైగా రైతులు ఇపుడు చిరుధాన్యాలను సాగుచేస్తున్నారని



వినియోగం పెరిగితే చిన్న సన్నకారు రైతులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. అలాగే భారతీయ క్రీడలు కబాడీ వంటి సాంప్రదాయ క్రీడలను కూడా ప్రోత్సహిం చాలని సూచించారు. ఎంపిలు దేశంలో తమతమ నియోజకవర్గాల్లో కబడ్డీ వంటి ఆటలను ఎక్కువ ప్రోత్సహించి క్రీడాకారులకు మద్దతు ఇవ్వాలన్నారు. గడచిన కొద్ది సంవత్సరాలుగా క్రీడా ఈవెంట్లను నిర్వహించడం కూడా పార్టీపరంగా బిజెపి లక్ష్యంగా ఉందని ఆయన గుర్తుచేసారు. సమావేశం తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ భారత ప్రభుత్వ విజ్ఞప్తిమేరకే ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని అన్నారు. ప్రధాన మంత్రి ఈ సమావేశంలో రెండు అంశాలపైనే ఎక్కువ చర్చించారన్నారు. చిరుధాన్యాల ప్రచారం మరింతపెంచాలని, జి20 అతిథు లకు విందుల్లోకూడా చిరుధాన్యా లతో తయారుఅ యిన ఉత్పత్తులనే వాడాలని సూచించినట్లు చెప్పారు. సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, విదేశాంగమంత్రి జైశంకర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి, పార్లమెంటు సభ్యులు పలువురు పాల్గొన్నారు. భారత్‌చైనా సరిహద్దుల్లోని అరుణాచల్‌ప్రదేశ్ తవాంగ్‌వద్ద ఇరుదేశాల సైనికులమధ్య జరిగిన సైనిక ఘర్షణలపై పార్లమెంటులో కాంగ్రెస్ లేవనెత్తిన అంశాలపై సమావేశంలో చర్చలుజరిపారు. తవాంగ్‌లోజరిగిన సంఘర్షణ అనంతరం వారం రోజుల వ్యవధిలోనే బిజెపి రెండోసారి పార్లమెంటరీ సమావేశంనిర్వహించింది. ఈనెల 14వ తేదీన బిజెపి తొలిపార్లమెంటరీ సమావేశం నిర్వహించింది.

# భూ తగాదాల నేపథ్యంలో వ్యక్తి దారుణ హత్య



జార్జ్ (ఫైల్)

**హైదరాబాద్ (వనస్థలిపురం), డిసెంబరు 20, ప్రభాత వార్త:** భూతగా దాల నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణ హత్య కు గురైన సంఘ టన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కయాంజాల్ మున్సి పలాలిటీ పరిధిలోని కమ్మగూడ గ్రామానికి చెందిన భువనగిరి జార్జ్ (62) అదే గ్రామానికి చెందిన సమర్జిత్‌సింగ్‌లు ఒకే వీధిలో నివాసముం టున్నారు. గ్రామంలో ఇరువర్గాల మధ్య 2014 నుండి 30 గుంటల భూమి విషయంలో కేసు కోర్టులో కొనసాగు తుంది. 2019లో 30 గుంటల భూమికి సంబంధించి జార్జ్‌కు అనుకూలంగా తీర్పునిచ్చింది. దీంతో జార్జ్‌పై పగ పెంచుకున్న సమర్జిత్‌సింగ్ (60) ఎలాగైనా జార్జ్‌ను అంతమొందించాలని పన్నాగం పన్నాడు. జార్జ్‌కు అనుమానం రాకుండా అతనితో మంచిగా మెలుగుతూ రోజూ ఇద్దరు కలిసి వాకింగ్ చేసేవారు. రోజు మాదిరిగానే మంగళవారం ఇద్దరూ కలిసి వాకింగ్ చేస్తూ, మాటామాటా పెరిగి ఘర్షణ పడ్డారు. అనంతరం జార్జ్‌ను కారుతో ఢీకొట్టగా అతను పరుగెత్తుకుంటూ సమీపంలోని చర్చిలోకి వెళ్లగా సమర్జిత్‌సింగ్ ఇనుపరాడ్‌తో జార్జ్ తలపై బలంగా కొట్టి హత్య చేసారు. సమాచారం అందుకున్న వనస్థలిపురం సిఐ సత్యనారాయణ, సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. జార్జ్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వేగంగా ప్రగతి సాధించిన తెలంగాణ

## నీతి ఆయోగ్ సమావేశంలో సిఎస్ సోమేశ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ ఈ ఎనిమిదేళ్లలో వేగంగా ప్రగతి సాధించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ అన్నారు. ఆర్థికాభివృద్ధికి చోదకంగా జిల్లాలను రూపొందించే అంశంపై నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ బేరీ కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబాతో కలిసి మంగళవారం అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ సాధించేందుకు తీసుకోవాల్సిన విధానాలను సిద్ధం చేయాలని వివిధ శాఖలను కోరడం ద్వారా సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు.

దీనిపై అన్ని విభాగాలతో మేధోమథన సమావేశాలు నిర్వహించామన్నారు. అలాగే వేగవంతమైన ఆర్థిక వృద్ధిని సాధించేందుకు దోహదపడే ఉద్యోగాల కల్పన, సంస్థాగతంపై కొత్తగా దృష్టిసారిచామని పేర్కొన్నారు. ప్రతీ విభాగంలో గ్రోత్ డ్రైవర్లను గుర్తించామని, వివిధ



మాట్లాడుతూ కరీం నగర్ జిల్లాను ప్రధానంగా తీసు కుని రాష్ట్ర ప్రణా ళికను వివరించారు. 2014లో తె లంగాణ జిఎస్‌డీపీ 5.5 లక్షల కోట్ల రూపాయలు ఉండ గా, గత ఏడాదికి అది 11.58 కోట్ల రూపాయలకు పెరిగిందన్నారు. కొత్త ప్రభుత్వ ఉద్యోగాల కల్పనతో పాటు, ప్రతీ ఏటా అన్ని రంగాల్లో గణనీయమైన ఆర్థిక వృద్ధి, అధిక జిఎస్‌డీపీ సాధించడం వంటి లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిందని చెప్పారు. ప్రభుత్వ శాఖలు బడ్జెట్, లక్ష్యాలు వంటి వాటిపై దృష్టి సారిస్తూ సంప్రదాయ విధానంలో పనిచేస్తాయన్నారు. జిఎస్‌డీపీ మెరుగుదల, ఆర్థిక పరిపుష్టి శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. తదుపరి కరీంనగర్ జిల్లా ఆర్థిక, పురోభివృద్ధిపై జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఆయిల్‌పామ్ సాగు పెంపుదల, దళిత బంధు పథకాలు జిల్లా అభివృద్ధికి ఉత్ప్రేరకాలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. టైర్ 2 నగరాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఐటీ టవర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, అరవింద్‌కుమార్, అధర్‌సిన్హా తదితరులు పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్ర..

# నేడు హర్యానాలోకి ప్రవేశించనున్న రాహుల్

**చండీగఢ్, డిసెంబరు 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర బుధవారం హర్యానాలోకి ప్రవేశించనున్నది. నుహ్ జిల్లాలోని ముండక సరిహద్దు వద్ద రాహుల్ బృందం హర్యానాలోకి ప్రవేశి స్తుంది. అక్కడ ఆ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ బృందానికి స్వాగతం పలకను న్నారు. రాహుల్‌కు స్వాగతం పలికేవారిలో హర్యానా మాజీ సిఎం భూపీందర్‌సింగ్ హుడా, సీనియర్ నేతలు రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా, కుమారి సెల్జా, అజయ్‌సింగ్ యాదవ్, దీపేందర్‌సింగ్ హుడా, పార్టీ రాష్ట్ర చీఫ్ ఉదయ్‌భాన్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ శక్తిసిన్హ్ గోహిల్ ఉండనున్నట్లు సమాచారం. బుధవారానికి రాహుల్ యాత్ర చేపట్టి 105 రోజులు. ముండకా సరిహద్దు నుంచి రాహుల్ బృందం అనాజ్‌మండి, నసీర్‌బాస్, భాదాస్ నగీమా మీదుగా అకేడాకు చేరుకుంటుంది. అక్కడ రాహుల్ రాత్రి బస చేస్తారు. తిరిగి గురువారం ఉదయం మలాబ్ గ్రామం నుంచి రాహుల్ యాత్ర మొదలవుతుందని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన షెడ్యూల్‌లో పేర్కొంది. డిసెంబర్ 23 వరకూ హర్యానాలో రాహుల్ మొదటి దశ యాత్ర సాగుతుంది. ఆ తర్వాత రాహుల్ ఉత్తర్‌ప్రదేశ్‌లోకి ప్రవేశిస్తారు. జనవరి 6న తిరిగి హర్యానాకు చేరుకొని రెండోదశ యాత్ర ప్రారంభిస్తారు. మంగళవారం రాహుల్ బృందం రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో యాత్ర సాగించింది. అక్కడి యువతతో రాహుల్ ఉల్లాసంగా గడిపారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 20:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 5 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,247 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4654 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,12,906మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,102మంది కోలుకోగా (99.51శాతం) మంగళవారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 34కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ముగ్గురికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# మోడీపై బిలావల్ భుట్టో వ్యాఖ్యలపై అమెరికా స్పందన

**వాషింగ్టన్, డిసెంబరు 20:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని అవమానించేలా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ చేసిన వ్యాఖ్యలపై అగ్రరాజ్యంఅమెరికా తాజాగా స్పందించింది. భారత్, పాక్‌తో తమకు బహుముఖ సంబంధాలున్నాయని, ఆ రెండు దేశాల మధ్య మాటల యుద్ధాన్ని తాము కోరుకోవట్లేదని తెలిపింది. మోడీపై భుట్టో వ్యాఖ్యల గురించి అమెరికా విదేశాంగ శాఖ అధికారప్రతినిధి నెడ్ ప్రైస్‌ను మీడియా ప్రశ్నించింది. దీనికి ఆయన బదులిస్తూ, మాకు రెండు దేశాలతో భాగస్వామ్యం ఉంది. మా పరస్పర లక్ష్యాలను సాధించేందుకు ఈ సంబంధాలు అనివార్యం. అందువల్ల భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం జరగాలని మేం కోరుకోవట్లేదు. ఆ దేశాల మధ్య నిర్మాణాత్మక చర్చలు జరగాలి. అది రెండు దేశాల ప్రజలకు ప్రయోజనకరమని మేం భావిస్తున్నాం. ద్వైపాక్షికంగా మేం కలిసి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి అని వివరించారు. ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకోవాల్సిన అవసరముందుని, ఇందుకు సాయం చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని నెడ్ ప్రైస్ ఈ సందర్భంగా వెల్లడించారు. జమ్మూ-కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత నుంచి భారత్‌పై పాకిస్థాన్ నోరుపారేసుకుంటోన్న విషయం విదితమే. పలు సందర్భాల్లో అంతర్జాతీయ వేదికలపై ఈ విషయాన్ని లేవనెత్తి భారత్‌ను దోషిగా నిలబెట్టాలని చూసిన దాయాదికి భంగపాటు తప్పలేదు. ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న పాక్ ఉగ్రవాద కేంద్రంగా మారిందంటూ ఇటీవల భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ ఐక్యరాజ్యసమితిలో ఎండగట్టారు. దీనికి పాక్ మంత్రి భుట్టో స్పందిస్తూ, మోడీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లో ఊచకోతకు కారకుడుగా మోడీని దూషిస్తూ బిలావల్ అనాగరికంగా మాట్లాడారు. అయితే ఈ వ్యాఖ్యలను భారత్ గట్టిగా తిప్పికొట్టింది. పాక్ మంత్రి తన అసహనాన్ని స్వదేశంలో ఉగ్రవాదాన్ని జాతీయ విధానంగా పెంచి పోషిస్తున్న సూత్రధారుల వైపు మళ్లిస్తే బాగుంటుందని హితవు పలికింది.

# రైతుల ఇంటికే ఇక పురుగుమందులు

## ఆన్‌లైన్ కొనుగోలుకు కేంద్రం నోటిఫికేషన్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభా తవార్త:** అన్నదాతలు ఇక నుండి పురుగు మందులను ఆన్‌లైన్ లో కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తూ కేంద్ర సర్కారు నిర్ణయం తీసు కుంది. ఈ కామర్స్ సంస్థల ద్వారా పురుగు మందుల విక్రయా లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మే రకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసిం ది. లైసెన్సులు పొందిన వ్యాపారులు నిబంధనలకు లోబడి ఈ కామర్స్ సంస్థల ద్వారా ఏ పురు గు మందులనైనా అన్న దాతలు నేరుగా ఇంటి వద్దకు తెప్పించుకునే అవకాశాన్ని కల్పించి నట్లు నోటి ఫికేషన్‌లో పేర్కొంది. ఈ నిర్ణ యంతో పురుగు మందుల తయారీ దారులు ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసుకునేందుకు మార్గం సుగమమైంది. ఇందువల్ల రైతులకు అధిక ఖర్చుతో పాటు, సమయం కలిసి వస్తోందని వెల్లడించింది.


**తెలంగాణ ప్రభుత్వం**
**రోడ్లు మరియు భవనముల శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

E-in-C(R&B), SR&CRN, e-NIT No.1912/PR/EnC/DCE(R)/EE-R/DEE-6/AEE-6/2022, తేది: 19.12.2022 ప్రకారం (R&B) విభాగంలో నాన్-ప్లాన్ క్రింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో (2వ పిలుపు) 3 రోడ్ పనులు మరియు ఖమ్మం జిల్లాలో 4 రోడ్ పనులు (4వ పిలుపు) కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు www.tender.telangana.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. స్వీకరణకు చివరి తేది: 31.12.2022.

సం/- ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B)
స్టేట్ రోడ్స్ & CRN

DIPR.No.2767-DP/CL/Advt/1/2022-23, తేది: 20.12.2022


# లైసెన్స్‌ల జారీ అంతా ఆన్‌లైన్

- సిటీ పోలీసు విభాగం కొత్త ఆవిష్కరణ
- వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కొత్వాల్



ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్‌ల జారీ ప్రక్రియకు సంబంధించిన వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో క్రైం అండ్ సిట్ ఉపకొత్వాల్ ఎఆర్ శ్రీనివాస్ తదితరులున్నారు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగం నుంచి వాణిజ్య, వ్యాపార అవసరాల నిమిత్తం లైసెన్స్‌లు పొందగోరే వారు. ఇదివరకు వున్న లైసెన్స్‌లను పునరుద్దరించుకునే వారు ఇకముందు పోలీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్ ద్వారా వీటిని జారీ చేసే నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. దీనికి సంబంధించి సిటీ పోలీసు విభాగం కొత్తగా రూపొందించిన వెబ్‌సైట్‌ను కొత్వాల్ ఆనంద్ మంగళవారం ప్రారంభించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇక ముందు పోలీసు లైసెన్స్‌ల జారీ అంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని తెలిపారు. హోటళ్లు, బార్ అండ్ లెసెన్స్‌లు, ఎమ్యూజ్‌మెంట్‌ల విషయంలో అంతా పారదర్శకంగా వుండేందుకు ఈ నిర్ణయం తీసుకున్న ట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు వున్న మాన్యువల్ల పద్దతికి స్వస్తి పలికినట్లు ఆయన తెలిపారు. దీని స్థానంలో వెబ్‌సైట్ ద్వారా లైసెన్స్‌లు కావాలనుకునే వారు, ఇదివరకు వున్న వారు రిన్యువల్ చేసుకోవాలనుకున్నా దీనిద్వారానే దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. కొత్త లైసెన్స్‌లకు ఆన్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులను శాంతి భద్రతల, ట్రాఫిక్ విభాగాల ఎస్‌హెచ్‌ఓలు 15 రోజుల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎసిపిలకు నివేదిక ఇవ్వాలని, దీనిపై ఎసిపిలు, డిసిపిలు రెండు మూడు రోజుల్లో పరిశీలన చేసి సిపి కార్యాలయానికి పంపాల్సి వుంటుందని. అక్కడ అన్ని అంశాలను చూసి పది రోజుల్లో లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెన్యువల్ కోసం వచ్చే దరఖాస్తులను శాంతి భద్రతల, ట్రాఫిక్ విభాగాల ఎస్‌హెచ్‌ఓలు రెండు రోజుల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎసిపిలకు నివేదిక ఇవ్వాలని, దీనిపై ఎసిపిలు, రెండు రోజుల్లో పరిశీలన చేసి డిసిపి కార్యాలయానికి పంపాల్సి వుంటుందని, డిసిపిలు ఒక రోజులో పరిశీలన చేసి సిపి కార్యాలయానికి పంపాల్సి వుంటుందని, దీని తరువాత అన్ని అంశాలను చూసి ఐదు రోజుల్లో లైసెన్స్ పునరుద్దరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు సిటీ పోలీసు వెబ్ సైట్‌ను పరిశీలిస్తే అన్ని వివరాలు వుంటాయని ఆయన అన్నారు. కాగా లైసెన్స్‌దారులు ఎక్కడా నిబంధన లు ఉల్లంఘించరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, క్రైం అండ్ సిట్ ఉప కొత్వాల్ ఏ.ఆర్ శ్రీనివాస్, పరిపాలనా విభాగం జాయింట్ సిపి ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**రోడ్లు మరియు భవనముల శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్**

CE(R&B) D&P, LWE, RSW, QC, Admn. & RR నిట్ నం.2050/44/3వ పిలుపు/CE (D&P, LWE, RSW, QC, Admn. & RR) LWE/EE/DEE/AEE2/2022-23, తేది: 19.12.2022 ప్రకారం RCPLWEA పథకం క్రింద 2022-23 సంవత్సరానికి ఈ దిగువ పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఎ) జిల్లాలు ములుగు (1 నం.) భద్రాద్రి కొత్తగూడెం (2 నం.)లలో రోడ్ పనులు, చివరి తేది: 29.12.2022, టెండరుదారులు https://tender.telangana.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. సం/- చీఫ్ ఇంజనీర్ (R&B) తరపున

DIPR.No.2761-DP/CL/Advt/1/2022-23, తేది: 20.12.2022

వార్త

శిక్ష లేని తప్పు చేయగలవాడు రాజకీయవేత్త.
-జాన్ లాసెటర్

-ఉమాపతి పద్మనాభశర్మ

# ఆర్థిక విధానాలపై ఏదీ ఆత్మపరిశీలన?

శక్తికి మించిన సహాయంకానీ సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత మంచిది కాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే ప్రమాదం విస్మరించకూడదు. ఏదో ఒకటి రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ అదేపనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు గానీ, ప్రభుత్వానికిగానీ ఒకనాటికి చేతులు ఎత్తకతప్పదు. దివాలా బాటపట్టే అవకాశాలులేకపోలేదు. ఎన్నోసంస్థలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది అప్పుల బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలా అనేది వ్యక్తినిగానీ, కుటుంబాన్నిగానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. భారతదేశంలో తెలుగురాష్ట్రాలతో సహా ఎన్నో రాష్ట్రప్రభుత్వాలు వెచ్చిస్తున్ననిధులు, ఖర్చులు వస్తున్న ఆదాయం, చేస్తున్న అప్పులు తదితర అంశాలు పరిశీలిస్తే అప్పుల బాట వైపు పయనిస్తున్నాయేమోనని ఆర్థిక నిపుణులే ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. ఇష్టానుసారంగా ఖర్చులు పెడుతున్నారు. ఇలా ఎంత కాలం కొనసాగిస్తారు? అప్పులు పుట్టని పరిస్థితి వస్తే ఏం చేస్తారు? ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యయాన్ని పటిష్టమైన ప్రణాళిక ప్రకారం వెచ్చించాలి. కానీ కొన్ని రాష్ట్రాలు ఆ బాటలో పయనించటం లేదేమోనని అనిపిస్తున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాల అప్పుల జాబితాపై పార్లమెంటు శీతాకాల సమవేశాల్లో భాగంగా సోమవారం లోక్‌సభలో కేంద్రం వివరాలను ప్రకటించింది. రాష్ట్రాల అప్పుల గురించి కొందరు పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం ఆర్థిక శాఖా సహాయశాఖ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా వెల్లడించారు.దేశంలోనే అప్పుల్లో తమిళనాడు దాదాపు ఆరు లక్షల యాభై తొమ్మిది వేల కోట్ల అప్పుతో మొదటి స్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్ ఆరు లక్షల యాభై మూడు కోట్లతో రెండో స్థానంలో ఉండగా, మహారాష్ట్ర ఆరు లక్షల ఎనిమిది వేల కోట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఇక తెలుగురాష్ట్రాల విషయం పరిశీలిస్తే ఎనిమిదో స్థానంలో ఆంధ్రప్రదేశ్, పదకొండో స్థానంలో తెలంగాణా రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణా రాష్ట్రం అప్పులు భారీగానే పెరుగుతున్నాయి. అయిదేళ్లలో రాష్ట్రం అప్పులు తొంభై నాలుగు శాతానికి పెరిగినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 2018లో లక్షా అరవై వేల కోట్లు ఉన్న అప్పులు 2020 నాటికి మూడు లక్షల పన్నెండు వేల కోట్లకు చేరుకున్నట్లు కేంద్రం వివరించింది. గత మూడేళ్లలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలోనూ అప్పుల శాతం పెరుగుతున్నట్లు తెలిపింది. ఇక ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఆర్థికంగా అత్యంత దారుణంగా ఉంది. నెల నెలా జీతాలు ఇవ్వడానికి కూడా వెతుక్కోవలసి వస్తున్నది. 'పిట్టను కొట్ట పొయ్యిలో పెట్ట' అన్నట్టుగా ఉంది. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్య రేఖకు దిగువన వున్న లక్షలాది నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్ని రకాల సహకారం అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. ప్రజాస్వామ్యవాదులెవరూ దీనిని వ్యతిరేకించరు, వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరు మీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? సంక్షేమ పథకాల్లోగానీ, అటు ప్రాజెక్టుల నిర్మాణాల్లోగానీ కోట్లాది రూపాయల ప్రజాధనం దళారుల పాలవుతున్న మాట వాస్తవం కాదా? బీడు భూములకు నీరు అందించి సస్యశ్యామలం చేసే పవిత్రాశయంతో చేపట్టిన నీటి ప్రాజెక్టుల విషయంలో ఎంతఅవినీతి జరుగుతున్నదో మనసుపెట్టి ఆలోచించాలి. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటినుంచో వున్నా ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. సంక్షేమ కార్యక్రమాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ కొన్ని లక్షల కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి దేశవ్యాప్తంగా వెచ్చించారు. ఏపద్దు కింద ఎన్ని వేల కోట్ల రూపాయలు వెచ్చించారో అధికారులకే లెక్కలు తెలియని పరిస్థితి. దారిద్ర్య రేఖకు దిగువన వున్న లక్షలాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర పరిస్థితులను దాటించామని అంకెలతో సహా వివరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నిరుపేదలు 20శాతానికి మించరని చెప్తున్నారు. కానీదారిద్ర్య రేఖకు దిగువన వున్న తెల్లకార్డుల సంఖ్య పరిశీలిస్తే 80 శాతం పేదలేనని బయట పడుతుంది. అటు గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలు, ఇటు పౌర సరఫరాల శాఖ చెప్తున్న లెక్కలు రెండూ రికార్డుల పరంగానే అందిస్తున్నారు. రెండూ ప్రభుత్వ విభాగాలే. ఇందులో ఏది సత్యం? ఏది అసత్యం? పాలకులకు తెలియంది కాదు. దళారుల ఆట కట్టించలేని దౌర్భాగ్య పరిస్థితి. ఇక పొదుపన్నది ఏనాడో మరిచిపోయారు. పైకి ఏమీ చెప్పకున్నా, మరింత గంభీరంగా వున్నా రెండు రాష్ట్రాల్లోనూ ఆర్థిక ఇబ్బందులు ఎప్పుడో ప్రారంభమయ్యాయి. అందుకే పాలకులు చేస్తున్న వాగ్దానాలు అమలు చేయాలంటే నిధుల కొరత అడ్డు వస్తున్నది. తెలుగురాష్ట్రాల్లో ఎన్నో పథకాలు నిధుల కొరతతో నత్తనడకన నడుస్తున్నాయి. మరొక పక్క చేసిన అప్పులకు వడ్డీయే వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తున్నది. పథకాలు, ప్రాజెక్టులు పూర్తిచేయాలంటే అప్పులు రెట్టింపు అయ్యే అవకాశాలున్నాయి. అవి ఎలా తీర్చాలి? నిధులు ఎక్కడ నుంచి తెస్తారు? తదితర అంశాలను పెద్దలు ఆలోచించాలి. ప్రభుత్వ విధానాలు, పథకాలు ఆహ్వానించదగినవే. కానీ అందుకు తగిన నిధులు గూర్చి కూడా దృష్టిలో పెట్టుకుని అడుగులు వేయాలి.

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

సినీ నటులు ముఖానికి రంగు పూసుకుని అవసరమైనప్పుడు మాత్రమే నటిస్తారు. కానీ రాజకీయ నాయకులు ఎల్లవేళలా నటిస్తారు.



కోన ప్రభాకరరావు

## ప్రజావాక్కు



### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వందనగరాలలో ఢిల్లీ,పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలు స్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి.ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధానకాలుష్య కారకాలుగా మారాయి.ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లేవాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతు చిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయన వ్యర్థాలు భూమి మీద పచ్చటి పంట పొలాలను, చెరువులను, కుంటలను, గాలిని కలుషితం చేస్తున్నా,ప్రజలఉసురుతీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు స్పందించి పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్యకారకాలుగా ఉన్న పరిశ్రమలపై కొరడా ఝుళిపించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.
-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మాటలే కానీ చేతలు లేవు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అవినీతి అక్రమాలపై ప్రసంగాలు ఆపార్టీపై అనేక విమర్శలు చేస్తుంటుంది.బిజెపి ప్రతిపక్షాలు ప్రభుత్వాలను కూడా అదే విధంగా విమర్శిస్తుంటుంది. ఆ పార్టీ అగ్రనాయకులు అందుకోసమే తరచూ రాష్ట్రాలలో పర్యటిస్తుంటారు. అయితే ధరలను తగ్గించలేని, నల్లధనాన్ని వెనక్కి రప్పించలేని పేదల బ్యాంకుఖాతాల్లో డబ్బులు జమ చేయలేని, రెండుకోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని రైతుల ఆదాయం రెట్టింపు చేయలేని, ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేని బిజెపి నాయకులకి రాష్ట్రాల్లో పర్యటిస్తు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రభుత్వాలను విమర్శించే హక్కు ఉంటుందా?
-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### వెయ్యినోటు ముద్రించాలి

నోట్ల రద్దులో భాగంగారద్దు అయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది.రద్దుచేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యి నోటుని మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థంకావడం లేదు.బ్యాంకులు, ఎటిఎంలలో కూడా రెండువేల నోటు కనిపించడం లేదు. పెద్ద, పెద్ద వ్యాపారాలు, లావాదేవీల్లో ఐదువందల నోట్లని వాడటం చాలా అసౌకర్యంగా ఉంటోంది.
-పసునూరి శ్రీనివాస్,మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

గ్రామాల్లోను, పట్టణాల్లోను తరచుగా విద్యుత్ తీగలు తెగిపడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా 33కెవి విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల వైఎస్సార్ కడప జిల్లాలో పొలంలో విద్యుద్ఘాతంతో ఇద్దరు కౌలు రైతులు, ఒక కూలీ చనిపోయారు. కాకినాడలో మూడు సంవత్సరాల బాబు విద్యుద్ఘాతానికి గురైప్రాణాలు కోల్పోయాడు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌సిబ్బంది నిర్లక్ష్యంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగక ముందే తగిన రక్షణ చర్యలు తీసుకోవడం వల్లనే ప్రాణాలు రక్షించగలం. జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే మార్పు చేయాలి. పొలాల మధ్యగా వెళ్లిన విద్యుత్ లైన్లు ఎత్తు పెంచేలా చర్యలు చేపట్టాలి. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలి.
- భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### మానవ హక్కుల ఉల్లంఘన

ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక హత్యకు గురవుతోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది.మహిళలు, బాలికల విషయంలో ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రస్థాయిలో జరుగుతోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. కొవిడ్-19 మహమ్మారి తదితర ఉత్రీర్ణత కారణంగా కుటుంబ ఆర్థికపరిస్థితులు తలకిందులు అవడం వల్ల ఆడవారిపై శారీరక హింసపెరిగింది. ఆన్‌లైన్ ద్వారా కూడా మహిళలు, బాలికలుహింసనుఎదుర్కొంటున్నారు.ఫొటోలమార్ఫిడి, లైంగిక వేధింపులు, అసభ్య పదజాలంతో దూషణలు ఎక్కువైనాయి.
-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వ్యవస్థలు బలోపేతం కావాలి!

సమర్థతే కాకుండా దృఢమైన వ్యక్తిత్వం కలవారినే ముఖ్య ఎన్నికల అధికారిగా నియమించాలన్న సుప్రీంకోర్టు సూచన ప్రతి ఒక్కరూ స్వాగతించాలి. ఒక్క ఎన్నికల సంఘమే కాదు, రాజ్యాంగ వ్యవస్థలన్నీ కాలక్రమంలో బలోపేతం అవ్వాల్సింది. కానీ దురదృష్టవశాత్తు ఏ ప్రభుత్వం వచ్చినా వాటిని తన రాజకీయ అవసరాలకు దుర్వినియోగం చేయడం, బలహీనపరచడం పరిపాటి అయింది. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ రాజ్యాంగ వ్యవస్థల బలోపేతానికి తమవంతు సహకారం అందించాలి. ఆ దిశగా గట్టి కృషి జరగాలి.
-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమూలంగా మారుతోన్న సమాజ దృశ్యం!

**ప్రపంచ దిగ్గజసంస్థల సిఈఓలుగా భారతీయులు తమసత్తా చాటుతుండడంతో ఆప్రభావం భారతీయులపై బలంగా కనిపిస్తోంది. అనేకానేక ఆవిష్కరణలకు అంకురార్పణ ఇక్కడే జరుగుతోంది.చివరకు కరోనా టీకా తయారీ-ఉత్పత్తి, పంపిణీ ఇక్కడి నుంచే ప్రపంచ నలుమూ లలా చేరుకోవడంతో ప్రశంసల వర్షంలో భారత్ తడిసిముద్దయిం ది. ఇంత స్పష్టంగా సమాజంలో సమూల మార్పుకనిపిస్తున్నా ఇదంతా ప్రజలబలమైన క్రియాశీల భాగస్వామ్యంతో జరుగుతోం దని అగుపిస్తున్నా ఇదిపెట్టుబడిదారులకు మాత్రమే ఉపకరించే, వారి దోపిడీకి దోహదపడేదని వామపక్ష తీవ్రవాదులు ముఖ్యంగా మావోయిస్టులు సన్నాయినొక్కులు నొక్కడం చూస్తుంటే దేశంలో కోట్లాది మంది కోటీశ్వర్లు, పెట్టుబడిదారులున్నారా? అని విస్తుపోకతప్పదు.**



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భారత నైపుణ్యాల నివేదిక-2023 అంచనాల ప్రకారం కొత్త సంవత్సరంలోనూ టెక్ విద్యార్థులే ఎక్కువ ఉద్యోగాలు ఎగురేసుకుపోయే అవకాశముంది. వర్తమాన సంవత్సరంలోనూ వీరే విజయవిహారం చేశారని ఆ నివేదిక వెల్లడించింది. దీంతోమార్కెట్ అవసరం ఏమిటో స్పష్టమవుతోంది. బి.టెక్ తత్సంబంధిత కోర్సుల కోసం కొత్తతరాలు పరుగులు పెడుతున్న దృశ్యం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు గురుకులాల్లో గురుశుశ్రూష, శాస్త్రజ్ఞాన సముపార్జన జరిగేది. వర్తమానంలో సమాజానికి ఉపయుక్తమైన విద్య, విజ్ఞానం, శాస్త్రాల పరిజ్ఞాన అధ్యయనం నైపుణ్యంగల విద్యావేత్తల, ప్రొఫెసర్, డీన్ల వద్ద విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు అధ్యయనం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) ద్విదశాబ్ది ఉత్సవాలు ముగిశాయి. ఇందులో ఎందరో ప్రముఖులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు, పరిశ్రమలు, సేవల రంగాల్లో ఇతర వ్యాపారాల్లో రాణించిన వారు ఈఉత్సవాల్లో భాగస్వాములై విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.అటు సాంకేతిక విద్య, ఇటు మేనేజ్‌మెంట్ నైపుణ్యం ఇప్పుడు సంపదసృష్టికి చక్రాల్లా పనిచేస్తున్నాయి. అలా అభివృద్ధి రథం పరుగులు పెడుతున్న తీరు అందరి కళ్లకు కనిపిస్తోంది. ఉన్నత లక్ష్యాలు,ప్రణాళికలు, వాటిని సాకారం చేసుకునేందుకు సాధన నైపుణ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఔపోసన పట్టాల్సిన సందర్భమిది. ఐటి, సాఫ్ట్‌వేర్ రంగాలు సతతహరితంగా కనిపిస్తున్నాయి. కారణం అవి ఆధునిక విజ్ఞానానికి, సాంకేతికతకు పునాదులు కావడం. కొత్త ఆలోచనలు, వాటి ఆధారంగా నూతన ఆవిష్కరణలతో యువత పనిచేయడానికిఆసక్తి చూపుతోందని నాస్కామ్ తాజా నివేదిక చెబుతోంది. 1990-2010 సంవత్సరాల మధ్య పుట్టిన జెడ్ జనరేషన్ అయితే మరింత దూకుడుతో ఐటిరంగంలో తమ ప్రతిభాపాటవాల్ని ప్రదర్శించే వీలుందన్న మాట వినబడుతోంది. అలా లక్షల సంఖ్యలో ఉద్యోగాల్ని పరిశ్రమలు సృష్టించనున్నాయి. వర్తమానంలోనూ పెద్దసంఖ్యలో ఈరంగంలో కొలువుల్ని యువత సంపాదించింది. రీ షేపింగ్ ది ఫ్యూచర్ లక్ష్యంతో అడుగులు పడుతున్నాయి. అందుకు జెడ్ జనరేషన్ కీలక పాత్ర నిర్వహించబోతోంది. 1991-1996 మధ్యకాలంలో జన్మించిన వారిని 'మిలీనియర్స్'గా పిలుస్తున్న విషయం విదితమే. వీరు వర్తమానంలో దుమ్ము రేపుతున్న సంగతి స్పష్టంగా కనిపిస్తోంది. వీరి సంఖ్య ఎక్కువ అన్న విషయం గణాంకాలు చెబుతున్నాయి.వీరిప్రతిభ వైదుష్యం, అవగాహన, అంకితభావం, ఆవిష్కరణల గుణం కొత్త తరాలకు స్ఫూర్తినిస్తోంది. అటు పరిశ్రమలు సంస్థలు,మార్కెట్, వీటి అవసరాలకనుగుణంగా మానవ వనరులను అందించే విద్యాసంస్థలు నైపుణ్య కేంద్రాలు ఇలా ఎకోసిస్టం ఎప్పుడో పురుడుపోసుకుంది. తరం మారినప్పుడల్లా అవసరాలు పెరిగినప్పుడల్లా వాటి ఉన్నతీకరణ జరుగుతోంది. అదిప్పుడు శిఖరాయమానంగా కనిపిస్తోంది.ఇప్పుడు తెలంగాణ ముఖ్యంగా హైదరాబాద్ నగరం దాని శివారు ప్రాంతాలు ప్రపంచ సాంకేతిక పరిమళాలు వెదజల్లుతున్నాయి. అనేక




అంతర్జాతీయ సంస్థలు, కర్మాగారాలు,కార్యాలయాలు ఇక్కడ కొలువుదీరాయి. దాంతో దృశ్యం మొత్తం రెండు దశాబ్దాల్లోనే మారిపోయింది. ద్వితీయశ్రేణి నగరాలు, పట్టణాల్లో హబ్‌లు వెలుస్తున్నాయి. ఎటు చూసినా క్లస్టర్లు, హబ్‌లు, వ్యాలీలు వర్తమాన సాంకేతిక సొబగులతో గుబాళిస్తున్నాయి. స్టార్టప్స్, ఇంక్యుబేటర్ల సంస్కృతి విరాజిల్లుతోంది. కొత్త తరాలకు ఉపాధి వీటి ఆధారంగానే అందుతోంది. తాజా పరిశీలనలో సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో తెలంగాణ మూడవ స్థానంలో ఉంది. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల తయారీ ఎగుమతి రంగంలో దశాబ్దానికిపైగా నగరం కీలకస్థానంలో నిలిచింది. నాస్కామ్ లాంటి అధికారిక సంస్థలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నారు. కేవలం ఐటి,సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, వాహన తయారీ తదితర రంగాలకే కాక వ్యవసాయరంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు గణనీయమైన కృషి జరుగుతోంది. కొత్త ఆవిష్కరణల కోసం ఎన్నో అంకుర సంస్థలు పనిచేస్తున్నాయి. మేలైన ఫలితాలు కనబడుతున్నాయి. నిజామాబాద్ కన్వాల్ రేఖి రూరల్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇలాంటి కేంద్రాలు పలుచోట్ల రాబోతున్నాయి. వివిధ సంస్థలు వివిధ లక్ష్యాలతో ఈ రకమైన అంకుర సంస్థలకు జీవంపోస్తున్నారు.ఆక్సిజన్ అందిస్తున్నారు. వ్యవసాయం, ఆధునిక పద్ధతిలో చేయాలన్న ఆసక్తిగల కొత్తతరం ఇప్పటికే అనేక అద్భుతాలు సృష్టించిన సంగతి ప్రసార-ప్రచార మాధ్యమాల్లో కనిపిస్తూనే ఉంది. క్షేత్రస్థాయిలో రకరకాల యంత్రాలు అందుబాటులో కనిపిస్తున్నాయి. సంప్రదాయేతర పద్ధతిలో రైతులు పసిడిపంటలు పండిస్తున్నారు. ఇక తాజాగా ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం ఆపిల్‌సంస్థ సహకారంతో టాటా సంస్థ భారత్‌లో 'ఐఫోన్' తయారు చేయబోతోంది.అలాగే సెమీకండక్టర్లు తయారు చేయనున్నది.ఇప్పటికే వేదాంత గ్రూపు తైవాన్‌కుచెందిన ఫాక్స్‌కాన్‌తో కలిసి గుజరాత్‌లో సెమికండక్టర్ల తయారీకి రంగం సిద్ధం చేసింది. మచ్చుకు మాత్రమే ఈ సమాచారం. ఇలాంటి ప్రాజెక్టులు అన్ని రంగాలలో దర్శనమిస్తున్నాయి. పెద్దఎత్తున ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో భారీ పెట్టుబడులు పెడుతున్నారు. ఉత్పాదకత పెరుగుతోంది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉండటమంటే భారత సమాజం సమూలంగా మారుతున్నదనేగా అర్థం. ఫైబర్ కేబుల్ ద్వారా గ్రామపంచాయతీలను అనుసంధానం చేస్తూ సైబర్ విప్లవం వెల్లువెత్తుతోంది. ఇంటింటా ఇంటర్నెట్‌లు ప్రపంచాన్ని తెరముందుకు తీసుకొస్తోంది. 4జి, 5జిసేవలు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా గరిష్టంగా భారత్‌లోనే ప్రజలు వినియోగిస్తున్నారు. డేటా ఛార్జీలు చాలా తక్కువ కావడం అదనపు ఆకర్షణగా కనిపిస్తోంది. ప్రపంచ దిగ్గజసంస్థల సిఈఓలుగా భారతీయులు తమసత్తా చాటుతుండడంతో ఆప్రభావం భారతీయులపై బలంగా కనిపిస్తోంది.అనేకానేక ఆవిష్కరణలకు అంకురార్పణ ఇక్కడే జరుగుతోంది.చివరకు కరోనా టీకా తయారీ-ఉత్పత్తి, పంపిణీ ఇక్కడి నుంచే ప్రపంచ నలుమూలలా చేరుకోవడంతో ప్రశంసల వర్షంలో భారత్ తడిసిముద్దయింది. ఇంత స్పష్టంగా సమాజంలో సమూల మార్పుకనిపిస్తున్నా ఇదంతా ప్రజలబలమైన క్రియాశీల భాగస్వామ్యంతో జరుగుతోందని అగుపిస్తున్నా ఇదిపెట్టుబడిదారులకు మాత్రమే ఉపకరించే, వారి దోపిడీకి దోహదపడేదని వామపక్ష తీవ్రవాదులు ముఖ్యంగా మావోయిస్టులు సన్నాయినొక్కులు నొక్కడం చూస్తుంటే దేశంలో కోట్లాది మంది కోటీశ్వర్లు, పెట్టుబడిదారులున్నారా? అని విస్తుపోకతప్పదు. వారి విశ్లేషణకు ఓ నమస్కారం చెప్పలేక ఉండలేం. వారు పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని వాదించే వారినుంచి ఇంతకుమించి ఏమి ఆశించగలంగనుక. ●

# ఆరోగ్య భద్రత అందరికీ అందాలి

రావుశ్రీ

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా భారతదేశంలో అందరికీ ఆరోగ్య భద్రత చేకూరాలి. 2030 నాటికి ఈ లక్ష్యం చేరాలని నిర్ణయించుకున్నారు.అయితే నేటికీ మనదేశంలో 41 శాతంలోపు మాత్రమే ఆరోగ్య భద్రత అందుకున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల తెలిపింది. దీనిలో 30శాతం మహిళలు, 37శాతం మగవారు ఆరోగ్యభద్రత కలిగి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా మనదేశంలో సిక్కు, ముస్లిం మైనారిటీల ప్రజలు, ఇతర బడుగు బలహీన వర్గాల ప్రజలు, గిరిజన ప్రజలు ఆరోగ్య భద్రతలో అట్టడుగున ఉన్నారు. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ (యు.హెచ్.సి) అందరికీ అందుబాటులోకి తేవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. అయితే ఇటీవల వచ్చిన కొవిడ్ మహమ్మారి వలన ఎన్నో లక్షల మంది అకాల మరణం పొందటంతో మన ప్రభుత్వ ఆరోగ్యరంగం ఎంత బలహీనంగా ఉందో అందరికి తెలియవచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించాలి. ఆరోగ్య భారత్, ఆయుష్మాన్ భారత్ అనే పేర్లతో అందరికీ ఆరోగ్యం అని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పయనిస్తోంది. అయితే సరైన మౌలిక సదుపాయాలు, ఆస్పత్రులు, వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ అవసరాలకు అనుగుణంగా లేకపోతే ఆశించిన ప్రయోజనం చేకూరదు అని గ్రహించాలి. 2018 సెప్టెంబర్ నెలలో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం ప్రవేశపెట్టినా 2020-21లో కరోనా కాలంలో ఎన్ని ప్రాణాలు గాల్లో కలిసిపోయాయో ఇకనైనా సమీక్ష చేసుకోవాలి. పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా ఆరోగ్య భారత్‌ని నిర్మించలేం. తగినన్ని సదుపాయాలు, వైద్యులు, ఆస్పత్రులు, ఆర్థిక పరిపుష్టత ద్వారా



నే సాధ్యం అని గ్రహించాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలి. శాస్త్రీయ విజ్ఞానం కలిగించే విధంగా పాఠ్యాంశాలు ఉండాలి. మూఢనమ్మకాలు ప్రబోధించే వారిని దూరంగా ఉంచాలి. ఈరోజుకి ప్రభుత్వ ఆస్పత్రిలో తగినన్ని సదూపాయాలు, వైద్యులు లేరు. కనీసం అన్ని రకాల రక్తపరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు లేవు. స్పెషలిస్ట్ డాక్టర్లు లేరు. అందుచేతనే ప్రతీఒక్కరూ ప్రతీ చిన్న అనారోగ్యానికి ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ, జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. అక్కర్లేని పరీక్షలు చేస్తూ డబ్బులు దోచుకుంటున్న వైనం సర్వసాధారణంగా కనిపిస్తుంది. కొవిడ్ కాలంలో డోలో 650 మాత్రలు, జింక్ సప్లిమెంటరీ వంటి టాబ్లెట్ల ద్వారా డాక్టర్లు, ఫార్మా కంపెనీలు ఎన్ని కోట్ల రూపాయలు ఆర్జించినారో ఇటీవల పలు నివేదికలు చెబుతున్నాయి.ప్రజల్లో చాలా మందికి దాదాపు 87 శాతం మందికి ఆరోగ్య భద్రత చేకూర్చడంలో దేశంలోనే కేరళ, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో ఉండగా, బీహార్ 17 శాతం ప్రజలకు, డబుల్ ఇంజన్ సర్కారు అని చెబుతున్న ఉత్తరప్రదేశ్ 16 శాతం మంది ప్రజలకు మాత్రమే ఆరోగ్య భద్రత చేకూర్చడం జరిగింది అని నివేదికలు చెబుతున్నాయి. నార్వే, స్వీడన్, ఫిన్లాండ్ వంటి దేశాలను ఆదర్శంగా తీసుకుని మన ప్రభుత్వాలు ప్రజలకు కావలసిన విద్య,వైద్యం అందించేందుకు కృషి చేయాలి. క్యూబా, వియత్నాం, వంటి దేశాలు ఎలా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాయో మనం కూడా ఆ బాటలోనే పయనించాలి. అప్పుడు మాత్రమే మన స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విద్య, వైద్యం అందరికీ అందుతుంది. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది అని పాలకులు ప్రభుత్వాలు గ్రహించాలి. ●

# సామాజిక సమీకరణాలు బిజెపికి లాభిస్తాయా!



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

భారతీయ జనతాపార్టీ బలం ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితం అనే భావనను చెరిపేయడానికి దక్షిణాది రాష్ట్రాల్లో అధికార పగ్గాలు చేపట్టాలని ఆ పార్టీ ఎంతో పట్టుదలగా ఉన్నా ఇప్పటివరకూ కర్ణాటక రాష్ట్రానికే పరిమితమైంది. దక్షిణాది కర్ణాటకయేతర రాష్ట్రాలలో బలోపేతం కావాలంటే ఆ పార్టీకి వచ్చే సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ఎంతో కీలకమైనవి. కర్ణాటక ఎన్నికల తర్వాత దక్షిణాన 2023 చివరిలో తెలంగాణ, 2024లో లోక్‌సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో గత మూడున్నర దశాబ్దాలుగా వరుసగా రెండోసారి ఏపార్టీ అధికారం చేపట్టలేదు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ వ్యతిరేకతను ఎండగడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలో కూర్చోబెడుతున్నారు.ఈ ప్రభుత్వమార్పు సంప్రదాయ అధికార బిజెపికి ముచ్చెమటలు పట్టిస్తోంది.కర్ణాటకలో చరిత్రను తిరగరాసి బిజెపి దక్షిణాన కూడా బలోపేతం అవుతుందని నిరూపించాలని ఆ పార్టీ పట్టుదలగా ఉంది. ఇక్కడ విజయం సాధిస్తే ముఖ్యంగా తెలంగాణలో అధికారంపై దృష్టి కేంద్రీకరించిన ఆ పార్టీకి మానసిక బలం చేకూరుతుందని, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ ప్రభావం నామమాత్రంగాఉన్నా వచ్చేలోక్‌సభ ఎన్నికల్లోదక్షిణాదిలో ఆశించిన మేరకు అధికసీట్లు పొందడానికి అవకాశం ఉంటుందని బిజెపి అధిష్టానం భావిస్తోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉండాలని 'డబుల్ ఇంజిన్' నినాదాన్ని బిజెపి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తోంది.అయితే రాష్ట్రంలో బిజెపి అనేక ఒడిదుడుకులతో పలు సవాళ్లను ఎదుర్కొంటుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 224 స్థానాలకుగాను బిజెపి 104 స్థానాలతో అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. అవసరమైన మెజార్టీని పొందలేకపోయింది. అధికార కాంగ్రెస్ 80స్థానాలకే పరిమితం కాగా 37స్థానాలు సాధించిన జెడిఎస్ కీలక పాత్ర పోషించింది. యడుయూరప్ప నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి బల నిరూపణలో విఫలమై వారం రోజుల్లో ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. జెడిఎస్‌కు తక్కువ స్థానాలున్నా ఆపార్టీ నేత కుమారస్వామికి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చి కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో ప్రధాన భూమికను పోషించింది. అనతికాలంలోనే సంకీర్ణ ప్రభుత్వంలో అసమ్మతి ఏర్పడటంతో నాటకీయ పరిణామాల మధ్య కుమారస్వామి ప్రభుత్వం 14నెలల్లోనే కుప్పకూలింది. అత్యధిక స్థానాలున్నా అధికారానికి దూరంగా ఉన్న బిజెపి అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలోని అసమ్మతి ఎమ్మెల్యేలు రాజీనామాచేసి బిజెపిలో చేరడంతోవచ్చిన 15స్థానాల ఉప ఎన్నికలలో బిజెపి 12గెలిచి సంపూర్ణ మెజార్టీని సాధించింది. యడుయూరప్ప రెండోసారి సిఎం పగ్గాలు చేపట్టిన రెండు సంవత్సరాల అనంతరం ప్రభుత్వంపై పలు అవినీతి ఆరోపణలు రావడం, కొవిడ్ సమయంలో ప్రభుత్వం స్పందించిన తీరుపై పలువిమర్శలు రావడంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేశారు. 15వఅసెంబ్లీలో ముచ్చటగా మూడోసారి బిజెపి సరికొత్త ప్రభుత్వం బసవరాజు బొమ్మై నేతృత్వంలో ఏర్పాటు అయింది. రెండు సంవత్సరాల్లో సాధారణ ఎన్నికలున్న దశలో ముఖ్యమంత్రి మార్పు ఆ పార్టీకి మేలు చేకూరుస్తుందో లేదో ముఖ్యమంత్రులను మార్చే పార్టీగా నష్టం చేకూరుతుందో అనే ఆందోళన ఆ పార్టీ వర్గాల్లో నెలకొంది. బొమ్మైప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు గడిచినా నిలదొక్కలేపోయింది. బలమైన నేత యడుయూరప్ప స్థానంలో ఆయన అధికారం చేపట్టడంతో ఆ వర్గం సహాయసహకారాలు పూర్తిస్థాయిలో అందడం లేదు. దీనికితోడు పార్టీలో ఐక్యత కొరవడింది. బిజెపికి వెన్నుదన్నుగా నిలిచే సంఘ్ పరివార్‌తో బొమ్మైకి సత్సంబంధాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇటీవల జరిగిన పార్టీ యువనేత హత్య, దేశవ్యాప్తంగా సంచలనం రేపిన హిజాబ్ ఘటనలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయనే అసంతృప్తి ప్రజల్లో నెలకొంది. రాష్ట్రంలో అవినీతిపై పెద్దఎత్తున దుమారం రేగడంతో బిజెపిప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. ప్రధానంగా పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ల నియామకాల్లో ప్రభుత్వంపై పలు ఆరోపణలు వచ్చాయి. బిజెపి నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ టెండర్లలో 40 శాతం కమిషన్ల కోసం వేధిస్తున్నారని ఇటీవల కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆరోపించింది. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్తుంది. ఆపార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. దీనికితోడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన రాష్ట్రానికి చెందిన సీనియర్‌నేత మల్లికార్జున్ ఖర్గే కర్ణాటకలో పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఒక్కలిగుల సామాజిక వర్గంలో గట్టిపట్టున్న జెడిఎస్ పార్టీతో కూడా సిఎం బొమ్మైకి పలు సవాళ్లు ఎదురవుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపుతో బిజెపిలో అంతర్గత రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి. పార్టీలో ఇప్పటికే ఉన్న గ్రూపులకు అసంతృప్తులు, అసమ్మతి తోడయితే పార్టీ పెద్దల తల బొప్పికట్టడం ఖాయం.గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరించిన బిజెపి అధిష్టానం కర్ణాటకలో కూడా ఇదే ఫార్ములాను పాటించాలని కర్ణాటక రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు లేహర్ సింగ్ సోరియా ఇప్పటికే డిమాండ్ చేశారు. సీనియర్ల స్థానంలో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. రానురాను పార్టీ టికెట్లపై మరింత దుమారం రేగి పార్టీకి నష్టం కలిగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాబోయే ఎన్నికల్లో గట్టెక్కడంతో అంత తేలిక కాదని గుర్తించిన బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక వర్గాలను ఆకర్షించడానికి కృషి చేస్తుంది. వివిధవర్గాలను కూడగట్టుకునేందుకు సోషల్ ఇంజినీరింగ్‌తోపాటు పలు సంక్షేమ అభివృద్ధి వరాలను గుప్పిస్తోంది. వివిధ సామాజిక వర్గాలకు దగ్గరయ్యేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జనసంకల్ప యాత్రను చేపట్టింది. రాష్ట్ర కేబినెట్ ఎస్సీలకు రెండు శాతం,ఎస్టీలకు నాలుగుశాతం రిజర్వేషన్లు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది.అంతేకాక ఓబిసి,ఎస్టీ, ఎస్సీ, మహిళా, యువత, రైతులు, మైనార్టీ, చేనేత వర్గాలతో సమావేశాల నిర్వహణకు రాష్ట్రస్థాయిలో ఎనిమిది కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రధానంగా కాంగ్రెస్‌కు వెనుదన్నుగా ఉంటున్న ఓబిసి,ఎస్సీ,ఎస్టీలపై బిజెపి ప్రత్యేక దృష్టిసారించింది. అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించిన బిజెపి, దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో లాభం పొందాలని ఆ అంశాన్నిప్రజల్లో విస్తృతంగా ప్రచారంచేస్తోంది. రాష్ట్రంలో బలంగా ఉన్న విభిన్న సామాజిక వర్గాలైన లింగాయత్‌లను, ఒక్కలిగులను ఆకట్టుకునేందుకు బిజెపి వ్యూహాత్మకంగా అడుగులేస్తోంది. రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకూ లింగాయత్‌లు బిజెపి వెన్నుదన్నుగా ఉంటుండగా, ఒక్కలిగులు మాత్రం ఆ పార్టీకి చేరవవడం లేదు. ఒక్కలిగులైన జెడిఎస్ నేత కుమారస్వామి, కాంగ్రెస్ నేత డికె. శివకుమార్‌లకు పోటీగా అదే వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి డా.అశ్వథ్ నారాయణ ఆ వర్గాన్ని బిజెపికి చేరువ చేసేందుకు యత్నిస్తున్నారు. వచ్చేఎన్నికల్లో లింగాయత్‌ల మద్దతు తిరిగి లభిస్తుందని భావిస్తున్న బిజెపి ఒక్కలిగులను కూడా ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. సిలికాన్ నగరమైన బెంగళూరులోని 28 అసెంబ్లీ నియోజకవర్గాలపై బిజెపి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ఇక్కడ జరిగిన అభివృద్ధి ప్రచార అంశంగా ఎన్నికల్లో వెళ్లడానికి ఆ పార్టీ ప్రణాళికలు రూపొందించింది. గతంలో ప్రధానమంత్రి సబర్బన్ రైలుప్రాజెక్టుతోపాటు పలుఅభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించారు. చెన్నై-బెంగళూరు మధ్యదక్షిణ భారతదేశ తొలి వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు.ఈఅభివృద్ధి పనులతో బెంగళూరు వాసులు బిజెపిని చేరదీస్తారని ఆపార్టీ ఆశాభావవ్యక్తంచేస్తోంది. ●

# కాప్ 15 సదస్సులో జీవ వైవిధ్య ఒప్పందానికి ఆమోదం

## భారత్ సహా 200 దేశాల సానుకూలత

మాంట్రియెల్,డిసెంబర్ 20: జీవ వైవిధ్య ఒప్పందానికి కాప్ 15 సదస్సులో భారత్‌సహా దాదాపు 200 దేశాలు ఆమోదం తెలిపాయి. భూగోళంపై పర్యావరణాన్ని కాపాడటమే ఈ ఒప్పందం లక్ష్యం. గత నాలుగేళ్లపై దీనిపై వాదోపవాదాలు జరుగుతున్నాయి. భూతాపానికి కళ్లెం వేయాలన్న పారిస్ ఒప్పందం తరహాలోనే ఇది కూడా ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అధిక నిధులు ఇవ్వాలన్న కాంగో డిమాండ్‌ను కాప్ 15 జీవ వైవిధ్య శిఖరాగ్ర సదస్సు అధ్యక్షుడు, చైనా పర్యావరణశాఖమంత్రి హుయాంగ్ రన్‌కైవ్ తోసిపుచ్చారు. కాలుష్యం, వాతావరణ మార్పుల నుంచి భూమిని కాపాడటం, మహాసముద్రాలు, రకరకాల జీవుల్ని కాపాడటం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం. 1970తో పోలిస్తే క్షీరదాలు, పక్షులు, ఉభయచర జీవులు, సరీసృపాలు, చేపల సంఖ్యలో 69 శాతం తగ్గుదల ఉందని నివేదికలు చెబుతున్నాయి. దీనికి అడ్డుకట్ట వేయడానికి అవసరమైన నిధుల సమీకరణ ఎలా అన్నదానిపైనే సుదీర్ఘ చర్చలు జరిగాయి. 2030 వరకెల్లా యేటా 20,000 కోట్ల డాలర్లు సమీకరించాలనేది ఒప్పందంలో ఒక అంశంగా ఉంది. జీవ వైవిధ్యానికి నష్టం కలిగించే రాయితీలను 2030నాటికి తొలగించడం లేదా సంస్కరించడం అవసరమని మాంట్రియల్ ఒప్పందం చెబుతోంది. ఆమేరకు బహుళజాతి కంపెనీలు, ఆర్థిక సంస్థలు తమ కార్యకలాపాల వివరాలను పారదర్శకంగా వెల్లడించాల్సి ఉంటుంది.

ఒప్పందంలోని మరో కీలకాంశం..2030 వరకెల్లా జీవ వైవిధ్యానికి సంబంధించిన 30 శాతం చొప్పున నేల, సముద్ర ప్రాంతాలకు రక్షణ కల్పించాలి. దీనినే 30 బై 30 అంటారు. ప్రస్తుతమిది 17 శాతం నేల, 10 శాతం సముద్రభాగాలుగా ఉంది.

# చిరుధాన్యాల వంటకాలతో

## ప్రధాని మోడీ లంచ్!



న్యూఢిల్లీ, డిసెంబరు 20: పార్లమెంటు సమావేశాల సందర్భంగా వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ ఇచ్చిన విందుకు ప్రధానిమోడీతోపాటు ప్రముఖులందరూ హాజరయ్యారు. సుమారు 40 నిమిషాలపాటు ప్రధానిమోడీ కూడా ఈ విందులోనే ఉపరాష్ట్రపతి, ఇతర కేంద్ర మంత్రులతో ముచ్చటిస్తూ భోజనంచేసారు. ప్రధాని నరేంద్రమోడీతోపాటు వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్, మాజీ ప్రధాని హెచ్‌డె దేవెగౌడలు కూడా ఉన్నారు. అంతేకాకుండా చిరుధాన్యాలతో తయారుచేసిన రోటీ, మిఠాయిలు ఈ విందులోప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జొన్నలు, రాగులు,సజ్జలను కలిపి చేసిన ఈ వంటకాలను ప్రధాని మోడీ ఎంతో ఇష్టంగా స్వీకరించారు. వ్యవసాయశాఖ సహాయ మంత్రి శోభాకరాండ్లజే మాట్లాడుతూ ప్రధాని చిరుధాన్యాల మధ్యాహ్న భోజనాన్ని ఎంతో ఇష్టంగా స్వీకరించారని హర్షం ప్రకటించారు. రాగి దోశ, రాగి రోటి, జొన్నల రోటి, హల్దీ కూర, సజ్జలు, చుర్మా వంటి వాటిని సిద్ధంచేసారు. సజ్జలతోకూడిన ఖీర్, జొన్నలతో రూపొందించిన కేక్ వంటివికూడా ఉన్నాయి. అంతకుముందు బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోడీ మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ను నిర్వహించాలని సూచించారు. చిరుధాన్యలతో లభించే పోషక విలువలను విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ప్రధాని చొరవతోనే ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 2018లోనే పౌష్టికాహారం విలువలను చేర్చేందుకు చిరుధాన్యాలను చేర్చింది. అలాగే కేంద్రం విస్తృతంగా ప్రచారం చేస్తున్న పోషన్‌మిషన్ అభియాన్ కింద చిరుధాన్యాలను కూడా చేర్చింది. ఆహారభద్రత మిషన్‌కింద పోషక విలువలున్న తృణధాన్యాలు, చిరుధాన్యాలను కూడా 14 రాష్ట్రాల్లోని 212 జిల్లాల్లో అమలుచేసింది. ఆసియా, ఆఫ్రికా వంటి దేశాల్లో వీటిని ఎక్కువగా ఉత్పత్తి, వినియోగం కూడా చేస్తున్నాయి. చిరుధాన్యాల పంటలను ఎక్కువ సాగుచేస్తున్నాయి. భారత్, నైగర్, సూడాన్, నైజీరియా వంటి దేశాల్లోకూడా భారీ స్థాయిలో చిరుధాన్యాలు సాగవుతున్నాయి. భారత్‌తోపాటే ఇతర దేశాల్లో కంగ్నీ, కుట్కి చిరుధాన్యాలుగా రాగులు, సజ్జలు, జొన్నలు వంటి వాటిని కూడా సాగుచేస్తారు.

దేశంలోని చాలా రాష్ట్రాలు ఎక్కువ రకాల చిరుధాన్యాలను సాగుచేస్తున్నాయి. గడచిన ఐదేళ్లలో భారత్ అత్యధిక ఉత్పత్తి చేసింది. 13.71నుంచి 18 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ చిరుధాన్యాలను ఉత్పత్తి చేసిందని వ్యవసాయ శాఖ వెల్లడించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 110, ఒకరి మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,199

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 110 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,199కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,032 మంది కోలుకోగా 3490మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,677కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,348కి చేరగా,79,87,791 మంది వరకు కోలుకున్నారు.1,48,412మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,699కి చేరింది.అందులో 67,54,713 మంది కోలుకున్నారు.71,538మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,694కి చేరింది.అందులో 40,30,112మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,316కి చేరింది.అందులో 35,56.218 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# నిఘా ఉపగ్రహం పరీక్షలు తుదిదశకు చేరాయి: ఉత్తరకొరియా

**సియోల్, డిసెంబర్ 20:** తమ దేశం పరీక్షించిన నిఘా ఉపగ్రహం తీసిన ఫోటోలు నాసిరకంగా ఉన్నాయన్న విశ్లేషణలను ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ సోదరి కిమ్ యో జాంగ్ ఖండించారు. తమ నిఘా ఉపగ్రహం పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. ఆదివారం ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహం దక్షిణకొరియాకు సంబంధించిన ఫోటోలను తీసింది. వాటిని పరిశీలించిన దక్షిణ కొరియా నిపుణులు అవి నాసిరకంగా ఉన్నాయన్నారు. అందుకు జాంగ్ మంగళవారం కౌంటర్ ఇచ్చారు. దక్షిణ కొరియాపై నిరంతర నిఘా కోసం గూఢచర్య ఉపగ్రహాన్ని ప్రయోగించాలనేది కిమ్‌జోంగ్ లక్ష్యాలలో ఒకటి. దేశీయంగానే దానిని రూపొందిస్తున్నామని



ఉత్తరకొరియా అధికారులు సోమవారం వెల్లడించారు. ఆదివారం దానిని ప్రయోగాత్మకంగా పరీక్షించామని తెలిపారు. ఆ ఉపగ్రహం తీసిన కొన్ని చిత్రాలను విడుదల చేశారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్, ఇంచియాన్ వాటిలో కనిపించాయి. ఆ ఫోటోలు నలుపు, తెలుపు రంగుల్లో ఉన్నాయి. వాటి రిజల్యూషన్ కూడా తక్కువే అని దక్షిణ కొరియా నిపుణులు విశ్లేషించారు. అయితే, మరింత స్పష్టమైన చిత్రాలను అందించేలా గూఢచర్య ఉపగ్రహాన్ని ఉత్తరకొరియా తీర్చిదిద్దగలదని అంచనా వేస్తున్నారు.



# సైన్యానికి అందుబాటులోకి రానున్న ‘ప్రళయ్’ బాలిస్టిక్ క్షిపణులు

## చైనాను అడ్డుకునేలా క్షిపణికి ఆధునిక హంగులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** చైనా దూకుడుకు అడ్డుకట్ట వేయడానికి భారత రక్షణ దళాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. 150 నుంచి 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే ప్రళయ్ష్ బాలిస్టిక్ మిస్సైల్‌ను సైన్యానికి అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి చురుగ్గా పనులు జరుగుతున్నాయని రక్షణవర్గాలు తెలిపాయి. ప్రళయ్‌ని అందుబాటులోకి తేవాలని రక్షణ దళాలు ప్రతిపాదించగా, రక్షణ మంత్రిత్వశాఖ చురుగ్గా పరిశీలిస్తున్నదని అధికారిక వర్గాలు తెలిపాయి. దేశ రక్షణ కోసం రాకెట్ ఫోర్స్‌ను సృష్టించాలని రక్షణ దళాలు గతంలోనే ప్రతిపాదించాయి. దాంతో ప్రళయ్ ప్రతిపాదన ప్రాధాన్యత సంతరించుకుంది. ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే ప్రళయ్ బాలిస్టిక్ క్షిపణిని 2021 డిసెంబర్ 22న, 23న రెండుసార్లు విజయవంతంగా ప్రయోగించారు. ఓ క్షిపణికి వరుసగా రెండురోజులు పరీక్షలు నిర్వహించడం రక్షణశాఖ చరిత్రలో అదే తొలిసారి అన్నది గమనార్హం. అప్పటి నుంచీ సైనిక అవసరాలకు అనుగుణంగా ప్రళయ్ క్షిపణులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్షిపణిని ప్రయోగించినపుడు అడ్డుకునేందుకు శత్రువులు ప్రయోగించే ఇంటర్‌సెప్టార్ మిస్సైల్స్‌ను తప్పించుకొని వెళ్లేలా ఆధునీకరిస్తున్నారు.

# ఆస్తి పన్ను రూ.1.9కోట్లు కట్టాలి

## తాజ్ మహల్‌కు ఆగ్రా మున్సిపాలిటీ నోటీసులు

**ఆగ్రా, డిసెంబరు 20:** ప్రపంచ ప్రఖ్యాతి పొందిన చారిత్రక కట్టడం తాజ్ మహల్‌కు ఆస్తి పన్ను చెల్లించాలంటూ అధికారులు నోటీసులు పంపారు. పెండింగ్‌లో ఉన్న వాటర్ బిల్లులను కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా బిల్లులు చెల్లించకుంటే తాజ్‌ను సీజ్ చేస్తామని హెచ్చరిస్తూ ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ)కు నోటీసులు పంపారు. ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చేసిన నిర్వాకమిది.



నోటీసులు అందుకున్న ఎఎస్ఐ అధికారులు అవాక్కయ్యారు. ఇలాంటి నోటీసులు అందుకోవడం ఇదే తొలిసారి అని, ఇదేదో పొరపాటుగా జరిగి ఉంటుందని చెప్పారు. ఎందుకంటే, పురాతన, చారిత్రక కట్టడాలకు పన్నులు వర్తించవని వివరించారు. వాటర్ బిల్లు కూడా తాజ్‌కు వర్తించదని అధికారులు పేర్కొన్నారు. తాజ్ మహల్ ఆవరణలో పచ్చదనాన్ని కాపాడేందుకు నీటిని ఉపయోగిసున్నామని తెలిపారు. ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ జారీచేసిన నోటీసుల ప్రకారం, తాజ్ మహల్‌కు సంబంధించి రూ.1.9 కోట్ల ఆస్తి పన్ను, రూ.1.5లక్షల వాటర్ బిల్ పెండింగ్‌లో ఉన్నాయి. దీనిపై కమిషనర్ నిఃల్ స్పందిస్తూ, ఆగ్రా మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ డ్రైవ్‌ను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం సర్వే చేసి, పన్నులు లెక్కించామని తెలిపారు. వాటి ఆధారంగా ఆగ్రా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కట్టడాలకు నోటీసులు పంపామన్నారు. ఎఎస్ఐ నుంచి వచ్చే జవాబు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని నిఃల్ వివరించారు.

# ‘శునకమైనా చనిపోయిందా?’

## ఖర్గే వ్యాఖ్యలపై దద్దరిల్లిన రాజ్యసభ

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన ‘శునకం’ వ్యాఖ్యలపై రాజ్యసభ దద్దరిల్లింది. ఖర్గే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి సభ్యులు ఆందోళనకు దిగారు. ఇందుకు కాంగ్రెస్ నేత ససేమిరా అనడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాజస్థాన్‌లోని అల్వార్‌లో జరిగిన ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ,దేశం కోసం కాం గ్రెస్ ఎంతో చేసింది. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీతో పాటు మరెందరో కాంగ్రెస్ నాయకులు ప్రాణత్యాగాలు చేశారు. బిజెపి దేశం కోసం కనీసం ఒక్క శునకాన్ని కూడా కోల్పోలేదు. అయినా కూడా తాము దేశభక్తులనే వారు చెబుతున్నారు. మేమైనా అంటే దేశ ద్రోహులుగా ముద్రవేస్తారు అని విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారానికి దారితీశాయి. మంగళవారం పార్లమెంట్ ప్రారంభం కాగానే,బిజెపి నేతలు ఖర్గే వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఆందోళన లేవనెత్తారు. రాజ్యసభలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఖర్గే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అటు లోక్‌సభలోనూ బిజెపి, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఖర్గే వ్యాఖ్యలతో రాజ్యసభలో కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేత క్షమాపణలు చెప్పాలంటూ బిజెపి సభ్యులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కొందరు బల్లలపై నిల్చుని నిరసనలు చేశారు. ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ వారించినా వారు వినిపించుకోలేదు. దీంతో ధన్‌ఖడ్ అసహనానికి గుర య్యారు. సభలో ఇలాంటి ప్రవర్తన మనకు చాలా చెడ్డపేరు తెస్తుంది. సభ నడిచే తీరుతో బయట ప్రజలు నిరుత్సాహానికి గురవుతున్నారు. కనీసం సభాపతి సూచనలను కూడా పట్టించుకోవట్లేదు. ఎంతటి బాధాకర పరిస్థితిని సృష్టిస్తున్నాం. నమ్మండి.. మనల్ని చూసి 135 కోట్ల మంది ప్రజలు నవ్వుతున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అది పార్లమెంట్ వెలుపల జరిగింది. దాని గురించి సభలో ఆందోళలు సరికాదు, పక్షాల మధ్య అభిప్రాయబేధాలు ఉండొచ్చు. కానీ రాజ్యసభ పక్ష నేత మాట్లాడు తున్నప్పుడు ప్రతిపక్ష ఎంపీలు ఆటంకం కలిగించడం ప్రతిపక్ష నేత మాట్లాడుతుంటే మరో పక్షం అడ్డుకోవడం, అవన్నీ ఏంటీ? మనమేం పిల్లలం కాదు అని సభ్యులపై మండిపడ్డారు.





# బలమైన గాలులతో విమానంలో ఎగిరిపడ్డ ప్రయాణికులు

## పలువురికి తీవ్ర గాయాలు

**హోనొలులు, డిసెంబరు 20:** విమానాశ్రయంలో దిగడానికి కొద్దిసేపటి ముందు బలమైన గాలులు కుదిపేయడంతో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడిన ఘటన హవాయిలో చోటు చేసుకుంది. ఫీనిక్స్ నుంచి హోనొలులుకు బయల్దేరిన ఈ విమానం హవాయి ఎయిర్‌లైన్స్‌కు చెందినది. దీనిలో 300 మంది ప్రయాణిస్తున్నారు. సీటుబెల్టులు సరిగా ధరించనివారు పైకెగిరి, విమానం పై కప్పును ఢీకొట్టి కింద పడ్డారు. మరికొందరు అటూఇటూ ఊగిపోయి కిటికీలను, ముందున్న సీట్లను ఢీకొట్టారు. సీట్ల నుంచి విడివడి గాలలో ఎగిరినట్లయిందని పలువురు ప్రయాణికులు చెప్పారు. విమానం ఎత్తు రెండుసార్లు అకస్మాత్తుగా తగ్గిపోయిందన్నారు. మొత్తం మీద 36 మంది ప్రయాణికులు గాయాలపాలయ్యారు. 20 మందిని ఆసుపత్రులకు తరలించాల్సి వచ్చింది. కుదుపులకు గురైన విమానం అత్యవసరంగా కిందికి దిగేందుకు అనుమతించారు.

# సిరిల్ రాంఫోసాకే మళ్లీ దక్షిణాఫ్రికా పగ్గాలు



**జొహాన్నెస్‌బర్గ్, డిసెంబరు 20:** నగదు అక్రమ చలామణి ఆరోపణలపై అభిశంసనకు గురికాకుండా తప్పించుకున్న కొద్దిరోజులకే దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా ఆపలక ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన రెండోసారి దేశాధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశాలు పెరిగాయి. రమఫోసా సొంత వ్యవసాయక్షేత్రం ఫాలా ఫాలాలో జూన్‌లో విదేశీ కరెన్సీ కట్టలు దొరకడంపై పార్లమెంటు సంఘం దర్యాప్తు జరిపింది. ఆ డబ్బు తన వ్యవసాయక్షేత్రంలోని అపురూప జంతువులను కొనడానికి ఒక విదేశీయుడు ఇచ్చినదని రమఫోసా వాదించారు. ఆ విదేశీ కొనుగోలుదారుడి ఆచూకీ ఇంతవరకు తెలియలేదు. రమఫోసా దేశాధ్యక్షుడిగా తన రాజ్యాంగ బాధ్యతలను ఉల్లంఘించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటిపై పార్లమెంటు సంఘం దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. రమఫోసా మాత్రం తాను ఏ తప్పు చేయలేదంటున్నారు. ఈ నెల 13న పార్లమెంటులో రమఫోసాపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. నలుగురు సీనియర్ పార్టీ సభ్యులు తమ పార్టీ ఆదేశాల ప్రకారం తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడానికి నిరాకరించడంతో రమఫోసా అభిశంసన నుంచి తప్పించుకున్నారు. అనంతరం పాలక ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో రమఫోసాతో మాజీ ఆరోగ్య మంనరతి జ్వెలి మిఃజే పోటీ పడ్డారు. ఆయన అనుచరులు కొవిడ్ 19 విజృంభణ కాలంలో కోట్లాది రాండ్‌ల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో జ్వెలీ పదవి నుంచి తప్పుకోవలసి వచ్చింది. అయినా పార్టీ అధ్యక్ష ఎన్నికలో ఆయన రమఫోసా కన్నా ముందంజలో ఉన్నట్లు మొదట్లో వార్తలు వచ్చాయి. చివరకు పార్టీ ప్రతినిధులు ఓట్ల కొనుగోలుకు భారీగా డబ్బు చేతులు మారాయని, అదే రమఫోసా గెలుపునకు కారణమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# గుజరాత్‌లో అధికార పార్టీ బిజెపికి స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతు

## గవర్నర్ దేవవ్రత్‌కు మద్దతు లేఖలు



**గాంధీనగర్, డిసెంబరు 20:** గుజరాత్ అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముగ్గురు బిజెపి తిరుగుబాటు నాయకులు స్వతంత్ర ఎమ్మెల్యేలుగా గెలిచారు. అయితే వీరు రాష్ట్రంలోని అధికార బిజెపికి మంగళవారం తమ మద్దతు ప్రకటించారు. కొత్తగా ఏర్పాటైన 15వ లెజిస్లేటివ్ అసెంబ్లీ గాంధీనగర్‌లో మంగళవారం ఉదయం మొదటి సమావేశం ప్రారంభించాడానికి ముందే ఈ ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు.. ధావల్‌సిన్హ్ జలా, ధర్మేంద్రసిన్హ్ వాఘేలా, మావ్‌జీభాయి దేశాయి రాజ్‌భవన్‌లో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌తో భేటీ అయ్యారు. తాము అధికార బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు గరవ్నర్‌కు దేవవ్రత్‌కు అధికార పార్టీకి తమ మద్దతు తెలుపుతున్నట్లు లేఖలు కూడా అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అవలంబిస్తున్న ప్రజానుకూలమైన పనులకు ప్రేరణ పొందామని, అందుకే తాము అధికార బిజెపికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని వారు గవర్నర్‌కు ఇచ్చిన లేఖల్లో పేర్కొన్నారు. ఆ తర్వాత, ఆ ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ స్పీకర్ శంకర్‌చౌదరీని కలిసి అధికార పార్టీకి తమ మద్దతు కొనసాగించాలన్న నిర్ణయాని ్న తెలిపారు. ఈసారి బిజెపి రాష్ట్రంలోని మొత్తం 182 అసెంబ్లీ స్థానాలకు గాను 156 సీట్లు గెలుపొంది అధికారాన్ని కైవసం చేసుకున్నది. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ పార్టీకి 17 సీట్లు దక్కగా, ఆమ్ ఆదీ ్మ పార్టీకి ఐదు, ఇండిపెండెంట్లకు మూడు, సమాజ్‌వాదీ పార్టీకి ఒక సీటు లభించాయి. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలన్న నిర్ణయానికి ముందు ఆ ముగ్గురు జలా, వాఘేలా, దేశాయి బిజెపితోనే ఉండేవారు. వారు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నందుకు వారిని బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇదిలా ఉండగా.. ఆరావలి జిల్లాలోని బయాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జలా, వడోరలోని వాఘోదియా స్థానం నుంచి వాఘేలా, బనస్కంటాలోని ధనేరా సీటు నుంచి దేశాయిలకు బిజెపి టికెట్లు నిరాకరించడంతో వారు ఇండిపెండెట్లుగా పోటీచేసి గెలిచారు. కాగా, రాజ్‌భవన్ వెలుపల ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గాల అభివృద్ధికి అధికార పార్టీకి మద్దతు ఇవ్వాలన్న నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. తాము ఎటువంటి స్వార్థ ప్రయోజనాలను ఆశించకుండా కేవలం తమ తమ నియోజక వర్గాల్లో అభివృద్ధిపనులు సజావుగా అమలయ్యేందుకు తాము అధికారపార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని జలా అన్నారు. అలాగే వాఘేలా కూడా ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తీకరించారు. తాను మొదటి నుంచి బిజెపితోనే ఉన్నానని వాఘేలా అన్నారు.

# కీవ్‌పై 35 డ్రోన్లతో రష్యా దాడి



**కీవ్, డిసెంబర్ 20:** ఉక్రెయిన్‌ను ఎలాగైనా లొంగదీసుకోవాలన్న లక్ష్యంతో ఉన్న రష్యా మరోసారి దాడులను ఉధృతం చేసింది. రాజధాని కీవ్‌ను లక్ష్యంగా చేసుకొని డ్రోన్లతో విరుచుకుపడింది. ఆ నగర మౌలిక వసతులను ధ్వంసం చేయడానికి 35 కామికేజ్ డ్రోన్లను రంగంలోకి దించింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ గ్రిడ్లను నాశనం చేసింది. తాము 30 డ్రోన్లను కూల్చామని ఉక్రెయిన్ దళాలు ప్రకటించాయి. కీవ్‌పై దాడుల్లో ముగ్గురు గాయపడగా, 9 భవనాలు ధ్వంసమైనట్లు అధికారులు తెలిపారు. ఆరు రోజుల్లో కీవ్‌పై మూడోసారి డ్రోన్లతో రష్యా దాడులకు పాల్పడింది. ఈ యుద్ధంలో పొరుగు దేశమైన బెలారస్‌ను తమ తరఫున రంగంలోకి దించేందుకు రష్యా మంతనాలు జరుపుతోంది. అందులో భాగంగా బెలారస్ అధ్యక్షుడు లుకాషెంకోను కలిసేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ మిన్స్క్‌కు చేరుకున్నారు. పుతిన్ ఆ దేశానికి వెళ్లడం మూడున్నరేళ్లలో ఇదే తొలిసారి. కాగా, బెలారస్‌ను యుద్ధంలోకి దించేందుకే పుతిన్ అక్కడికి వెళ్లారన్న వార్తల్ని రష్యా ఖండించింది.

# పౌరహత్యల్లో ప్రమేయమున్న

## ముగ్గురు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, డిసెంబరు 20:** తెల్లవారుజామునే జమ్మూ-కశ్మీర్ తుపాకుల కాల్పులతో దద్దరిల్లిపోయింది. ఇక్కడి సోపియాన్ జిల్లాలో భద్రతా బలగాలను, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులను లష్కరే తోయిబాకు చెందిన స్థానిక ఉగ్రవాదులుగా గుర్తించారు. వీరిలో ఇద్దరికి జమ్మూ-కశ్మీర్‌లో జరిగిన పౌర హత్యల్లో ప్రమేయం ఉందని కశ్మీర్ జోన్ పోలీసులు వెల్లడించారు. లతీఫ్ లోన్ అనే ఉగ్రవాది, కశ్మీరీ పండిట్ పురాణ కృష్ణ భరత్ హత్యలో పాల్గొన్నాడని, ఉమర్ నజీర్‌కు నేపాల్‌కు చెందిన టిల్ బహదూర్ థాపా హత్య కేసుతో సంబంధం ఉందని పోలీసులు ట్విట్టర్ వేదికగా తెలిపారు. మరో ఉగ్రవాదిని గుర్తించాల్సి ఉందన్నారు. సోపియాన్‌లోని ముంజే మార్గ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు జామున భద్రతా బలగాలు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఎన్‌కౌంటర్ అనంతరం, ఘటనా స్థలం నుంచి ఒక ఏకే 47 రైఫిల్, రెండు పిస్తోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కశ్మీర్ ఎడిజిపి వెల్లడించారు.

# 31.92 లక్షల కోట్లకు చేరిన నగదు చెలామణి

## లోక్‌సభలో వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ఈ నెల రెండో తేదీ నాటికి దేశంలో వార్షిక నోట్ల చలామణి 7.98 శాతం పెరిగి రూ.31.92 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నిన్న లోక్‌సభకు తెలిపారు. నగదు చలామణిని వీలైనంత వరకు తగ్గించడం, నల్లధనాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం, భారతీయ రిజర్వు బ్యాంకు డిజిటల్ కరెన్సీని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. డెబిట్ కార్డు లావాదేవీలపై ఎండిఆర్ చార్జీలు విధించకుండా బ్యాంకులను ఆదేశించినట్లు చెప్పారు. అక్టోబరులో 7.01 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం నవంబరు నాటికి 4.67 శాతానికి దిగి వచ్చినట్లు ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు గతేడాది 81,973 మిలియన్ డాలర్లుగా ఉండగా, ఈ యేడాది అవి 84,835 మిలియన్ డాలర్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. అలాగే మనీలాండరింగ్ కేసులకు సంబంధించి క్రిప్టో ఏజెన్సీలకు చెందిన రూ.907 కోట్ల ఆస్తులను ఇడి అటాచ్ చేసిందని, దీంతో సంబంధం ఉన్న ముగ్గురు అరెస్ట్ అయ్యారని తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 65.85 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 66.74 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు

**జెనీవా, డిసెంబరు 20:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో అందులోనూ వైరస్ సక్రమంగా అందని దేశాల్లో ఈకేసులు మరింతగాపెరుగుతుండటం ఆందోళన పెంచుతోంది. ప్రపంచదేశాల్లో మంగళవారం నాటికి మొత్తం 65.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.74 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 63.21కోట్లవరకూ రికవరీలు నమోదుకాగా మరో 1.97 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.16 కోట్లమందికి కరోనాసోకి 19.73 లక్షలమంది చనిపోయారు. మరో 7771 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.06 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.06 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.73 లక్షలమంది చనిపోయారు. మరో 9150 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 11.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.39 కోట్లకుపైగా కరోనా కేసులునోదుకాగా 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9856 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 99.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.62 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.39 లక్షలమంది ఇప్పటికే చనిపోయారు. మరో 10,207 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.04 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,289 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,356 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.34 కోట్లకుపైగ ఆకరోనా కేసులునమోదుకాగా 22,968 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,54,890 మంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికడుతున్నాం



హాయత్‌నగర్‌లో నకిలీ మద్యం సీసాలను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
## రూ. 2.50 కోట్ల విలువైన నకిలీ మద్యం పట్టివేత
## ఒడిశాలో తయారీ.. తెలంగాణలో విక్రయాలు

**హైదారాబాద్ (హాయత్‌నగర్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉండడం వల్లే తెలంగాణలో నకిలీ మద్యాన్ని అరికట్టగలుగుతున్నామని తెలంగాణ ఎక్సైజ్ శాఖామాత్యులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హాయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు దాడిచేసి పట్టుకున్న 2.50 కోట్ల రూపాయల నకిలీ మద్యానికి సంబంధించిన వివరాలను ఆయన మంగళవారం హాయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరులకు వివరించారు. ఈ వ్యవహారంలో మొత్తం 10 మంది నిందితులను గుర్తించినట్లు తెలిపారు. ఈ నెల 16న కల్తీ మద్యంపై ముందస్తుగా సమాచారం వచ్చిందని, ఒక బెల్టు షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని తీగలాగగా పూర్తి డొంక కదిలిందన్నారు. హాయత్‌నగర్‌తో పాటు అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్ మండలాల పరిధిలో నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని గుర్తించినట్లు తెలిపారు. ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాలతో పూర్తి విచారణ జరిపి డంప్‌ను స్వాధీనం చేసుకున్నారని మంత్రి వివరించారు. తెలంగాణ నుంచి ఖాళీసీసాలు, లేబుల్లు, అట్టపెట్టెలు తీసుకువెళ్లి ఒరిస్సా రాష్ట్రం కటక్ జిల్లా అబయ్‌పూర్ అటవీ ప్రాంతంలో నకిలీ మద్యం తయారు చేస్తున్నారని తెలిపారు. సదరు మద్యంలో అల్కాహాల్ శాతం కూడా రెగ్యులర్ మద్యంలో ఉండేలాగానే ఉందని, లేబుల్లు, బార్‌కోడ్ కూడా ఒకేలా ఉందన్నారు. నిందితులు అక్కడినుంచి మద్యాన్ని తీసుకువచ్చి స్థానికంగా ఉన్న బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏదేమైనా ఎక్సైజ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పెద్దఎత్తున మద్యాన్ని పట్టుకున్నారని వారిని అభినందించారు. ఉమ్మడి రాష్ట్రంలో నకిలీ మద్యం విక్రయాలు ఎక్కువగా జరిగేయని, తెలంగాణ ఏర్పాటు తరువాత నకిలీ మద్యం, గంజాయి, మారక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపినట్లు మంత్రి పేర్కొన్నారు. అప్పట్లో నకిలీ మద్యం రెవెన్యూ ప్రైవేటు సంస్థలకు వెళ్లిందన్నారు. నకిలీ మద్యం తయారీదారులు, సరఫరా దారులను ఎవరినీ వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ వ్యవహారంలో ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని, ఫోన్లు చేసినా రికార్డు చేయాలని రాజకీయ నాయకుల ప్రమేయమున్నా తప్పించుకోలేరన్నారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూను నష్ట పరుచడానికే ఇలాంటి యత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలను కూడా అప్రమత్తం చేశామన్నారు. అనంతరం బెల్టు షాపులపై అడిగిన ప్రశ్నకు మంత్రి సరైన సమాధానం ఇవ్వలేదు. రాష్ట్రంలో మద్యపాన నిషేదం లేదని... దేశవ్యాప్తంగా నిషేదం విదిస్తే ముందుగా తెలంగాణలోనే ప్రారంభిస్తామని బెల్టుషాపులపై ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు. మునుగోడు ఎన్నికల్లో ఇదే మద్యం సరఫరా జరిగిందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ అన్ని వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. ఆగస్టు నుంచి ఇప్పటి వరకు విక్రయాలపై వివరాలు సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిలీ మద్యం, గంజాయి సరఫరా వంటి వాటిపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిందితుల నుంచి ఒకకారు, నకిలీ లేబుళ్లు, ఆర్ఓ యంత్రాలు, 20 వేల లీటర్ల రెక్టిఫైడ్ స్పిరిట్, 1500 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు డేవిడ్, హనుమంతరావు, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రావు, కల్పన, సత్యనారాయణ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.



# పాఠ్యాంశంగా విద్యుత్ పరిరక్షణ

### విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** విద్యుత్ పరిరక్షణను పాఠ్యాంశంగా చేర్చే దిశగా చర్యలు తీసుకుంటామని ఆ శాఖ మంత్రి జి జగదీష్‌రెడ్డి తెలిపారు. దీనిపై పాఠశాల విద్యా శాఖకు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ పరిరక్షణకు కృషి చేసిన సంస్థలకు మంగళవారం హైదరాబాద్‌లో రెడ్కో ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని 15 విభాగాలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో తీవ్ర కాలుష్యం అవుతోందన్నారు. ఇందుకు పునరుత్పాదక ఇంధనాన్ని వినియోగించాలని సూచించారు. విద్యుత్ అవసరం ఎంత ఉందో అదే సందర్భంగా దుబారాను కూడా అరికట్టాలన్నారు. ఉద్యమంలా కృషి చేస్తేనే తప్ప కాలుష్యాన్ని నిలువరింప లేమని స్పష్టం చేశారు. హరిత హారంతో కాలుష్యం తగ్గిందన్నారు. రెడ్కో ఛైర్మన్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక పచ్చదనం ఉన్న నగరంగా హైదరాబాద్ గుర్తింపు ఉందన్నారు. వ్యాపార భవనాల్లో ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్‌ను అమలు చేస్తున్నట్లు చెప్పారు. తక్కువ విద్యుత్ వినియోగం అయ్యే ఆధునిక పద్ధతులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న 603 భవనాల ద్వారా 370.59 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదాఅవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెన్కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు, ఎస్పీడీసీఎల్ సిఎండి రఘుమారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు లేవు

### ఇది మా కుటుంబ వ్యవహారం: మంత్రి మల్లారెడ్డి

**హైదారాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లాలోని బిఆర్ఎస్‌కు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు తనపై చేసిన వాఖ్యలను తాను పరిగణనలోకి తీసుకోకూడదని, బిఆర్ఎస్ పార్టీ తమ కుటుంబసమస్య అని కార్మిక మంత్రి సి.హెచ్. మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం బోయిన్ పల్లిలోని మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల ఎంపికలో తాను ఏకపక్షంగా వ్యవహరిస్తున్నానని మేడ్చల్ జిల్లాలోని ఐదుగురు ఎమ్మెల్యేలు ఆరోపణలు చేసినప్పటికీ ఇది మా పార్టీలో కుటుంబ అంతర్గత వ్యవహారమన్నారు. ఈ వ్యవహారాన్ని మీడియా రాద్ధాంతం చేయకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరు ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడంలో సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌లదే సర్వాధికారమన్నారు. తాను గాంధేయవాదినని, తాను ఎవరితో గొడవ పెట్టుకోనన్నారు. పార్టీలో అంతర్గత వ్యవహారాలు ఏమైనా ఉంటే పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందన్నారు.

# పేద విద్యార్థుల చదువుకు సంపూర్ణ సహాయం

- భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ టౌన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** పేదవిద్యార్థుల ఉన్నత చదువులకు సంపూర్ణ సహకారం అందిస్తూ తాను ఎల్లవేళలా అండగా ఉంటూ వారికి ఆర్థిక సహాయం అందిస్తానని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా పట్టనంలోని ఎన్‌జి కళాశాలకు రూ. 10 లక్షలు, ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ. 15 లక్షలు, ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు రూ, 10 లక్షల చెక్కులను ఫర్నిచర్ కోసం రూ. 35 లక్షల చెక్కులను అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ ఇంటర్ ప్రధమ సంవత్సరంలో రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించిన తేజస్విని అనే విద్యార్థినికి రూ. 25 వేలు, ఎంబిబిఎస్ సీటు సాధించిన మాన్యంచెల్కకు చెందిన అలివేలుకు రూ. 75 వేలు అందజేశారు. ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, లైబ్రేరియన్ సుంకరి రాజారాం, దుర్గాప్రసాద్, మునావర్ అమీనా, నిరంజన్‌రెడ్డి, గోనారెడ్డి, వంగూరి లక్ష్మయ్య, దైద రవీందర్, గుమ్మల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



## నారాయణ స్కూళ్ల ఆధ్వర్యంలో
# క్రీడా పోటీలు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి జోన్ పరిధిలోని నారాయణ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్-2022 కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకున్నా అత్యుత్తమ ప్రతిభతో శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం తొణికి సలాడుతోందన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తితోపాటు ప్రతిభను పెంపొందించే ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్న నారాయణ స్కూల్స్ యాజమాన్యాన్ని అభినందించారు. క్రీడల్లో పాల్గొని సత్తాచాటిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించటంలో నారాయణ స్కూల్స్ ఎప్పుడూ ముందు ఉంటుందని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీజీఎం గోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమం అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** కాంగ్రెస్ నేతలు క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ఈ విష యాన్ని ఇటీవల జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి స్పష్టంగా ప్రకటించారని తెలిపారు. టిపిసిసి చీఫ్ ఆదేశాలను నాయకులు, కేడర్ తప్పకుండా పాటించాలన్నారు. సామాజిక మాద్యమాలలో పార్టీకి, నాయకులకు, వ్యతిరేకంగా ఎవరూ పోస్టులు పెట్టినా చట్టపరమైన, పార్టీపరమైన చర్యలు ఉంటా యన్నారు.

**ప్రజాసమస్యలపై తీవ్రస్థాయిలో పోరాటం చేస్తాం**

కాంగ్రెస్ పార్టీ త్వరలో ప్రజా సమస్యలపై పోరాటం చేయబోతున్నామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ అంశంలో అధిష్ఠానం స్పందించి జాతీయ నాయకులు ద్విగ్విజయ్ సింగ్‌కు బాద్యత అప్పగించడం స్వాగతిస్తున్నా మన్నారు. జాతీయ నాయకత్వం తెలంగాణ పార్టీ అంశంపై దృష్టి సారించిందని పేర్కొనా న్రు. వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ సీనియర్ నాయకులను కలిసి మాట్లాడినట్లు తెలిపారు. అందరూ నాయకులు సానుకూలంగా మాట్లాడటం జరిగిందన్నారు. కలిసి కట్టుగా ఉంటే పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యలపై పోరాడేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# బాలుడిపై షాపు యజమాని అమానుషం

### అతడిని కఠినంగా శిక్షించాలి: కూనంనేని

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** బాలుడిపై అమానుషంగా ప్రవర్తించిన షాపు యజమానిని కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. నాంపల్లిలో కూల్‌డ్రింక్ బాటిల్ చోరి చేశాడనే నెపంతో బాలుడిపట్ల షాపు యజమాని ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండించారు. చిన్న పిల్లలపై ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే శిక్షాస్మృతిని మార్చాలని కోరారు. ఒకవేళ బాలుడు దొంగతనం చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని.. అలాకాకుండా బాలుడు మర్మాంగాలపై కారంచల్లి చిత్రహింసలకు గురిచేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. చిన్న పిల్లలు, మహిళలపై లైగింక వేధింపులకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పాల్పడకుండా ఉండే విధంగా శిక్షలు వేయాలన్నారు. ఈ ఘటనను సుమోటుగా తీసుకొని నిందితుడిని శిక్షించాలని కూనంనేని డిమాండ్ చేశారు.

# దేశవ్యాప్తంగా డిసెంబరు 15 వరకు 220 కోట్ల కొవిడ్ డోసులు వేశాం

- రాజ్యసభలో ఎంపి లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర సహాయమంత్రి ప్రవీణ్‌పవార్ జవాబు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** దేశంలో వ్యాక్సిన్ మైత్రి ప్రోగ్రాం కింద డిసెంబరు 15 వరకు 219 కోట్ల 98 లక్షల కోట్ల డోసులు దేశ వ్యాప్తంగా వేసినట్లు వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయమంత్రి భారతి ప్రవీణ్‌ పవార్ సమాధానం చేశారు. కోవిడ్ నాసిక వ్యాక్సిన్‌పై రాజ్యసభలో బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. సెప్టెంబరు 5న ముక్కు ద్వారా ఇచ్చే వ్యాక్సిన్ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్ట్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అనుమతి ఇచ్చిందన్నారు. రెండు డోసులు 28 రోజులు వ్యవధిలో ఇవ్వడానికి, నాలుగు చుక్కలు 0.25 మి.లీ, ఒక్కో డోసు 0.5 మిలీ ఇచ్చేలా అనుమతి ఉందన్నారు. వ్యాక్సిన్ మైత్రి ప్రోగ్రాం కింద డిసెంబరు 15 నాటికి 219.98 కోట్ల డోసులు దేశ వ్యాప్తంగా వేసినట్లు తెలిపారు.

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి
# చేదు అనుభవం!

### అడ్డుకున్న ఎమ్మెల్యే వర్గీయులు : సొంత పార్టీ నేతల బాహాబాహీ

**హైదరాబాద్ (ఉప్పల్), డిసెంబరు 20, ప్రభాతవార్త :** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి మంగళవారం చేదు అనుభవం ఎదురైంది. ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్‌లో పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన నగర మేయర్‌ను స్వంత పార్టీ నేతలే అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్‌లో రూ.2 కోట్ల జిహెచ్ఎంసి నిధులతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు పనులను శంకుస్థాపన చేసేందుకు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, జోనల్ కమిషనర్ పంకజ, డిసి అరుణకుమారి, ఇంజనీర్ నాగేందర్, ఇతర అధికారులతో కలిసి చిలుకానగర్‌కు మంగళవారం ఉదయం వచ్చారు. ఇదే క్రమంలో పనులు ప్రారంభించేందుకు మేయర్ రాగానే ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి వర్గీయులు చిలుకానగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు,కొంపల్లి రవీందర్, కొంపల్లి రాజ్‌కుమార్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి



చిలుకానగర్‌లో శంకుస్థాపనలకు వచ్చిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే వర్గీయులు

తదితరులు మేయర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాగ్వివాదం చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే లేకుండా మీరు అభివృద్ధి పనులకు ఎలా శంకుస్థాపన చేస్తారని నిలదీశారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే ఉండాలని, ఆయన లేని సమయంలో సమాచారం ఇవ్వకుండా మీరెలా శంకుస్థాపన చేస్తారని ప్రశ్నించారు. దీంతో కొద్దిసేపు బిఆర్ఎస్ పార్టీ నేతలు, మేయర్‌కు మధ్య వాగ్వివాదం జరిగింది. దీనిపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ గత శనివారమే అభివృద్ధి పనులు ప్రారంభించాల్సి ఉందని, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం శంకుస్థాపన చేయాలని నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. జోనల్ కమిషనర్ పంకజ ఆహ్వానం మేరకే తాను వచ్చానని, తనతోపాటు ఎమ్మెల్యేకు కూడా వారే సమాచారం అందించారని తెలిపారు. కొద్దిసేపు స్వంత పార్టీ నేతలకు సర్దిచెప్పలేక ఆమె అసహనం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు అడ్డుకోవడం తగదని, ఎమ్మెల్యే ఇచ్చిన టైమ్‌కే తాను వచ్చానని తెలిపారు. దీంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొనడంతో ఆమె పనులు ప్రారంభించకుండా వెళ్లిపోయారు. తిరిగి కొద్దిసేపటి తర్వాత తిరిగి జోనల్ కమిషనర్ పంకజ, డిసి అరుణకుమారి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌లతో కలిసి పనులు ప్రారంభించారు. ఇదిలా ఉండగా మంత్రి మల్లారెడ్డి వ్యవహారశైలిని నిరసిస్తూ ఎమ్మెల్యే మైనంపల్లి సోమవారం పలువురు ఎమ్మెల్యేలతో సమావేశమైన 24 గంటలలోనే ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి వర్గీయులు మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నిలదీయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

**మేయర్‌ను అడ్డుకున్న ఎమ్మెల్యే వర్గీయులు**

చిలుకానగర్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు వచ్చిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకోవడం స్థానికంగా తీవ్ర చర్చినీయాశంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి ముందుగానే సమాచారం అందించామని ఉప్పల్ సర్కిల్ డిసి అరుణకుమారి పేర్కొంటుండగా, తమకు సమాచారం లేదని ఎమ్మెల్యే వర్గీయులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే లేకుండా అభివృద్ధి పనులు ఎలా ప్రారంభిస్తారంటూ బిఆర్ఎస్ నేతలు మేయర్‌ను అడ్డుకున్నారు. మేయర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆమె వారిపై ఫైర్ అయ్యారు. గత శనివారం పనులు ప్రారంభించేందుకు నిర్ణయించామని, ఎమ్మెల్యే ఆదేశాల మేరకే మంగళవారం పనులు శంకుస్థాపన చేపట్టినట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ ఆహ్వానం మేరకు తాను వచ్చానని, ఎమ్మెల్యే రాకపోతే నేను ఏమి చేయాలంటే తిరిగి సమాదానం చెప్పారు. ఎవరికి ఆహ్వానించాలనే విషయాన్ని అధికారులు చూసుకుంటారని మేయర్ పేర్కొన్నారు.

# బొగ్గు కోసం సింగరేణితో డివిసి ఒప్పందం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** బొగ్గు కొనుగోలు నిమిత్తం జార్ఖండ్‌కు చెందిన దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డివిసి) సింగరేణితో ఒప్పందం చేసుకుంది. ఈమేరకు మంగళవారం దీనికి సంబంధించి ఆయా సంస్థల ప్రతినిధుల మధ్య అవగాహనా ఒప్పదం కుదిరింది. దీని ప్రకారం ఏడాదికి 43 లక్షల టన్నుల బొగ్గును ఒడిసాలోని సింగరేణికి చెందిన నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఈ బొగ్గును సరఫరా చేయనుంది. కాగా ఇప్పటికే నైనీ బ్లాక్ నుండి బొగ్గు కొనుగోలుకు తమిళనాడు జెన్‌కో పాటు, వివిధ రాష్ట్రాల్లోని థర్మల్ ప్లాంట్లు ఆసక్తి కనపరుస్తున్నట్లు సింగరేణి అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో త్వరలో మరో రెండు కంపెనీలతో అవగాహన ఒప్పందం చేసుకోనున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ పాలనలో అవినీతి

> లోపించిన పారదర్శకత, జవాబుదారీతనం
> సుపరిపాలన వారోత్సవాల్లో గుడ్‌గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ పాలనలో విపరీతమైన అవినీతి జరుగుతోందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి ఆరోపించారు. అలాగే ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని వ్యాఖ్యానించారు. సుపరిపాలన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఫ్యాప్సీ హాలులో మంగళవారం జరిగిన వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలు తెలియడం లేదని, ముఖ్యమైన జిఓలను వెబ్‌సైట్‌లో ఉంచడం లేదని విమర్శించారు. అంతేకాకుండా పాలనకు అవసరమైన అధికారులు ఉన్నా వారిని పక్కనపెట్టి ముఖ్యమైన శాఖలను ఒకరిద్దరు అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించి నడిపిస్తోందని, ఇందువల్ల పాలన కుంటుపడుతుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఇప్పటి వరకూ ఆర్థిక సంఘం నివేదికలను తొక్కిపెట్టారన్నారు. దీంతో గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలకు నిధుల కొరత ఏర్పడిందని చెప్పారు. విజిలెన్స్ కమిషన్ నివేదికలు బుట్టదాఖలా చేయబడ్డాయని పేర్కొన్నారు. సుపరిపాలనపై తీర్మానాలు తదుపరి ఈ వర్క్‌షాప్‌లో సుపరిపాలనపై జరిగిన చర్చలో పలు తీర్మానాలు చేశారు. రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు గ్రామాలకు తగిన నిధులను ఒక హక్కుగా విడుదల చేయాలని, ఏసిబి, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటి సంస్థలను బలోపేతం చేయాలని, పాలనలో అవినీతిని ఉపేక్షించరాదని, సంక్షేమ పథకాల పేరుతో అంతగా అవసరం లేని ఉచితాలను తగ్గించాలని, ఒక అధికారికి ఒకే పోస్టు ఉండాలని, అనివార్య కారణాలతో అదనపు బాధ్యత అప్పగిస్తే అది ఒక నెల లోపుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించింది.

# సినీ ఫక్కీలో యువతి కిడ్నాప్

### గుడిలో ప్రేమపెళ్లి చేసుకున్న యువకుడు!

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో మంగళ వారం తెల్లవారు జామున కట్కూరి జాన్(27) అనే యువకుడు ఇదే గ్రామానికి చెందిన గోలి శాలిని అనే యువతిని సినీఫక్కీలో కిడ్నాప్ చేశాడు. ఆ యువతి హనుమాన్ ఆలయంలో పూజలు చేసేందుకు రాగా కాపుకాసి కిడ్నాప్ చేశాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా కిడ్నాప్‌ను గుర్తించిన పోలీసులు యువ కుడిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్‌ఐ రమేష్ తెలిపారు. గతంలోనూ జాన్ ఓ యువతిని కిడ్నాప్ చేసి పెళ్లి చేసుకోగా మైనర్ కావడంతో ఫోక్సో కేసు నమోదు అయింది. యువతి కిడ్నాప్ అయిన వార్త రాష్ట్ర వ్యాప్తంగా దావానంలో వ్యాపించడంతో మంత్రి కేటిఆర్ సీరియస్‌గా స్పం దించారు. కిడ్నాప్ నిందితుల్ని సాయంత్రంలోపు పట్టుకోవాలని ఎస్పీని ఆదేశించారు. ఉదయం కిడ్నాప్ అయిన యువతిని ఆ యువకుడు సాయంత్రం వివాహం చేసుకున్నాడు. ఆలయంలో పెళ్లి చేసుకుని ఫోటోలను విడుదల చేయడంతో కిడ్నాప్ కథ సుఖాంతమైంది.



యువతిని ఆలయంలో వివాహం చేసుకున్న జాన్

# లంచం ఇవ్వొద్దన్న ఆలోచనను ప్రజల్లో తేవాలి

- ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌లు పెట్టాలి
- సిబిఐ మాజీ జెడి వి.వి లక్ష్మీనారాయణ



**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** లంచం ఇవ్వద్దన్న ఆలోచనన్ను ప్రజల్లో తీసుకురావాలని ప్రతి ప్రభుత్వ ఆఫీసుల్లో హెల్ప్‌డెస్క్‌లు పెట్టాలని సిబిఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీణారాయణ అన్నారు. ఈమేరకు యూత్‌ఫర్ యాంటీ కర్షనన్ 45 రోజులపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారుల అవినీతి, నాయుకుల పనితీరుపై సర్వే నిర్వహించగా ఆసర్వేరిపోర్టును మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములుతో కలిసి మంగళవారం విడుదల చేశారు. ఈసందర్భంగా లక్ష్మీణారాయణ మాట్లాడుతూ అవినీతి క్యాన్సర్ కన్నా ప్రమాదమైందని దాన్ని నిరోధించకుంటే అభివృద్ధి జరగదన్నారు. ప్రపంచంలోని ఏదేశంలోనైనా అభివృద్ధి చెందడానికి కారణం అక్కడ అవినీతి తక్కువగా ఉండటమేనన్నారు. మనదేశంలో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడానికి, ప్రభుత్వ ఆసుపత్రికి వెల్లడానికి ఇష్టపడరు కానీ ..ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎంతోపోటీ పడరాని అందుకు కారణం ప్రభుత్వం ఉద్యోగం అంటే సెక్యూరిటీ ఉంటుంది..డబ్బు బాగా సంపాదించుకోచ్చు అని అనుకుంటారన్నారు. వాటి వల్ల ప్రజలు నష్టపోతారన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, పోలీస్, మున్సిపాలిటీ శాఖల్లో అవినీతి జరుగుతున్నట్లు సర్వే రిపోర్టులు తెలుపుతున్నాయని పబ్లిక్ ఎక్కువగా పనికోసం వెళ్లే ఆఫీసుల్లోనే ఇది ఎక్కువగా జరుగుతున్నట్లు తెలస్తుందన్నారు. దీన్ని నిరోదించేందుకు యూత్‌ఫర్ యాంటీ పరప్షన్ మరింతగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో యూత్‌ఫర్ యాంటీ కర్షషన్ ఫౌండర్ పల్నాటి రాజేంద్ర, మీడియా ఇంచార్జ్ జయరాం, సభ్యులు కానుగంటి రాజు, కొమటి రమేష్‌బాబు, మణిదీప్, వరికుప్పల గంగాధర్, కొన్నే దేవేందర్, బత్తిని రాజేష్,ఇందిరా ప్రియదర్శిని, కవితారెడ్డి, మారియా ఆంతోని, సత్తార్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ గేమ్ కింగ్ 567 క్యాసినో ఆడి రూ.92 లక్షలు పోగొట్టుకున్న డిగ్రీ విద్యార్థి!

**షాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమ్ కింగ్ 567 క్యాసినో ఆడి ఓ డిగ్రీ విద్యార్థి రూ.92లక్షలు పోగొట్టుకున్నాడు. విద్యార్థి అమాయకత్వానికి సైబర్ కేటుగాళ్లకు పంట పండింది. వివరాల్లోకి వెళ్లితే రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన చన్‌వెల్లి శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మిలకు ఇద్దరు సంతానం. వీరిది వ్యవసాయధారా కుటుంబం. పెద్ద కుమారుడు శ్రీపాల్‌రెడ్డి బిటెక్, చిన్న కుమారుడు హార్షవర్ధన్‌రెడ్డి నగరంలోని ఓ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. వీరికి వంశపారపర్యంగా సీతారాంపూర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయానికి చెందిన 9ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిని సాగుచేసుకుంటూ శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మిలు జీవనం కొనసాగిస్తున్నారు. తల్లిదండ్రులు గ్రామంలోనే ఉంటూ తమ పిల్లలను ఉన్నత చదవులు కోసం హైదరాబాద్‌కు పంపారు. గత సంవత్సరం సీతారాంపూర్ గ్రామానికి చెందిన దేవాలయ భూములను తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్‌ఐఐసీ) వారు ఎకరానికి రూ.10లక్షల50వేల చొప్పున రైతులకు ఇచ్చి గ్రామంలోని భూమిని పలు కంపెనీల కోసం సేకరించడం జరిగింది. సేకరించిన సమయంలో నష్టపరిహారం కింద శ్రీనివాస్‌రెడ్డికి చెందిన బ్యాంక్ ఖాతాలో రూ.42లక్షల50వేలు, విజయలక్ష్మి ఖాతాలో రూ.42లక్షల50వేలు అధికారులు జమా చేయడం జరిగింది. అయితే శంషాబాద్ మండలం మల్లాపూర్ గ్రామంలో అర ఎకరం భూమిని రూ.70లక్షలకు ధర ఏర్పాటు చేసుకుని రూ.20లక్షలు అడ్వాన్స్ ఇచ్చారు. మల్లాపూర్‌లో కొనుగోలు చేసిన భూమికి డబ్బులు కట్టాలని చెప్పి తండ్రి ఖాతా నుంచి హార్షవర్ధన్‌రెడ్డి ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడు. ఇదే విషయం వాళ్ల అమ్మ విజయలక్ష్మికి చెప్పడంతో ఆమె ఖాతాలో ఉన్న రూ.42లక్షల50వేలను విత్‌డ్రా చేసి ఇంట్లో ఉంచింది. కుమారుడు ఇంట్లో ఉన్న డబ్బులను తల్లికి తెలియకుండా తన అకౌంట్‌లో పలుమార్లు డిపాజిట్ చేసుకున్నాడు. గ్రామంలో తెలిసిన వ్యక్తి దగ్గర రూ.10లక్షలు అప్పు చేసి తన ఖాతాలో జమ చేసుకున్నాడు. కొనుగోలు చేసిన భూమికి మిగిత రూ.50లక్షలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుందామని తల్లిదండ్రులు కుమారుని అడుగగా అసలు విషయం బయటపడింది. గత వారం రోజులుగా ఆన్‌లైన్ గేమ్ కింగ్ 567 క్యాసినో ఆడి రూ.92లక్షలు పోగొట్టుకున్నాడు. చిన్ననాటి నుండి సాగుచేస్తున్న వ్యవసాయ భూమి పోయి జీవనాధారం కూడా పోయింది. తన ఖాతాలో రూ.92లక్షలు పోయిన విషయం గమనించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు సైబర్ నేరస్థులను పట్టుకుని తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# మంత్రులు వర్సెస్ ఎమ్మెల్యేలు

### బిఆర్ఎస్‌కు తలనొప్పిగా మారిన అంతర్గత పోరు
### నామినేటెడ్ పదవులు, పోస్టింగ్‌లలో సిఫార్సులే కారణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 20:** తెలంగాణ అధికార పార్టీ బిఆర్ఎస్ నేతల మధ్య అంతర్గత పోరు అసంతృప్తులు బహిర్గమవుతున్నాయి. నామినేటెడ్ పదవులు, నిధుల కేటాయింపు, పోలీస్ పోస్టింగ్‌లు, ప్రోటోకాల్ వంటి అంశాలు మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య విభేదాలకు ఆజ్యం పోస్తున్నాయి. తాజాగా మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు ఆ జిల్లా మంత్రి మల్లారెడ్డిపై తిరుగుబాటు చేయడమే దీనికి నిదర్శనం. కారణాలేవైనా పార్టీ అధికారంలోకి వచ్చాక ఇలా ఎమ్మెల్యేలు సామూహింగా ఓ మంత్రిపై అసమ్మతిని వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. జాతీయ పార్టీగా బిఆర్ఎస్ అవతరించిన కొద్ది రోజుకే ఈ పరిణామం చోటు చేసుకోవడం అధిష్ఠానం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇలాంటి పరిస్థితి ఆ ఒక్క జిల్లాకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంత్రులకు, ఎమ్మెల్యేల్యకు మధ్య పార్టీ ఆశించిన స్థాయిలో సఖ్యత లేదు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కొన్ని చోట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న ఉదంతాలు ఉన్నాయి. నామినేటెడ్ పదవులపై అధిష్ఠానం నిర్ణయాలు తీసుకుంటోంది. కొన్ని సందర్భాల్లో మాత్రం మంత్రులు సిఫార్సు చేసిన వారికి ప్రాధాన్యం ఇస్తోంది. అధిష్ఠానంతో సన్నిహితంగా ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఈ పదవులను సన్నిహితులకు ఇప్పించుకుంటున్నారు. ఈ విషయంలోనే కొందరు అసంతృప్తితో ఉన్నారు. మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మంత్రి మల్లారెడ్డి తన అనుచరునికి ఇప్పించుకోవడమే తాజా వివాదానికి కారణంగా తెలుస్తోంది. పలు సందర్భాల్లో ప్రోటోకాల్ పరమైన సమస్యలూ నేతల మధ్య పొరపొచ్చాలకు కారణమవుతున్నాయి. సెప్టెంబర్‌లో పాలేరు రిజర్వాయర్ వద్ద చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఫ్లెక్సీల వ్యవహారం స్థానిక నాయకుల మధ్య కలహాలను బయటపెట్టింది. ఖమ్మం జిల్లాలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని అధిష్ఠానం ఓ ఎమ్మెల్యే సన్నిహితునికి ఇవ్వగా, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఇతర నేతలు అసంతృప్తితో ఆయన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరు కాలేదు. మహబూబాబాద్ జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్ మధ్య తరచూ భేదాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంత్రిని ఖాతరు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు మంత్రి సబితా ఇంద్రారెడ్డికి దూరంగా ఉంటున్నారు. కరీంనగర్‌లో మంత్రి గంగుల కమాకర్‌కు, మాజీ మేయర్ రవీందర్‌సింగ్‌కు మధ్య విభేదాలు ఉన్నాయి. ఇలా పలు జిల్లాల్లో ఎమ్మెల్యేల మధ్య పొసగడం లేదు. పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్యేలకు మధ్య గొడవలు జరుగుతున్నాయి.

**తాము చెప్పినట్టు వినకపోతే..**

పోలీసు అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చే విషయంలో ప్రభుత్వం నేతల సిఫార్సులను పరిగణలోకి తీసుకుంటోంది. అయితే పోలీస్ కమిషనర్లు, ఎస్పీల విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం రావడం లేదు. ఏదేని సందర్భాల్లో అధికారులు ఎమ్మెల్యేల అభ్యర్థనలు లెక్కలోకి తీసుకోని పక్షంలో మంత్రులతో విభేదాలొస్తున్నాయి. డిఎస్పీల నియామకాల్లో కూడా ఇదే జరుగుతోంది. ముఖ్యంగా రెండు నియోజకవర్గాల పరిధిలోని స్టేషన్లకు సిఐలను నియమించే విషయంలో ప్రజాప్రతినిధులు వేర్వేరు సిఫార్సులు చేస్తుండటంతో వారిని ఏకతాటిపైకి తేవడం మంత్రులకు తలనొప్పిగా మారుతోంది. ఒకరికి అనుకూలమైన నిర్ణయం తీసుకున్న పక్షంలో మరొకరు దూరమవడం వంటివి జరుగుతున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య అంతర్గత విభేదాలపై పార్టీ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తూ పరిస్థితులను చక్కదిద్దేందుకు యత్నిస్తున్నారు. మంత్రి మండలి సమావేశాలతో పాటు ఇతర ప్రత్యేక సమావేశాల సందర్భంగా ఈ విషయాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. అందరినీ కలుపుకుని వెళ్లాలని, పెద్దన్న పాత్ర పోషించాలని మంత్రులకు నిర్దేశిస్తున్నారు. ఇరు వర్గాలను పిలిచి ఎప్పటికప్పుడూ మాట్లాడుతూ వస్తున్నారు. ఖమ్మం జిల్లా నేతలతో కెటిఆర్ రెండు దఫాలు సమావేశమై విభేదాలను నివారించే యత్నం చేశారు. అయినా కొన్ని ప్రాంతాల్లో అవి సమసిపోకపోవడం అధిష్టానాన్ని కలవరపాటుకు గురి చేస్తోంది.

**ఎమ్మెల్యేల సమావేశంపై అధిష్ఠానం ఆరా**

మైనంపల్లి హనుమంతరావు ఇంట్లో మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు నిర్వహించిన సమావేశంపై అధిష్ఠానం ఆరా తీసింది. సమావేశంలో చర్చించిన అంశాలు, వారు మీడియాతో మాట్లాడుతూ చేసిన విమర్శలను విశ్లేషించింది. వాస్తవంగా మైనంపల్లి ఇంట్లో విందుకే వారంతా హాజరయ్యారని, తర్వాత మల్కాజిగిరి ఎంపీ స్థానిక బిఆర్ఎస్ అభ్యర్థిత్వం కోసం మద్దతు సమీకరించే క్రమంలో మైనంపల్లి సమావేశం నిర్వహించారని అధిష్ఠానం తెలుసుకుంది. ఈ భేటీకి మంత్రి మల్లారెడ్డిపై అసమ్మతి కూడా కారణమనే అంచనాకు వచ్చింది. ఈ పరిణామాలపై చర్చించేందుకు త్వరలోనే మంత్రి ఎమ్మెల్యేలకు అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# మే 9 నుంచి ఎంసెట్ పరీక్షలు!

### ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చిలో నోటిఫికేషన్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్(సెట్స్)లను మే నెలలోనే పూర్తి చేయడానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి కసరత్తు చేస్తోంది. కామన్ ఎంట్రన్స్‌ల్లో ప్రధానమైన ఎంసెట్‌ను మే 9 నుంచి 13 వరకు నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. అలాగే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2023 పరీక్షను రెండు విడతల్లో నిర్వహించాలని.. మొదటి విడత జనవరిలో.. రెండో విడతను ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఇప్పటికే తేదిలను ప్రకటించింది. జేఈఈ మెయిన్-2023 రెండో విడత పరీక్షలు ఏప్రిల్ 24 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మార్చిలో ఇంటర్ పరీక్షలు పూర్తి కావడం.. ఏప్రిల్ 30తో జేఈఈ మెయిన్ పరీక్షలు ముగియనుండటంతోపాటు ఎంబీబీఎస్, బీడీఎస్‌లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2023ను మే 7న నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మే 9 నుంచి 13 వరకు రాష్ట్రంలో ఎంసెట్ పరీక్షను నిర్వహించడానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్, ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, పీజీలాసెట్, ఈసెట్, పీజీఈసెట్‌లను అన్నింటిని కూడా మే నెలలోనే పూర్తి చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లు ముగిసిన తరువాత జూన్ నెలలో కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)ను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతి ఏడాది కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లోన సుమారు 2 లక్షల నుంచి 2.50 లక్షల మంది వరకు ఎంసెట్ పరీక్షకు హాజరవుతున్నారు. ఎంసెట్‌లో ఇంజనీరింగ్ పరీక్షకు లక్షకుపైగా హాజరవుతారు. అలాగే అగ్రికల్చర్ బీఎస్సీ, బీఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్ పరీక్షకు 80వేల నుంచి లక్ష మంది వరకు హాజరవుతారు. ఎంసెట్ తరువాత ఎక్కువ మంది హాజరయ్యేది ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్ పరీక్షలకు. మే నెలలో కామన్ ఎంట్రన్స్ పరీక్షలను పూర్తి చేసి జూన్‌లో ఫలితాలు ఇచ్చి.. జూలై నెలలో కౌన్సెలింగ్ పూర్తి చేసి ఆగస్టు నెలలోనే క్లాసులు ప్రారంభమయ్యేలా చూడాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. రెండేళ్లుగా దేశంతోపాటు.. రాష్ట్రంలోనూ కరోనా పరిస్థితుల నేపథ్యంలో కామన్ ఎంట్రన్స్ పరీక్షలు ఆలస్యంగా నిర్వహించారు. వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో అలా కాకుండా విద్యా సంవత్సరంను యధావిధిగానే ప్రారంభించే లాగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రణాళికను ఇప్పుడే సిద్ధం చేసుకుంది.

# గుజరాత్ స్పీకర్‌గా శంకర్‌చౌదరి

### డిప్యూటీ స్పీకర్‌గా జేతా భార్వాడ్


శంకర్ చౌదరి


జేతా భార్వాడ్

**గాంధీనగర్, డిసెంబరు 20:** గుజరాత్ అసెంబ్లీ స్పీకర్‌గా బిజెపి ఎంఎల్ఎ శంకర్ చౌదరి ఎన్నికయ్యారు. డిప్యూటీ స్పీకర్‌గా జేతా భార్వాడ్ ఎన్నిక య్యారు. కొత్తగా ఎన్నికైన సభ్యులతో గుజరాత్ రాష్ట్ర 15వ అసెంబ్లీ మంగళ వారం కొలువుదీరింది. శంకర్ చౌదరిని స్పీకర్‌గా ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి భూపేంద్ర పటేల్ ప్రతిపాదించగా, డిప్యూటీ స్పీకర్‌గా భార్వాడ్‌ను ఆర్థికమంత్రి కానూభాయి దేశాయ్ ప్రతిపాదించారు. వీరిద్దరికీ పోటీగా ప్రతిపక్షాలైన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల నుంచి ఎవరినీ నిలబెట్టకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో చౌదరి థారాడ్ స్థానం నుంచి ఎంఎల్ఎగా ఎన్నికయ్యారు. 2014 నుంచి 2017 వరకు చౌదరి ఆ రాష్ట్ర మంత్రిగా పని చేశారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో వావ్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. షెహ్రా అసెంబ్లీ స్థానం నుంచి భార్వాడ్ ఆరుసార్లు ఎంఎల్ఎగా ఎన్నికయ్యారు. 14వ అసెంబ్లీలో 2021 నుంచి 2022 వరకు డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికైన సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేయగా..స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక మంగళవారం జరిగింది.

# రోహిత్‌రెడ్డిని రెండోరోజూ సుదీర్ఘంగా విచారించిన ఇడి

### బ్యాంకు ఖాతాలు, లాకర్ల వివరాలను అందజేసిన ఎంఎల్ఎ



**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఎంఎల్ఎలకు ఎర కేసులో ఫిర్యాదిదారుడుగా వున్న తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డిని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్‌మెంట్ (ఈడీ) అధికారులు వరుసగా రెండవ రోజు సుదీర్ఘంగా ఎనిమిది గంటలకు పైగా విచారించారు. సోమవారం నాడు విచారించినట్లుగానే మంగళవారం కూ డా రోహిత్ రెడ్డిని ఈడీ అధికారులు మనీలాండరింగ్ చట్టంతో పాటు ఎన్నికల సంఘానికి సమర్పించిప అఫిడవిట్లు, వ్యాపార లావాదేవీలు, కుటుంబ సభ్యుల వ్యాపారాల గురించి ప్రశ్నించారు. మంగళవారం ఉదయం రోహిత్ రెడ్డి విచారణకు రావాల్సి వుండగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో హాజరయ్యారు. అప్పటి నుంచి రాత్రి తొమ్మిదిన్నర గంటల వరకు ఆయన్ను ఈడీ అధికారులు విచారించి అనేక అంశాలపై సమాధానాలు రాబట్టారు.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో ఫిర్యాదిదారుడుగా వున్న పైలట్ రోహిత్ రెడ్డిని ఈడీ అధికారులు వరుసగా రెండవ రోజు కూ డా విచారించారు. సోమవారం ఉదయం ఈడీ కార్యాలయంలో జరగాల్సి న విచారణకు రోహిత్ రెడ్డి హాజరు కావాల్సి వుండగా ఆయన పిఎ శ్రవణ్ ఒక లేఖను వారికి అంది ంచి తనకు వారం రోజుల గడువు కావాలని కోరడం, దీనికి ఈడీ అధికారులు తిరస్కరించడం వెంటవెంటనే జరిగాయి. దీంతో ఆయప మధ్యాహ్నం మూడున్నర గం ట కు రోహిత్ రెడ్డి ఈడీ కార్యాలయానికి వచ్చారు. అనంతరం రాత్రి 11 గంటల వరకు ఎనిమిది గంటలకు పైగా ఆయన్ను ఈడీ అధికారులు విచారించారు. మొదటి రోజు విచారణ కొన్ని అంశాలపై నిర్వహించిన ఈడీ అధికారులు మంగళవారం నాటి రెండవ రోజు విచారణ మరికొన్ని అంశాలపై కొనసాగించారు. మొదటి రోజు రోహిత్ రెడ్డి సమర్పించిన పత్రాల ఆధారంగా ఇడి అధికారులు రెండవ రోజు విచారణ నిర్వహించారు. రెండవ రోజు విచారణ సందర్భంగా రోహిత్ రెడ్డి తనకు సంబ ంధించిన 17 బ్యాంకు ఖాతాలు, మూడు లాకర్ల వివరాలను ఈడీ అధికారులకు అందజేశారు. ఇదే సమయంలో తనకు చెందిన ఇన్‌ఫ్రా కంపెనీల వివరాలను, వ్యక్తిగత వివరాల ను ఆయన సమర్పించారు. దీంతో పాటు తన కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల వివరాలు, వాటిలో సాగిన లావాదేవీల వివరాలను ఆయన ఈడీ అధికారులకు అం దించారు. కాగా ఇందులో అనుమానాస్పద లావాదేవీలపై ఈడీ అధికారులు రోహిత్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు ఎన్నికల సమయంలో రెండుసార్లు వేరు వేరుగా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్లలో ఏది నిజం...? ఏది అబద్దం..? అనే అంశంపై ఈడీ అధికారులు రోహిత్ రెడ్డిని పదే పదే ప్రశ్నించినట్లు సమాచారం. కాగా విచారణ అనంతరం ఆయన బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ ఈ డీ అధికారుల అన్ని ప్రశ్నలకు తాను సమాధానం చెప్పానని తెలిపారు. తాను చట్టానికి లోబడి, దానిని గౌరవించే క్రమంలోనే విచారణకు వచ్చానని, ఈడీ అధికారుల విచారణకు పూ ర్తిగా సహకరించానని ఆయన తెలిపారు. విచారణ సందర్భంగా అధికారులు తన వ్యాపార లావాదేవీలు, వ్యక్తిగత వివరాలు తీసుకున్నారని రోహిత్ రెడ్డి తెలిపారు.

# ఆరు రాష్ట్రాల్లో కిసాన్ సెల్‌లు

≫ అధికారికంగా సమాచారం వచ్చిన వెంటనే పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కార్యక్రమాలను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్‌ను అధికారికంగా ప్రకటించిన వెంటనే ఢిల్లీ పర్యటన చేపట్టారు. వీలైనంత త్వరలో ఢిల్లీలో జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతో ముందుకు సాగారు. డిసెంబర్ 16 నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతున్నదనే నేపథ్యంలో ఆ లోపే బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయాన్ని ఢిల్లీలో ప్రారంభించి, ఢిల్లీలో వేదికను సిద్ధం చేయాలనే తలంపుతో ఉన్న అతికొద్ది సమయంలోనే ఢిల్లీ టూర్‌ను కెసిఆర్ చేపట్టారు. బిఆర్ఎస్ కార్యాలయాన్ని 14న కెసిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల నుంచి ఢిల్లీకి చేరుకున్న సీనియర్ రాజకీయ నాయకులు, రచయితలు, మేధావులు, ప్రముఖులు వందలాది బిఆర్ఎస్ అధినేతకు స్వయంగా కలిసి సంఘీభావం తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్‌లో సభ్యత్వం తీసుకుని పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల నుంచి సామాజిక వర్గాల నేతలు, పలు రంగాలకు చెందిన మేధావులు, యువతీ యువకులు బిఆర్ఎస్‌లో చేరి కెసిఆర్ వెంట నడిచేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.

అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు పోవాలని పార్టీ అధికారిక ఆవిర్భావం నాడే హైదరాబాద్‌లో ప్రకటించిన అధినేత కెసిఆర్ అందుకు అనుగుణంగా ముందస్తుగా 6 రాష్ట్రాల్లో కిసాన్ సెల్‌ను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు కసరత్తులు పూర్తి చేసుకుని క్రిస్మస్ పండుగ అనంతరం ఆయా రాష్ట్రాల్లో కార్యకలాపాలను వేగవంతం చేయాలని నిర్ణయంచారు. ఇప్పటికే ఉత్తర భారతం, అటు తూర్పు, మధ్య భారతాలకు చెందిన పలు రాష్ట్రాల నుంచి అనేక మంది మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ రాజకీయ నాయకులు, తమ టీంలతో, అనుచరులతో వచ్చి స్వయంగా అధినేత కెసిఆర్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. చర్చల అనంతరం ఏర్పాట్లు చేసుకోవడానికి తిరిగి వారి వారి రాష్ట్రాలకు వెలుతున్నారు. ఆయా రాష్ట్రాల్లోని భౌగోళిక సామాజిక సాంస్కృతిక పరిస్థితులు నేపథ్యాలను అనుసరించి అక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు ఎటువంటి విధానాలను అవలంభించాల్నో వారికి సుదీర్ఘంగా అధినేత కెసిఆర్ వివరించి వారిని ఆ దిశగా సమాయత్తం చేసి పంపుతున్నారు. ఈ నెలాఖరుకల్లా పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిస్సా, సహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా బిఆర్ఎస్ కిసాన్ సెల్‌లను ప్రారంభించనున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి స్పందన

తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి పలు ఇతర రాష్ట్రాలనే కాకుండా పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలను రాజకీయ నాయకులను కూడా విపరీతంగా ఆకర్షిస్తున్నది. ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో పనిచేయడానికి తమకు అవకాశం కల్పించాలని ఇప్పటికే ఢిల్లీలో ఇటు హైదరాబాద్‌లో అధినేత కెసిఆర్‌తో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు చర్చలు సంప్రదింపులు జరుపుతున్నారు. తాము బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకుంటామని అధినేత కెసిఆర్‌తో కలిసి పనిచేస్తామని ఉత్సాహంగా వున్నారు. ఈ మేరకు ఆంధ్రాలోని పలు జిల్లాల్లో బిఆర్ఎస్‌ను ప్రారంభించడానికి రంగం సిద్దమైంది. ఉత్తరాంధ్ర సహా పలు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఇప్పటికే 70,80 మంది ప్రముఖులు కెసిఆర్‌తో సంప్రదించి వెళ్లి తమ క్షేత్ర స్థాయిలో సంసిద్ధం అవుతున్నారు. అధినేత ప్రకటన అనంతరం బిఆర్ఎస్ కిసాన్ సెల్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అదే సందర్భంలో కార్లు, బస్సులు పలు వాహనాల్లో తరలివచ్చి బిఆర్ఎస్ కార్యాక్రమాల్లో పాల్గొంటామని ఉత్సాహం చూపుతున్నారు. అదే సందర్భంలో మహారాష్ట్ర, ఒడిస్సా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి కూడా పలువురు ఉత్సాహం చూపుతున్నారు.

బిఆర్ఎస్ భావజాల వ్యాప్తి

ఇప్పటికే కన్నడ, ఒరియా, మరాఠా వంటి పలు భారతీయ భాషలకు చెందిన రచయితలు, సాహితీవేత్తలు, పాటల రచయితలతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. దేశ వ్యాప్తంగా ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా, బిఆర్ఎస్ చేపట్టబోయే కార్యాచరణ గురించి భావజాల వ్యాప్తి కోసం సన్నాహాలు చేస్తున్నారు. ఈ దేశంలో... రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో అందుకోవాల్సి న గుణాత్మక మార్పులు ఏమిటీ? వాటిని బిఆర్ఎస్ పార్టీ ఏ విధంగా దేశ ప్రజలకు అందించబోతున్నది. ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా బిఆర్ఎస్ తన పాత్రను భవిష్యత్తులో ఎలా పోషించబోతున్నది? ఈ దేశ సకల జనులకు సబ్బండ వర్గాల ఆకాంక్షలకు చిరునామాగా బిఆర్ఎస్ ఎట్లా నిలవబోతున్నది? అనే తాత్విక సైద్ధాంతిక అంశాలను పలు భాషా సాహిత్యాలు రచనలు పాటల ద్వారా భావజాల ప్రచారం జరగనున్నది. ఆయా రంగాల వారిగా సాహిత్య సాంస్కృతిక మాధ్యమాల ద్వారా దేశ వ్యాప్తంగా భావజాల వ్యాప్తి చేయడానికి అధినేత కెసిఆర్ ఇప్పటికే పలు నెలల నుంచి సాహితీ వేత్తలతో లోతైన విశ్లేషణలు చర్చలు చేపట్టారు. త్వరలో అవి కార్యరూపం దాల్చడానికి రంగం సిద్దమైంది.

నెలాఖరున ఢిల్లీలో జాతీయ మీడియాతో సమావేశం

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నేపథ్యంలో జాతీయ మీడియాలో ఇప్పటికే ఆసక్తికరమైన చర్చ ప్రారంభమైంది. దేశంలో గుణాత్మక రాజకీయాలు వాటితో పాటు కేంద్రంలో గుణాత్మక పాలన రావాలంటే ఏ దిశగా అడుగులు వేయాలో, ఈ దేశ ప్రజల కర్తవ్యం ఏమిటో ఇప్పటికే బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ పలుమార్లు ఉద్ఘాటించారు. ఈ దేశానికి ప్రత్యామ్నాయం అంటే కొన్ని పార్టీలతో జతకట్టే రాజకీయ ఫ్రంటులు కాదనీ, దేశ ప్రజలకు మేలు చేసే ప్రత్యేక అజెండాతో ముందుకు పోయే విధంగా కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు ఏమిటీ? రాజకీయ సైద్ధాంతికత ఏమిటీ? అభివృద్ధి నమూనా ఏమిటీ అనే విషయంలో జాతీయ మీడియా సమావేశంలో వెల్లడించనున్నారు. ఈలోగా పలు జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు, వార్తా సంస్థల జర్నలిస్టులతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సమావేశం కానున్నారు. డిసెంబర్ నెలాఖరులో ఢిల్లీలో నేషనల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసి బిఆర్ఎస్ పార్టీ సిద్దాంతాలు భవిష్యత్తు కార్యాచరణ సహా విధివిధానాలను ప్రకటించనున్నారు.

# సంక్షోభ పరిష్కారానికి రానున్న దిగ్విజయ్

≫ ఫోన్ చేశారు. దిగ్విజయ్‌సింగ్‌ను అబ్జర్వర్‌గా పంపడంపై హర్షం వ్యక్తం చేశారు. దిగ్విజయ్‌సింగ్‌కు ఇక్కడి పరిస్థితులు తెలుసునన్నారు. సమస్యలు పరిష్కరిస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు.

**13 మందిని రాజీనామా చేయమని మేము అడగలేదు: భట్టి**

కాంగ్రెస్ పార్టీలో టిడిపి నుంచి వచ్చిన వారికి పదవులు ఇవ్వొద్దని తామెప్పుడూ చెప్పలేదని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 13 మందిని రాజీనామా చేయమని తాము అడగలేదని ఆయన మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. టిడిపి నుంచి వచ్చిన వారంతా తమ వారేనని, వారు వివిధ హోదాల్లో పని చేసి కాంగ్రెస్‌లోకి వచ్చారని భట్టి తెలిపారు. పార్టీలో ఉన్న కొందరు సీనియర్లకు కూడా కమిటీల్లో అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదని తమ అభిప్రాయమని స్పష్టం చేశారు. అధిష్టానం స్పందించిన తీరును స్వాగతిస్తున్నట్లు మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. పార్టీలో అంతర్గత సమస్యలు ఏఐసిసి పరిష్కరిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో అసమ్మతి నేతలు ఎవరూ లేరని పేర్కొన్నారు. పార్టీలో పరిస్థితులను చక్కదిద్దేందుకు అధిష్ఠానం రంగంలోకి దిగినప్పటికీ... మున్ముందు నేతలంతా కలిసి సాగే విషయంపై సందేహం నెలకొంది. పార్టీలో అంతర్గతంగా ఉన్న విభేదాలు కమిటీల ప్రకటన వేళ రెండుగా చీలిపోగా.., అధిష్ఠానం జోక్యంతో ఏకతాటిపైకి వస్తారా అన్న అంశం చర్చనీయాంశంగా మారింది.

# పోలీసు భర్తీల్లో గందరగోళం

### అభ్యర్థుల ఎత్తు కొలతలు, లాంగ్‌జంప్ అంశం సవ్యంగా లేవని అభ్యర్థుల నిరసనలు
### ఆందోళనకారులకు రాజకీయ పార్టీల మద్దతు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న పోలీసు భర్తీల మూడవ అంకంపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసు భర్తీల మూడవ అంకంలో భాగంగా మొదట 1600 మీటర్ల పరుగు పందెం, ఆ తరువాత అభ్యర్థుల ఎత్తు కొలతలు, అనంతరం లాంగ్ జంప్, షార్ట్ ఫుట్ పోటీలు నిర్వహిస్తుండడం తె లిసిందే. ఇదే సమయంలో అభ్యర్థుల ఎత్తు కొలతలను చూసేందుకు మాన్యువల్ పద్దతి కాకుండా డిజిటల్ పద్దతిని అమలు చేస్తుండడం విదితమే. 1600 మీటర్ల పరుగు పందెంలో పెద్దగా వివాదం లేకున్నా లాంగ్ జంప్ నిబంధనలకు విరుద్దంగా కొంత ఎక్కువ దూరం వుండడం, అభ్యర్థుల ఎత్తు కొలతలకు అనుసరిస్తున్న డిజిటల్ పద్దతి పై అనుమానాలున్నాయని చాలా మంది అభ్యర్థుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీకి సర్కారు చేబట్టిన భర్తీలు మరోసారి వివాదాలకు తావిస్తోంది. పోలీసు భర్తీల ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసిన సమయంలో అన్ని అంశాలపై సర్కారు నుంచి స్పష్టత లేక పోవడంతో అభ్యర్థుల్లో గందరగోళ పరిస్థితులు మొదలయ్యాయి. ఇంతకు ముందు జరిగిన రెండు భర్తీలలో మొదట అర్హత పరీక్ష నిర్వహించి, అందులో ఉత్తీర్ణులైన వారికి ఎత్తు, ఛాతి కొలతలు చేబట్టి, వీటిలో ఉత్తీర్ణులైన వారికి ఐదు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి అందు లో మూడు అంశాల (100 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెం తప్పనిసరి)లో గెలిచిన వారికి చివరగా రాత పరీక్ష నిర్వహించి అందులో నుంచి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం తెలిసిందే. అయితే ఈసారి కూడా ఇలాగే జరుగుతుందని అందరు అనుకుంటున్న తరుణంలో పోలీసు నియామక మండలి దీనికి భిన్నంగా పురుషులకు 1600 మీటర్లు, మహిళలకు 800 మీటర్ల పరుగు పందెం పోటీలు మొదట నిర్వహించేందుకు నిర్ణయించింది. ఇలా జరగడం ఉమ్మడి ఎపిలో కూడా లేక పోవడం గమ నార్హం. దీంతో పాటు లాంగ్ జంప్, షార్ట్ పుట్ అంశాలలో కూడా పోటీ వుంటుందని, ఈ మూడింటిలో కచ్చితంగా గెలిచిన వారికే రాత పరీక్షలకు ఎంపిక చేస్తామని నియామక మండలి చెబుతోంది. దీనిపై భర్తీలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడ్డ సమయంలో స్పష్టంగా చెప్పక పోవడంతో నిరుద్యోగులు పాత పద్దతిలో వుంటుం దని అనుకున్నారు. తమకు అందిన సమాచారం ప్రకారం తప్పుడు ప్రశ్నలకు తమకు మార్కులు కలపలేదని, ఈ కారణంగా వేలాది మంది అర్హత సా ధించలేక పోయారని, దీనిపై తాము హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, అప్పటి వరకు తదుపరి ప్రక్రియను వాయిదా వేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. ఈ విషయమై కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్న వీరు సోమవారం నాడు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. పురుషులకు 1600 మీటర్లు, మహిళలకు 800 మీటర్ల పరుగు పందెం నిర్వహించడంపై బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఐపిఎస్ అధి కారి ప్రవీణ్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇది కఠినంగా వుందని ఆయన తెలిపారు. ఇక లాంగ్ జంప్ పో టీల వరకు వస్తే పురుషులకు నాలుగు మీటర్ల వరకు దూకాలని కొత్త నిబంధన విధించారు. జాతీయ ప్రమాణాల ప్రకారం ఇది 3.8 మీటర్లుగా వుందని పలువురు పి ఈటీ కోచ్‌లు చెబుతున్నారు. దీంతో చాలా మంది అభ్యర్థులు నాలుగు మీటర్లు దూకలేక ఫెయిల్ అవుతున్నారు. ఇదే మహిళల వరకు వచ్చేసరికి 2.5 మీటర్ల దూరం దూకాలని నిబంధన విధించారు. ఇందులో కూడా అనేక మంది మహిళలు విఫలమతున్నారు.

# డిస్కంల బకాయిలు రూ.1.13 లక్షల కోట్లు

### నాలుగు నెలల్లో రూ.24,680 కోట్లు వసూలు
### 2026 నాటికి బకాయిలు లేకుండా ప్రణాళిక
### అందరికీ 24 గంటల విద్యుత్ సరఫరా
### రూ.2.04 లక్షల కోట్లతో పంపిణీ వ్యవస్థ బలోపేతం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) నుండి పవర్ జనరేటర్ కంపెనీలకు (జెన్‌కోలు) రావాల్సి న బకాయిలను వచ్చే మూడేళ్లలో పూర్తిగా క్లియర్ (జీరో స్థాయికి) చేయాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 1,37,949 కోట్ల రూపాయలు మేర డిస్కంలు బకాయిలు ఉండగా తాజాగా తీసుకున్న కఠిన నిర్ణయాల కారణంగా ప్రస్తుతం 1,13,269 కోట్ల రూపాయలు బకాయిలు తగ్గాయి. కేవలం నాలుగు నెల్లోన విద్యుత్ పంపిణీ సంస్థల నుండి 24,680 కోట్ల రూపాయల మేర వసూలు అయ్యాయి. ఈ సొమ్ము నాలుగు ఈఎంఐలలో (సమానమైన నెలవారీ వాయిదాలు) సకాలంలో చెల్లించబడినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

ఈ ఈఎంఐ చెల్లింపు కోసం ఐదు రాష్ట్రాలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేన్‌ల నుండి 16,812 కోట్ల రూపాయల చొప్పున రుణం తీసుకోగా, మరో ఎనిమిది రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు తమ సొంత ఏర్పాటు చేసుకుని బకాయిలను చెల్లించాయి. ఈ నేపథ్యంలో ఇంకా మిగిలిన 1,13,269 కోట్ల రూపాయలను కూడా 2026 సంవత్సరాంతానికి పూర్తిగా వసూలు చేసేందుకు ప్రణాళికను రూపొందించింది. పవర్ జనరేటర్ కంపెనీలకు విద్యుత్ పంపిణీ సంస్థల బకాయిలు పెరగడంపై దృష్టిసారించి దానికి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టింది. ఇదే సమయంలో విద్యుత్ రంగం కోసం పటిష్టమైన చెల్లింపు భద్రతా విధానాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా విద్యుత్ కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల డిస్కంలు దాని నిమిత్తం బిల్లులకు బకాయిలు లేకుండా ఉండేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆలస్య చెల్లింపు రుసుం (లేట్ పేమెంట్ సర్‌ఛార్జ్)ను తాజాగా అమల్లోకి తెచ్చింది.

అంతేకాకుండా దీన్ని కూడా చెల్లించని పక్షంలో పవర్ ఎక్స్ఛేంజీలో కొనుగోలు చేసే విద్యుత్‌లో దశల వారీగా కోత పెడుతోంది. ఈ విధంగానే ఆలస్య చెల్లింపు సర్‌చార్జిని చెల్లించనందుకుగాను గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా మూడు పవర్ ఎక్స్ఛేంజీలు ఇటీవల కాలంలో 13 రాష్ట్రాల్లోని 27 డిస్కంల ద్వారా విద్యుత్ కొనుగోలును పరిమితం చేశాయి. మరోపక్క విద్యుత్ పంపిణీ సంస్థల దీర్ఘకాలిక బకాయిలు 1,13,269 కోట్ల రూపాయలు ఉన్న నేపథ్యంలో పవర్ జనరేటర్ కంపెనీలకు సకాలంలో చెల్లించేలా చూసేందుకు వాటిని సమ ఖనమ ఐన నెలవారీ వాయిదాలుగా మార్చుతూ నిర్ణయం తీసుకుంది.

మరోపక్క 2023 సంవత్సరం నుండి అందరకీ 24 గంటల పాటూ విద్యుత్ సరఫరా ఉండేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు గాను దేశ వ్యాప్తంగా ఒకే గ్రిడ్‌ను ఏర్పాటు చేసి, ఉత్పత్తి మూలంతో సంబంధం లేకుండా ఏ ప్రాంతానికైనా కరెంటును విక్రయించేందుకు వీలు కల్పించే దిశగా చర్యలు చేపట్టింది. ఇందువల్ల గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ లభ్యతను పెంచడంతో పాటు, ఖర్చు తగ్గడానికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు.. దీని నిమత్తం 2,04,000 కోట్ల రూపాయలను ఖర్చు చేయడ ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.




# సుకుమార్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' మూవీతో ఐకాన్‌స్టార్‌గా మారారు.. పాన్‌ఇండియా మూవీగా తెరకెక్కిన ఈ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. కాగా పుష్ప2 షూటింగ్‌పై అల్లు అర్జున్ గురించి సుకుమార్ 18 పేజెస్ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రస్తావిస్తూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈచిత్రం అయిదు రోజుల షూటింగ్‌లో అల్లు అర్జునన పాల్గొన్నట్టు తెలిపారు. పుష్పరాజ్ పాత్రకి సంబంధించి ప్రతి చిన్న డిటైల్‌ను పట్టించుకుని సూపర్‌గా చేస్తున్నారు అయన అంటూ పేర్కొన్నారు. సుకుమార్ చేసి వ్యాఖ్యలతో ఫ్యాన్స్ సంతోషంలో ఉన్నారు.. ఈ వేడుకకు బన్నీ హాజరుకావటం పట్ల సుకుమార్ సంతోషం వ్యక్తంచేశారు.

# 'వీరమల్లు..' గ్లింప్స్ రిలీజ్‌కు రెడీ

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'.. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. పవన్‌కల్యాణ్ తొలిసారిగా పాన్‌ఇండియా మూవీ కావటంతో ఇండ్రస్టీలో ఆసక్తి పెరిగింది.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి అభిమానుల విశేష స్పందన వస్తోంది.. ఈచిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను ఈనెల 31న విడుదలయే అవకాశం ఉందని తెలుస్తోంది.. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటనపై క్లారిటీ రావాల్సి ఉంది.



# '18 పేజెస్'..మీ హార్ట్‌కు టచ్ అవుతుంది

జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం '18 పేజెస్'.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. క్రిస్మస్ కానుకగా ఈనెల 23న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ, నా ఫేవరెట్ పీపుల్ ఈసినిమాను చేస్తున్నారని

## ప్రీరిలీజ్ వేడుకలో అల్లు అర్జున్

అన్నారు. తానెపుడూ అనుకుంటూ ఉంటానని సుకుమార్ లేకపోతే నాలైఫ్ ఇలా ఉండేది కాదు ..థాంక్యూ సో మచ్ డార్లింగ్ అని అన్నారు. నాక్లోజ్ పర్సన్ బన్నీవాసు, వాసు ఎంతో క్లోజ్ అన్నారు. ఈచిత్రం మ్యూజిక్ చాలా బాగుందనానరు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. ప్రతాప్‌ను ఆర్య నుంచి చూస్తున్నానని, ఇస్తే మంచి సినిమానే ఇవ్వాలి అని వెయిట్‌చేసి మరీ ఈసినిమా చేశాడన్నారు. ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్తికేయతో హిట్ కొట్టిన నిఖిల్‌కు కంగ్రాట్స్ అని అన్నారు. నిఖిల్ మంచి కాన్సెప్ట్ చిత్రాలు చేస్తాడని అన్నారు. ఈసినిమాకోసం వీళ్లు పెట్టిన ఎఫర్ట్స్ మీ




హార్ట్‌కి టచ్ అవుతుందన్నారు. సుకుమార్ మాట్లాడుతూ, అల్లు అరవింద్‌గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నా జీవితంలో జరిగిన ప్రతి పరిస్థితిలో నాకు బన్నీవాసు తోడుగా ఉన్నాడని, తమ్ముడు ప్రతాప్ నా ప్రతికథలోని భాగమే అన్నారు. నా రైటింగ్‌లో వచ్చిన ప్రతిసినిమాకు బన్నీ వచ్చినందుకు థాంక్స్ అన్నారు. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, ప్రతి సినిమా నాకు 5శాతం నేర్పిస్తే ఈసినిమా 25శాతం నేర్పించిందన్నారు. టీం అంతా చాలా బాగా వర్క్‌చేసిందన్నారు. కార్యక్రమంలో హీరో నిఖిల్, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, మెగా నిర్మాత అల్లు అరవింద్, దర్శకుడుసూర్య ప్రతాప్ తదితరులు మాట్లాడారు.

# 'పందెం కోడి'లా ఆడుతుంది

యాక్షన్ హీరో విశాల్ హీరోగా ఏ.వినోద్‌కుమార్ దర్శకత్వంలో రానా ప్రొడక్షన్స్‌పై రాబోతున్న చిత్రం 'లాఠీ'.. పాన్‌ఇండియా మూవీగా రూపొందింది.. సునైనా హీరోయిన్‌గా నటించింది.. రమణ, నంద సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 22న ఈచిత్రం అన్ని భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు మోహన్‌బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సొంత సినిమాల వేడుకలు మినహాయించి ఏడేళ్ల తర్వాత ఇపుడు విశాల్ లాఠీ వేడుకకు హాజరైనట్టు తెలిపారు. విశాల్

## 'లాఠీ' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మోహన్‌బాబు




ఫ్యామిలీ, మా ఫ్యామిలీ మధ్య ఆ అనుబంధం ఉంద న్నారు. విశాల్ తండ్రిగారు తనతో యం ధర్మరాజు ఎంఎ వంటి హిట్ చిత్రాన్ని నిర్మించినట్టు ఆయన గుర్తుచేసుకున్నారు. విశాల్ రెండో చిత్రం పందెం కోడిచూశానని, ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్‌చేశాడని అన్నారు. విశాల్ చేసిన సినిమాలన్నీ బాగుంటాయన్నారు. అన్నీ సూపర్ డూపర్ హిట్ అయ్యాయని అన్నారు. ఇపుడు లాఠీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడని అన్నారు. పోలీసు అనే పదాన్ని గౌరవిస్తానని, డ డిసెంబర్ 22న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. అందరూ ఈచిత్రాన్ని చూసి విశాల్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హీరో విశాల్ మాట్లాడుతూ, మోహన్ బాబుగారు నటుడిగా, నిర్మాతగా, విద్యావేత్తగా గొప్పసేవ చేస్తున్నారని అన్నారు. 18 ఏళ్లుగా మీ ఆదరణ వలన ఇక్కడ హీరోగా నిలబడ్డానని అన్నారు. ఆనాడు ఆయన చెప్పిన మాటలు నేడు నిజమయ్యాయని అన్నారు. నాలో కళ ఉంది. తప్పకుండా హీరో అవుతాడు అని చెప్పిన మొదటి వ్యక్తి మోహన్‌బాబుగారే అన్నారు. ప్రేక్షకుల దయవల్ల హీరోగా నిలబడ్డానని అన్నారు. లాఠీ చిత్రం అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. మోహన్‌బాబుగారు మాచిత్రం వేడుకకు హాజరు కావటం ఆయన పక్కన నేను నిలబడటం ఒక గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో పీటర్ హెయిన్స్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# 'దసరా' క్లైమాక్స్ షూటింగ్ ప్రారంభం

నాచురల్‌స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా చిత్రం దసరా.. మాస్ ఆ ఫీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను సెట్ చేసింది. నాని ఫస్ట్‌లుక్ నుంచి ఇటీవలే విడుదలైన ఫస్ట్‌సాంగ్ ధూమ్‌ధామ్ వరకు అద్భుతమైన స్పందనతో సినిమాపై క్యూరియాసిటీని పెంచేసింది.. సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది.. ఈసినిమా కొత్త షెడ్యూల్ గోదావరి బొగ్గుగని సెట్‌లో మంగళవారం ప్రారంభమైనంది.. 15రోజుల షెడ్యూల్‌లో కీలకమైన క్లైమాక్స్



సీక్వెన్స్ చిత్రీకరించనున్నారు. దీన్ని అప్‌డేట్ చేస్తూ నాని ఇన్‌స్టాగ్రామ్‌లో లొకేషన్ ఫొటోని పోస్ట్ చేసి చివరి షెడ్యూల్‌లో మొదటి రోజు, మనసు, శరీరం, హృదయం, ఆవేశం దాని పూర్తి సామర్థ్యంతో అని రాశారు. ఇదే సినిమాలో అత్యంత కీలకమైన సీక్వెన్స్, సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది.. ఈ షెడ్యూల్ తర్వాత, ఒక పాట మాత్రమే షూట్ చేయటానికి మిగిలి ఉందన్నారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈచిత్రంతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడగా పరిచయం అవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత కీర్తిసురేష్ నానికి జోడీగా నటిస్తోంది.. ఈచిత్రం తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 30న విడుదల కానుంది.




# 'హను-మాన్' భారీ సన్నివేశాలు

యంగ్ హీరో తేజ సజ్జ 'హను-మాన్' మూవీతో అన్ని భాషల ప్రేక్షకులకు మంచి అనుభూతి ఇవ్వటానికి సిద్ధమవుతోంది.. ప్రశాంత్ వర్మసినిమాటిక్ యూనివర్స్ అనేది క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ రూపొందించిన ఒరిజినల్ ఇండియన్ సూపర్ హీరోసినిమాల పాన్ ఇండియా భాగస్వామ్య విశ్వం.. ఈసినిమా టీజర్‌తోమేకర్స్ యావత్ దేశాన్ని ఆశ్చర్యపరిచారు. ప్రతి ఫ్రేమ్ ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. హనుమంతుని సన్నిధి అందరికీ గూస్‌బంప్స్‌ను



ఇచ్చింది.. ప్రశాంత్ వర్మ కొత్త విజన్‌తో సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్నారు. తేజ సజ్జ సూపర్ హీరోగా మంచి ముద్ర వేసుకున్నారు. ఇదిలా ఉండగా, మరోవూపు హనుమాన్ టీం ముంబైలో కీలక నీటి అడుగున సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రశాంత్ వర్మ దీన్ని గ్రాండ్ కాన్వాస్‌పై రూపొందించారు. అందేకాదు ప్రతిభావంతులైన తేజ సజ్జ కష్టపడి దాన్ని లాగారు. ఈ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లో 15 రోజులపాటు స్పెషల్ ట్రైనర్ వద్ద శిక్షణ తీసుకున్నారు. ఇది చాలా కష్టమని , ప్రమాదకరమైన సీక్వెన్స్ అని, దీనికోసం ఊపిరితీసుకోకుండా నీటిలో ఉండాల్సి ఉంటుందన్నారు. అయితే అవుట్‌పుట్ ప్రేక్షకులను ఉలిక్కిపడేలా చేస్తుందన్నారు. శ్రీమతి చైతనన సమర్పిస్తున్న ఈచిత్రాన్ని కె.నిరంజనవ్రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. త్వరలో ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'వారసుడు' నుంచి ది సోల్ ఆఫ్ వారసుడు

దళపతి విజయ్, వంశీ పైడిపల్లి భారీ అంచనాల చిత్రం వారసుడు. తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతికి విడుదల కానుం ది.. విజయ్ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాపలై ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, పరమ్ వి.పొట్లూరి, పెరల్ వి. పొట్లూరి ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా మ్యూజి కల్ ప్రమోషన్స్‌లో దూసుకుపోతోంది.. ఇప్ప టి వరకు 100 మిలియన్ల వ్యూస్ సాధిం చింది.. రెండోపాట దీ దళపతి మ్యూజికల్ చార్ట్‌ల్లో అగ్రస్థానంలో ఉంది.. తాజాగా ఇట్స్ ఫర్ యూ అమ్మ. అనే మూడో సింగిల్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ పాట వారసుడు సోల్, కథకు కీలకమైన అమ్మ సెంటిమెంట్‌ను తెలియజేస్తోంది. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ పాటతో వార సుడు వంశీ పైడిపల్లి స్టైల్‌లో పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని మేకర్స్ తెలిపారు. ప్రభు, శరత్‌కుమార్ , ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, షామ్, యోగిబాబు, సంగీత, సంయుక్త కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# తన దర్శకులతో మాస్ మహారాజా


మాస్ మహారాజా రవితేజ , త్రినాధరావునక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ ఎంటర్‌టైనర్ ధమాకా.. పెళ్లిసందడి ఫేమ్ శ్రీలీల ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం ఈ నెల 23న విడుదల కానుంది.. నటుడు రవితేజ తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో ధమాకా కోసం తన దర్శకులు గోపీచంద్ మలినేని, అనిల్ రావపూడి, బాబీ కొల్లి తనను ఇంటర్వ్యూ చేసినట్టు ప్రకటించారు.. సోషల్‌మీడియాలో



హల్‌చల్ చేస్తున్న తన బ్లాక్‌బస్టరన దర్శకులతో గ్రూప్ ఫొటోను కూడ షేర్ చేశారు.. ఈ ఇంటర్వ్యూ త్వరలో యూట్యూబ్‌లో విడుదల కానుంది.. కాగా ప్రమోషనల్ కంటెంట్, పాటలు, ట్రైలర్ సినిమాపై భారీ బజ్ పెంచేశాయి.. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై అభిషేక్ అగర్వాల్, టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం హిందీలోకూడ ఏకకాలంలో విడుదల కానుంది.

# హాసిని గాయత్రి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1 ప్రారంభం

హాసిని గాయత్రి క్రియేషన్స్ హీరో అజయ్ అండ్ అస్మిత్ నర్వాల్ , గిరిష్మ నేత్రిక హీరోయిన్లుగా, ఆర్ సుమధుర్ కృష్ణ దర్శకత్వంలో సౌత్‌జోన్ శంకర్ గౌడ్ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. హైదరాబాద్‌లోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఈసినిమా ముహూర్తపు సన్నివేశానికి రియల్‌స్టార్ అప్సర్ ఆజాద్ క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ షాత్‌లోధ్ శంకర్ గౌడ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. అనంతం యూనిట్ మీడియాతో మాట్లాడింది..



చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, ఈసినిమా కథకొత్తగా ఉంటుందన్నారు. ఇలాంటి కథతో ఏసినిమా రాలేదన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న సస్పెన్స్, యాక్షన్ డ్రామా, థ్రిల్లర్ నేపథ్యంలో ఉంటుందన్నారు. జనవరి 2నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమంలో హీరో అభయ్, అస్మిత నర్వాల్,హీరోయిన్ గిరిష్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ నటుడు హరనాథ్ కుమార్తె మృతి

టాలీవుడ్ ప్రముఖ సీనియర్‌నటుడు దివంగత హరనాథ్ తెలుగు తెరపై పరిచయం అక్కర్లేని నటుడు.. తాజాగా ఆయన కుమార్తె,పద్మజ హఠాన్మరణం చెందారు. మంగళవారం సాయంత్రం అమె గుండెపోటుతో మృతిచెందినట్టు ఆమె భర్త జివిరాజు తెలిపారు. ఇదిలా ఉండగా, హరనాథ్ కుమార్తె పద్మజను జివిజి రాజు వివాహం చేసుకున్నారు. రాజు నిర్మాతగా టాలీవుడ్‌లో పలు సినిమాలు నిర్మించారు. పవన్‌కళ్యాణ్‌హీరోగా 'గోకులంలో సీత,', తొలిప్రేమ తోఆపటు సుమంత్ నటించిన గోదావరి వంటి హిట్ చిత్రాలను నిర్మించారు. జివిజి రాజు సతీమణి పద్మజ భర్తకు చేదోడువాదోడుగా కొనసాగిన ఆమె ఇటీవల తన తండ్రి జీవితంపై 'అందాల నటుడు' అనే పుస్తకాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. దివంగత సూపర్‌స్టార్ కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగిన సంగతి విదితమే.. అతి త్వరలో వారి కుమారుడిని నిర్మాతగా పరిచయం చేసే ప్రయత్నాలు ఉన్న తరుణంలో పద్మజ హఠాన్మరణం చెందటం విచారకరం.. పద్మజ మృతిపట్ల ఆమె భర్త రాజు తల్లడిల్లిపోతున్నారు. టాలీవుడ్‌కు చెందిన సినీ ప్రముఖులు పద్మజ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# స్టెమ్ రంగంలో సూపర్‌ఉమెన్స్

మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నా (స్టెమ్', టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమేటిక్స్) వంటి రంగాల్లో ప్రాతినిధ్యం ఇంకా పెరగాల్సి ఉంది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వం సైతం గుర్తించింది. ఈ క్రమంలో శాస్త్రవేత్తల గురించి సమాజంలో ఉన్న లింగ ఆధారిత అంచనాలకు స్వస్తి పలికి మహిళలు, హిజ్రాలకు మరింత అభివృద్ధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఏటా 'సూపర్‌స్టార్స్ ఆఫ్ స్టెమ్' అవార్డులను అందిస్తోంది. ఈ క్రమంలో భారతీయ మూలాలున్న ముగ్గురు మహిళలు ఇందులో చోటు దక్కించుకున్నారు.



ఆస్ట్రేలియా ప్రభుత్వం సైన్స్ టెక్నాలజీ అభివృద్ధి కోసం 2017లో ఎస్‌టిఎ 'సైన్స్ అండ్ టెక్నాలజీ ఆస్ట్రేలియా) సంస్థను ఏర్పాటు చేసింది. ఆ దేశంలోనే ఇది ప్రతిష్టాత్మకమైన సంస్థ. ఇందులో లక్షకు పైగా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ఉన్నారు. ఈ సంస్థ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు మానవాళి ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు పరిష్కారాలను అన్వేషిస్తుంది. ఈ క్రమంలో ప్రత్యేకించి మహిళలు, హిజ్రాలను ప్రోత్సహించడానికి ఏటా 60 మందికి 'సూపర్‌స్టార్స్ ఆఫ్ స్టెమ్' అవార్డులను ఇస్తుంటుంది. వీటిని ఆ సంస్థ ఇటీవలే ప్రకటించింది. ఇందులో భారతి సంతతికి చెందిన నీలిమా కడియాల, డాక్టర్ ఇంద్రాణి ముఖర్జీ, డాక్టర్ అనాబాబూరమణిలు ఉండడం విశేషం.

### ఆ రంగాల్లో మహిళా సాధికారత కోసం..

హైదరాబాద్‌కు చెందిన **నీలిమా కడియాల** 2002లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ పూర్తి చేసింది. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం 2003లో ఆస్ట్రేలియా వెళ్లింది. విక్టోరియా యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ ఇన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ కోర్సు పూర్తి చేసింది. యూనివర్సిటీలో చేరిన మొదట్లో నీలిమ ఒక మహిళగా, సామాజికంగా పలు కఠిన పరిస్థితులను ఎదుర్కొంది. పనిప్రదేశంలో కూడా ఆమెకు పలు సవాళ్లు ఎదురయ్యాయి. అయితే తను ఎదుర్కొన్న పరిస్థితుల నుంచే తన లక్ష్యాన్ని ఎంచుకుంది. దాన్నుంచే వివిధ వర్గాల వారు కలిసి పనిచేసే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నించింది. నీలిమ అభిరుచిని గుర్తించిన జిఇక్యూ అనే సంస్థ దానికి అంబాసిడర్‌ని చేసింది. ఈ సంస్థ మహిళా సాధికారతతో పాటు లింగ సమానత్వం కోసం కృషి చేస్తుంటుంది. గత 15 సంవత్సరాలుగా నీలిమ వివిధ సంస్థలతో కలిసి పని చేస్తోంది. ఇందులో ప్రభుత్వ సంస్థలు కూడా ఉన్నాయి. ఆమె ప్రస్తుతం ఛాలెంజర్ లిమిటెడ్ సంస్థలో ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అంతేకాకుండా ఆస్ట్రేలియా వ్యాప్తంగా ఐటి కమ్యూనిటీ విస్తరించడానికి స్వచ్ఛందంగా పనిచేస్తున్నారు.

### ఆ రహస్యం తెలుసుకోవడానికి..

కొన్ని కోట్ల సంవత్సరాల క్రితం ఒక సాధారణ కణం సముదాయంగా మారింది. దానివల్ల భూమిపై లక్షల కొద్ది సూక్ష్మజీవులు, మొక్కలు, జంతువులు ఉద్భవించాయి. ఇందుకు దారి తీసిన క్రమాన్ని తెలుసుకోవడం కోసం పరిశోధనలు చేస్తోంది భూగర్భ శాస్త్రవేత్త ఇంద్రాణీ ముఖర్జీ. ఈ క్రమంలో ఆమె వివిధ శిలాజాల ద్వారా కొన్ని బిలియన్ సంవత్సరాల క్రితం జరిగిన విషయాలను



పరిశోధించింది. ఆ పరిశోధనే ఆమెను ఆస్ట్రేలియా వైపు పయనించేలా చేసింది. ఒకవైపు యూనివర్సిటీలో పరిశోధనలు చేస్తూనే ప్రజలతో మమేకమయ్యే పలు కార్యక్రమాల్లో పాల్గొనేది. ఈ క్రమంలో ఒక మహిళగా, ప్రవాసిగా ఎదురయ్యే సమస్యల గురించి ఎప్పుడూ పోరాడుతూనే ఉంటానని ఆమె చెబుతారు.

### మెదడు పనితీరుపై..

భారత సంతతికి చెందిన అనాబాబు రమణి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో పుట్టి



పెరిగింది. అనాకి మెదడు పనితీరుని తెలుసుకోవాలనే ఆసక్తి ఎక్కువ. అంతేకాదు. ప్రశ్నలకు సమాధానాలు వెతకడం, కొత్త విషయాలు తెలుసుకోవడం ఆమె అభిరుచి. ఈ క్రమంలో ఆమె మెదడు పనితీరుపై పరిశోధనలు చేస్తోంది. అలాగే గర్భధారణ సమయంలో వచ్చే సమస్యలు. పిండం నవజాత శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో గెలుసుకోవడంతో పాటు వాటికి కొత్త చికిత్సలను కనుగొనడానికి పలు పరిశోధనలు చేస్తోంది. ఇందుకోసం ఆమె ఐరోపా వెళ్లి మోనాష్ యూనివర్సిటీతో పాటు పలు విశ్వవిద్యాలయాల్లో 10 సంవత్సరాల పాటు పరిశోధనలు చేసింది తర్వాత తిరిగి మెల్‌బోర్న్ వచ్చిన తర్వాత రక్షణ రంగంలో సైంటిఫిక్ అడ్వైజర్‌గా పని చేస్తున్నారు. ❑

# 6వ పాశురం

**పుళ్ళుం శిలమ్బినగాణ్, పుళ్లరైయన్ కోయిల్,**
**వెళ్లై విళిశఙ్గిన్, పేరరవం కేట్టిలైయో?**
**పిళ్లాయ్!ఎఱున్దిరాయ్, పేయ్‌ములై నంజుణ్డు**
**కళ్ళచ్చగడం, కలక్కఴియక్కాలోచ్చి**
**వెళ్ళత్తరవిల్, తుయిలమర్‌న్ద విత్తినై**
**ఉళ్ళత్తుక్కొణ్డు, మునివర్ గళుం**
**యోగిగళుమ్**
**ఉళ్ళం పుగున్దు, కుళిరిన్దేలో రెమ్బావాయ్॥**



## తిరుప్పావై

**ఆరవపాట**

**పక్షులన్ని లేచి పరమేశు కీర్తించె**
**వెండి శంఖాల ధ్వనులు గుడి నుండి వినిపించె**
**బధిరురాలవేమి? బయటరావేమి?**
**దేవతార్చన వేళ, ఇంత జాగేమి?**
**పాల్కడలిపైన పవళించు స్వామి**
**పాల్‌గారు బాలుడై పడతి పూతనన్ చంపె**
**శేషతల్పముపైన శయనించు స్వామి**
**శకటాసురుని, వేయి శకలములు చేసె**
**మునులు, పెద్దలు, ఋషులు ముగ్ధులై పాడ**
**మదన గోపుని లీలలు మామదిని కుదిపె**

**భావం:** తెలతెలవారుతున్నది. ఆహారము కొరకు కలకలా రావముతో పక్షులు బయల్దేరినవి. అది గరుడవాహనుని ఆలయం. అందు నుండి పెద్దదైన శబ్దముతో తెల్లని శంఖు మ్రోగుచున్నది. పూతన స్తనములోని విషము ఆరగించినవాడు, కృత్రిమ శకటమును తన కాలుతో నుగ్గు చేసినవాడు, జగత్కారకుడు, శేషశయ్యపై యోగనిద్రలో ఉన్నవారు. అటువంటి విష్ణుదేవుని ధ్యానిస్తూ మునులు హరిహరియని పెద్దశబ్దముతో నామసంకీర్తన చేస్తున్నారు. మేము వింటున్నాము. నీకు వినరావటం లేదా? అని గోపికలు తన తోటి గోపికను మేలుకొలుపుతున్నారు.

**ఫలం: భక్తులతో కలిసే భాగ్యం లభిస్తుంది.** ❐

# చలికాలంలో ఇబ్బంది పెట్టే చుండ్రు

**చలికాలం ఇబ్బంది పెట్టే సమస్యల్లో చుండ్రూ ఒకటి. మాడుపై దుమ్ము పేరుకోవడం, పొడిబారడంతోపాటు ఒత్తిడీ దీని కారకాలే. ఫలితం దురద, విపరీతంగా వెంట్రుకలు రాలడం. ఇంట్లో దొరికే పదార్థాలతోనే దీనికి చెక్ చెప్పేయండి.**



- ఒక మగ్గులో అరకప్పు చొప్పున నీరు, ఆపిల్ సిడార్ వెనిగర్ కలపాలి. షాంపూతో తలస్నానం అయ్యాక చివర్లో ఆ నీటితో మాడు నుంచి జుట్టు వరకు తడిపేయాలి. కొద్దిగా మర్దనా చేసి, పావుగంట వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. జుట్టుకు పోషణ.. డాండ్రఫ్ వదులుతుంది.
- పావు కప్పు కొబ్బరి నూనెను గోరువెచ్చగా వేడి చేయండి. దానికి అరచెక్క నిమ్మరసం కలిపి తలంతా పట్టించండి. 20 నిమిషాలయ్యాక షాంపూతో కడిగేయాలి. చుండ్రు దూరమ వడమే కాదు. జుట్టూ నిగనిగలాడుతుంది.
- నారింజ తొక్కలను తీసుకొని వాటికి కొంత నిమ్మరసం కలిపి మిక్సీ పట్టండి. ఆ మిశ్రమాన్ని తలకు పట్టించి, అరగంట అయ్యాక తలస్నానం చేయాలి. దీనిలో ఉండే కాల్షియం, మెగ్నీషియం వంటివి మాడుకు అందడమే కాదు, చుండ్రూ పోతుంది.
- గుడ్డు తెలసొనకు కొద్దిగా నిమ్మరసం చేర్చి తలంతా పట్టించాలి. ఆపై ప్లాస్టిక్ కవర్ లేదా షవర్ క్యాప్‌తో మూసేయాలి. అరంటయ్యాక షాంపూ చేస్తే సరిపోతుంది. తలకు తేమ అందించడంలో ఈ ప్యాక్ బాగా పనిచేస్తుంది.

5. బాగా మరిగించిన నీటిలో రెండు గ్రీన్ టీ బ్యాగులను వేసి, 20 నిమిషాలు ఉంచాలి. నీరు చల్లగా అయ్యాక తలస్నానం చేసి, ఆరిన జుట్టుకు దీన్ని పట్టించాలి. అరగంటయ్యాక చల్లని నీటితో కడిగేస్తే సరి. వారానికి రెండుసార్లు చేస్తే డాండ్రఫ్ వదలడమే కాదు. కురులూ దృఢంగా అవుతాయి. ❑

# సువాసనలు.. సహజంగా !

అతిథులొస్తున్నా.. దుర్వాసనలు దూరం చేయాలన్నా రూమ్ ఫ్రెషనర్లను ఎంచుకుంటాం. సువాసన సరే. వాటిలోని రసాయనాలు ఆరోగ్యానికి హాని అని తెలుసా? మరేం చేద్దాం.. ఇంట్లోనే తయారు చేసుకుంటే సరి.

**జెల్..** ఒక మందపాటి గిన్నెలో కప్పు నీటిని పోసి మధ్యస్థ మంట మీద వేడి చేయాలి. దాంట్లో చెంచా ఉప్పు వేసి కరిగాక ఏదైనా ఫ్లేవర్డ్ జెలటిన్ మూడు చెంచాలు కలిపి గిన్నెను దించేయాలి. అందులో నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ 10-15 చుక్కలు కలిపి కొద్దిగా వేడి తగ్గేవరకూ పక్క నుంచాలి. గడ్డ కట్టక ముందే ఈ మిశ్రమాన్ని ఓ గాజు సీసాలోకి తీసుకొని ఫాయిల్ కవర్‌ను చుట్టి చిన్న రంధ్రాలు చేస్తే సరి. సహజ రూమ్ ఫ్రెష్ నర్ సిద్ధం. దీన్ని హాలు, పడకగది, బాత్‌రూమ్, కారు.. నచ్చిన చోట పెట్టుకోవచ్చు.



**స్ప్రే..** కప్పు నీటిని గోరువెచ్చగాఅయ్యే వరకూ వేడి చేయాలి. దింపాక టేబుల్ స్పూను చొప్పున బేకింగ్ సోడా, దాల్చిన చెక్క పొడి వేసికలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రేబాటిల్‌లకి తీసుకొని రూమ్ స్ప్రేలా వాడుకోవచ్చు. వాడే ప్రతిసారీ బాగా షేక్ చేయాలి. దీంతో చిటికెలో ఇల్లు పరిమళాలను వెదజల్లుతుంది.

**డ్రై ఫ్రెషనర్..** ఒక పెద్ద నారింజ, ఒక నిమ్మకాయ తీసుకొని మందమైన చక్రాల్లా కోసం పక్కన పెట్టుకోవాలి. వీటిని ఒకదాని మీదకి మరొకటి రాకుండా ప్లేటు లేదా గిన్నెలో ఉచ్చి ఇమ్మైక్రోవేవ్ అవెన్‌లో 10 నిమిషాలు వేడిచేయాలి. వత్తినా రసం కాకుండా గట్టిగా అయితే చాలు. లేదంటే మరో రెండు నిమిషాలు పెట్టాలి. పూర్తిగా ఎండినట్లుగా అయ్యాక ఏదైనా గాజు గిన్నె లేదా పింగాణి ప్లేటులో ఉంచి, కావాల్సిన గదిలో ఉంచితే సరి.. ఇల్లు సహజ సువాసనలతో నిండిపోతుంది.❑

# పండగ రుచులు

క్రిస్మస్, కొత్త సంవత్సరం సంక్రాంతి పండగలు వస్తున్నాయి. కోవా నువ్వుల లడ్డూ, పల్లీ బొబ్బట్లు, కట్టెపొంగలి. మొక్కజొన్నగారెలు తయారుచేసుకొని ఆస్వాదించండి.



### కోవా నువ్వుల లడ్డూ...

కావసిన పదార్థలు నువ్వులు: అరకప్పు, కోవా: అరకప్పు, బెల్లం తురుము: ముప్పావుకప్పు, నెయ్యి: 2 టేబుల్‌స్పూన్లు

**తయారుచేసే విధానం .** ▸బాణలిలో నువ్వులు వేసి సిమ్‌లో కరకరలాడేవరకూ వేయించి దించాలి. చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసి ఓ వెడల్పాటి గిన్నెలో వేయాలి. ▸ బాణలిలో కోవా తురుము వేసి సిమ్‌లో కలుపుతూ వేయించాలి. అది కాస్త మెత్తబడ్డాక బ్లెం తరువువేసికరిగించాలి. ఇప్పుడు నెయ్యి వేసి కలిపి దించాలి. తరవాత నువ్వులపొడి వేసి బాగా కలిపి ఉండలు చుట్టుకుని చల్లారాక గాలిచొరని డబ్బాలో పెట్టాలి.

### పల్లీ బొబ్బట్లు ..

కావలసినవి ... పల్లీలు, పావుకప్పు, నువ్వులు: పావుకప్పు, మెత్తటి బెల్లంతురుము: అరకప్పు, యాలకులపొడి: పావు టీస్పూను, జాజికాయపొడి: కొద్దిగా, గోధుమపిండి: అరకప్పు, మైదా: పావుకప్పు, పాలు: పావుకప్పు, నెయి: వేయించడానికి సరిపడా



**తయారుచేసే విధానం :** ▸బాణలిలో పల్లీలు, నువ్వులు విడివిడిగా వేయించి తీయాలి. పల్లీల పొట్టు తీసేసి రెండూ కలిపి మెత్తని పొడిలా చేయాలి. తరవాత అందులోనే బెల్లం పొడి కూడా వేసి మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. ఇప్పుడుఈ మిశ్రమాన్ని ఓ గిన్నెలో వేసి యాలకులపొడి, జాజికాయ పొడి వేసికలపాలి.

▸ గోధుమపిడిలో మైదా, ఉప్పువేసి కలపాలి, ఇప్పుడు కాస్త కాగిన నెయ్యి కూడా వేసి కలపాలి తరవాత గోరువెచ్చని పాలు పోసి ముద్దలా అయ్యేవరకూ కలిపి రెండు గంటపాటు నాననివ్వాలి. ఇప్పుడు మిశ్రమాన్ని చపాతీ ఉండల్లా చేసుకోవాలి.

▸ పల్లీ మిశ్రమాన్ని ఒసారి స్టవ్‌మీద పెట్టి వేడి చేసి దించాలి. దాన్ని చిన్న ఉండల్లా చేసుకోవాలి. ఇప్పుడు పిండిని పూరీల్లా వత్తి, అందులో పల్లీ మిశ్రమంతో చేసిన ఎందరి పెట్టి అంచుల్ని మూసేసి బొబ్బట్టులా క్రతోగానీ చేత్తోగానీ నెయ్యి అద్దుకుంటూ వత్తి పెనంమీద నెయ్యి వేస్తూ రెండువైపులా కాల్చాలి. వేతక తీసి పైన కాస్త నెయ్యి రాసి, మరికాస్త పంచదార చల్లి అందిస్తే ఎంతో రుచిగా ఉంటాయి.

### రవ్వ కట్టెపొంగలి...

**కావలసినవి :** గోధుమరవ్వ : కప్పు, పెసరపప్పు, అరకప్పు, మిరియాలు: టీస్పూను, జీలకర్ర, టేబుల్‌స్పూను, జీడిపప్పు: పది నెయ్యి: 4 టేబుల్‌స్పూన్లు, అల్లంతురుము: టీస్పూను, ఇంగువ : పావుటీస్పూను, కరివేపాకు: 2 రెబ్బలు, ఉప్పు : రుచికి సరిపడా

**తయారుచేసే విధానం :** 1. పెసరపప్పు, వర్వ విడివిడిగా కడిగి ఉంచాలి.

▸ ప్రెషర్‌కుక్కర్‌లో పెసరపప్పు వేసి ఓ కప్పు నీళ్ల పోసి, ఓ చుక్క నెయ్యి, చిటికెడు పసుపు వేసి ఉడికించి పక్కకు తీయాలి. మళ్లీ అందులోనే రవ్వ వేసైఇ, మూడు కప్పుల నీళ్ల పోసి ఉడికించాలి.

▸ బాణలిలో టేబుల్‌స్పూను నెయ్యి వేసి జీడిపప్పు వేయించి పక్కన ఉంచాలి.

▸ తరవాత జీకర్ర, కరివేపాకు, మిరియాలు, అల్లం తురుము వేసి వేయించాలి. ఇప్పుడు ఉడికించిన రవ్వ,



పప్పు, ఉప్పు వేసి బాగా కలుపుతూ కొద్దికొద్దిగా నెయ్యి వేస్తూ ఉడికించాలి. మిశ్రమం బాగాకలిసిన తరువాత చివరగా వేయించి తీసిన జీడిపప్పు, మిగిలిన నెయ్యి వేసికలిపి వడ్డించాలి.

### మొక్కజొన్నగారెలు

**కావసినవి :** మొక్కజొన్న లేదా స్వీట్‌కార్న్ గింజలు : కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, జీలకర్ర: పావుటీస్పూను, ఉప్పు: రుచికి సరిపడా, ఉల్లిపాయ: ఒకటి, నూనె: వేయించడానిక ఇసరిపడా, సగ్గుబియ్యం: అరకప్పు; కరివేపాకు: 2 రెబ్బలు

**తయారుచేసే విధానం ...**

▸ సగ్గుబియ్యం పూర్తి ఉబ్బేవరకూ సుమారు గంటసేపు



నాననివ్వాలి. ▸ మిక్సీలో మొక్కజొన్నగిజంలు, పచ్చిమిర్చి జీలకర్ర, ఉప్పు, కరివేపాకువేసికచ్చాపచ్చాగా రుబ్బాలి. దీన్ని ఓ వెడల్పాటి గిన్నెలో వేసి అందులో ఉల్లిముక్కలు, నానెబెటిన సగ్గుబియ్య వేసికలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని చిన్న చిన్న వడల్లా వత్తి కాగిన నూనెలో బాగా వేయించి తీయాలి. ❑

# స్వేచ్ఛగా ఆలోచించనివ్వండి..

**పెద్దల్లోనే కాదు.** పిల్లల్లోనూ బోలెడన్ని భావోద్వేగాలు గూడుకట్టుకుని ఉంటాయి. ప్రేమ కావొచ్చు. ఉక్రోషం అయ్యి ఉండొచ్చు. దాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోయినా, సరిగా వ్యక్తం చేయలేకపోయినా.. అది భవిష్యత్తులో ప్రవర్తనా లోపంగా మారొచ్చు. అందుకే వారి భావోద్వేగాలను సరైన దారిలోకి మళ్లించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.

**నియంత్రించొద్దు..** పిల్లల్లోని కోపం, ఆవేశం, అక్కసూ, అసూయ, భయం వంటి వాటిని చూపించి నియంత్రించాలనుకోవడం పొరపాటు. వాటిని స్వేచ్ఛగా వ్యక్తీకరించే అవకాశం ఇవ్వాలి. ఎప్పుడైనా వారి ఆలోచనలూ, ఉద్వేగాలూ పక్కదారి పడుతుంటే అప్పుడు మాత్రం వాటిని ఎలా మార్చుకుంటే మంచిదో సూచించాలి.



**ఉదాహరణకు..** ఏ విషయం మీదైనా కోపం వస్తే.. అలాంటి పొరపాటు తనవైపునుంచి జరగకూడదనే పట్టుదల కావాలి. ఆవేశాన్ని క్రమగా మార్చుకునే శక్తినివ్వాలి. అప్పుడే అవి వారికి మేలు చేస్తాయి.

**ఓర్పుని అలవాటు చేయండి..** పిల్లలు ఉద్వేగాలు చూపించే తీరు వారు పెరిగే వాతావరణం మీద ఆధారపడి ఉంటుందంటారు నిపుణులు. ప్రేమ, జాలి కోపం వంటి వన్నీ.. సహజంగా వచ్చేవే. మన భావాల్ని, సూటిగా, స్పష్టంగా చెప్పగలగడమే కాదు.. ఎదుటి వారి బాధల్ని వినే ఓర్పునీ అలవాటు చేయాలి. అప్పుడే ఏ సమయంలో ఎలా స్పందించాలో చిన్నారికి అర్థమవుతుంది.


**బాధ్యత నేర్పండి..** కొందరు ప్రతి చిన్న విషయాన్నీ అతిగా ఊహించుకుని ఆలోచిస్తుంటారు. దీనివల్ల తెలియకుండానే ఒత్తిడికి గురవుతుంటారు. సమస్యల్ని చూసి భయపడటమో, కోపం, ఆవేశం తెచ్చుకోవడమో కాక.. పరిష్కారాన్ని ఆలోచించే విచక్షణ చిన్నారులకు నేర్పాలి. అందుకు కుటుంబ చర్చల్లో వారికి స్థాన కల్పించండి. వారి ఆలోచనలు వినండి. సలహాలూ తీసుకోండి. ఇవన్నీ బాధ్యతను నేర్పుతాయి. ఉద్వేగాలను నియంత్రించుకునే లక్షణాన్ని అలవరుస్తాయి. ❑

## చెలి చిట్కా



శీతకాలంలో చర్మం దురద పెట్టకుండా ఉండాలంటే.. లేత వేపాకులను మెత్తగా నూరి శరీరానికి రాసుకొని స్నానంన చేయాలి. ❑

**15 చుక్కలు**
**8 చుక్కల వరకు**
**మధ్య చుక్కలు**






**సి. రాజ్యలక్ష్మి**
**ఎ.ఎస్.రావు నగర్**
**హైదరాబాద్**

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.



- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.గ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.**

**మెయిల్: cheli@vaartha.com**



# రంజీల్లోను రాణిస్తున్న సూర్యభాయ్!

## 80 బంతుల్లోనే 90 పరుగులు

**న్యూఢిల్లీ:** టీమిండియా 360 డిగ్రీస్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ తన ఆటతీరుతో మరోసారి టాప్‌ట్రెండింగ్ అయ్యాడు. టెస్టుమ్యాచ్‌లో ఆడేందుకు బిసిసిఐకి దరఖాస్తుచేసిన ఎస్కేవై కీలక ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. హైదరాబాద్‌తోజరుగుతున్న రంజీమ్యాచ్‌లో కేవలం 80 బంతుల్లోనే 90 పరుగులుచేసాడు. వీటిలో 15ఫోర్లు ఒకసిక్స్ ఉన్నాయి. తన ట్రేడ్‌మార్క్ షాట్లతో మైదానం నలువైపులా బంతిని తరలించి అలరించాడు. ఒక ఓవర్‌లో వరుసగా నాలుగుఫోర్లు బాది ఔరా అనిపించాడు. మూడేళ్ల తర్వాత టెస్టుమ్యాచ్ ఫార్మాట్ ఆడుతున్న సూర్య ఆడిన తొలి మ్యాచ్‌లోనే అద్భుతంగా రాణించి పునరాగమనం ఘనంగా చాటిచెప్పాడు. అజింక్య రహానె సారథ్యంలోని ముంబై జట్టు ప్రస్తుతం హైదరాబాద్‌తో రంజీట్రోఫీ మ్యాచ్ ఆడుతోంది. టాస్ ఓడి తొలుత ముంబై జట్టు బ్యాటింగ్‌చేసింది. జట్టు ఆటగాడు ఎస్కేవై 112.50 స్ట్రైక్‌రేట్‌తో కేవలం 80 బంతుల్లో 90 పరుగులతో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. సూర్యకుమార్ ఇన్నింగ్స్ చూస్తుంటే రెడ్‌బాల్‌కాదు వైట్‌బాల్‌క్రికెట్ ఆడుతున్నాడేమో అనిపించింది. ధాటిగా ఆడిన సూర్య సెంచరీ మాత్రం పూర్తిచేయలేకపోయాడు. 90 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద శశాంక్ మల్హోత్రా ఆడిని ఔట్‌చేసాడు. సూర్య ఔట్ అయ్యే సమయానికి ముంబై జట్టు రెండు వికెట్ల నష్టానికి 176 పరుగులుచేసింది. సూర్య ఇన్నింగ్స్‌పై సోషల్‌మీడియాలోప్రశంసల జల్లు కురుస్తోంది.

# సొంతగడ్డపై పాక్‌కు ఘోర పరాభవం

## సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లండ్





**కరాచి:** సొంతగడ్డపై పాకిస్థాన్‌కు ఊహించని పరాభవం ఎదురైంది. కరాచీ టెస్టులోనూ ఓడిన పాకిస్థాన్ 0:3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఇంగ్లండ్ జట్టు క్లీన్ స్వీప్‌చేసింది. స్వదేశంలో పాక్‌జట్టు టెస్టుల్లో వైట్‌వాష్‌కు గురవడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసిరీస్‌లో అన్ని విభాగాల్లోను విఫలమైన పాకిస్థాన్ దారుణ ఓటమిని మూటగట్టుకుంది. ఇంగ్లండ్ బేజ్ బాల్ దెబ్బకు పాక్ చిత్తుగా ఓడిపోయింది. కరాచి టెస్టులో 112/2తో నాలుగోరోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ ముంగిట 55 పరుగుల టార్గెట్ ఉంటే 11.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఆజట్టు 8 వికెట్లతేడాతో గెలిచింది. పాక్‌పై తొలిసారిగా టెస్టుసిరీస్‌ను 3:0తేడాతో క్లీన్‌స్వీప్‌చేసింది. బెన్‌స్టోక్స్ కెప్టెన్సీలో బేజ్‌బాల్ అప్రోచ్‌తో దూకుడైన క్రికెట్ ఆడుతున్న ఇంగ్లండ్ గత 10 టెస్టుల్లో తొమ్మిది మ్యాచ్‌లు గెలిచి ఒక్క టెస్టులోనే ఓడటం గమనార్హం. 17 ఏళ్ల తర్వాత టెస్ట్ సిరీస్ ఆడేందుకు పాక్ గడ్డపై అడుగు పెట్టిన ఇంగ్లండ్ రావల్పిండి వేదికగా జరిగిన తొలిటెస్టులో 74 పరుగుల తేడాతో గెలిచింది. చివరిరోజు మరికాసేపట్లో ముగుస్తుందనగా చివరి వికెట్‌తీసిన ఇంగ్లండ్ బైలర్లు ఫ్లాట్ పిచ్‌పై జట్టును గెలిపించారుజ. ఇక ముల్తాన్ వేదికగా జరిగిన రెండోటెస్టును డ్రాగా ముగించేందుకు పాక్ పోరాడినా ఫలితం లేకపోయింది. చివరి సెషన్‌లో పాకిస్థాన్ వికెట్లుకోల్పోయి 27 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌కు వదిలేసింది. దీనితో మరో టెస్టు ఉండగానే సిరీస్ ఇంగ్లండ్ పరం అయింది. రెండుటెస్టుల విజయం ఊపుతో ఉన్న ఇంగ్లండ్ కరాచీ టెస్టులోనూ సత్తాచాటింది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 304 పరుగులకు ఆలౌట్ కాగా హ్యారీబ్రూక్‌సెంచరీతో ఇంగ్లండ్ 354 పరుగులుచేసింది. రెండో ఇన్నింగ్స్‌లో అరంగేట్ర స్పిన్నర్ రెహాన్ అహ్మద్ ఐదు వికెట్లు, జాక్‌లీచ్ మూడు వికెట్లతో సత్తా చాటడంతో పాక్ 216 పరుగులకే పరిమితం అయింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కారణంగా 166 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ మూడోరోజు ఆటముగిసేసమయానికి 17 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 112 పరుగులుచేసింది. నాలుగోరోజు ఉదయం 11.1 ఓవర్లు ఆడిన ఇంగ్లండ్ లక్ష్యం సాధించింది. బెన్‌డకెట్ 78 బంతుల్లో 82 పరుగులుచేస్తే బెన్‌స్టోక్స్ 43 బంతుల్లో 35పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.



# సన్‌రైజర్స్ జట్టులోకి మయాంక్ అగర్వాల్

**ముంబయి:** ఐపిఎల్ 2023 వేలానికి సమయం వచ్చేకొద్దీ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపిస్తున్న ఆటగాళ్ల జాబితా పెరుగుతోంది. మయాంక్ అగర్వాల్‌ను ఆరెంజ్ ఆర్మీ వేలంలో దక్కించుకుంటుందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రాసైతం ఇదే తరహా అభిప్రాయం వ్యక్తంచేసాడు. సన్‌రైజర్స్ మయాంక్ అగర్వాల్‌ను ఎంపికచేస్తుంది. జట్టుకు దూకుడు చూపించే ఓపెనర్ అవసరం. చాలా ఏళ్లపాటు జట్టును ముందుకు నడిపిన కేన్ విలియమ్సన్‌కూడా ఇపుడు సన్‌రైజర్స్‌లో లేడు. మయాంక్‌అగర్వాల్‌కు కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. స్వేచ్ఛగా షాట్లు ఆడతాడు. స్వార్థంలేకుండా ఆడతాడు. మయాంక్‌ను కెప్టెన్‌గా నియమించే యోచనలో ఆరెంజ్ మేనేజ్‌మెంట్ ఉండొచ్చని ఇర్ఫాన్ అన్నాడు. ఐపిఎల్‌సీజన్‌కోసం మయాంక్‌స్థానంలో శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌గా నియమించిన పంజాబ్‌కింగ్స్ మయాంక్ అగర్వాల్‌ను వేలానికి వదిలేసింది. గతంలో ఆర్సీబి, ఢిల్లీ కేపిటల్స్, రైజింగ్‌పూణె, సూపర్‌జెయింట్స్ తరఫున ఆడాడు. ఈ వేలంలో తొలిసెట్‌లో మయాంక్‌పేరు కనిపిస్తోంది. సన్‌రైజర్స్ జట్టులోప్రస్తుతం అబ్దుల్ సమద్, ఐడెన్‌మార్‌క్రమ్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌ఫిలిప్స్ వంటి బ్యాటర్లున్నారు. అభిషేక్‌శర్మ, వాషింగ్టన్ సుందర్ పరంగా స్పిన్ ఆల్‌రౌండర్లుఉన్నారు.



# అంపైర్ తప్పిదంతో ఫ్రాన్స్‌కు అన్యాయం

## మెస్సీ మూడోగోల్ చెల్లనే చెల్లదు

## ఫిఫారూల్స్ ఎత్తి చూపిస్తున్న ఫ్రాన్స్ ఫ్యాన్స్

**బ్యూనస్‌ఏరీస్:** ఫిఫా ప్రపంచకప్‌లో 36 ఏళ్ల నిరీక్షణ తర్వాత అర్జెంటీనా కప్ గెలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్‌ను పెనాల్టీ షూటౌట్‌లో ఓడించింది. అర్జెంటీనా మూడో వరల్డ్‌కప్ అందుకుంది. ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ అందుకున్న తొలి ప్రపంచకప్. అయితే అర్జెంటీనా ఈ మ్యాచ్‌లో అన్యాయంగా గెలిచిందని, అంపైర్ తప్పిదం వల్లనే జట్టుకు ట్రోఫీ దక్కిందని ఫ్రాన్స్ అభిమానులు వాదిస్తున్నారు. ఖతార్‌లోని లుసైల్ స్టేడియంలో ఫిఫా కప్ ఫైనల్‌జరిగింది. మ్యాచ్‌ప్రారంభించిన 23వ నిమిషంలోనే మెస్సీ తొలిగోల్‌చేసాడు. తర్వాత కాసేపటికే డిమారియా కూడా మరో గోల్‌చేయడంతో అర్జెంటీనా 2:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఫ్రాన్స్ జట్టు ఏమాత్రం పుంజుకోలేదు. చివరిలో 80వ నిమిషంలో లభించిన పెనాల్టీకిక్‌ను ఎంబాపేగోల్‌గా మార్చాడు. ఆవెంటనే మరోగోల్‌చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. అదనపు టైమ్‌లోకూడామ ఎస్సీ ఒక గోల్‌చేస్తే ఎంబాపే మరోగోల్‌చేసి స్కోర్లు సమంచేసాడు. పెనాల్టీ షూటౌట్‌లో 4:2తో అర్జంటీనా గెలిచింది. అదనపు టైమ్‌లో మెస్సీ చేసిన గోల్ చెల్లదని ఫ్రాన్స్ అభిమానులు అంటున్నారు. ఫ్రాన్స్ గోల్‌కీపర్ హ్యూగో లోరిస్ ఒక గోల్‌యత్నాన్ని అడ్డుకున్న సమయంలో బంతి ఆతడికి తగిలి రీబౌండ్ అయింది. దీన్ని అందున్న మెస్సీ తన కుడికాలుతో గోల్‌చేసాడు. ఆసమయంలోమెస్సీ ఆఫ్‌సైడ్‌రూల్ ఉల్లంఘించినట్లుకనిపించింది. కానీ స్పష్టంగా లేకపోవడంతో అర్జెంటీనాకు గోల్ లభించింది. తర్వాత ఎంబాపే కూడా మరోగోల్‌చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. మెస్సీ గోల్‌సమయంలో కొందరు అర్జెంటీనా సబ్‌స్టిట్యూట్‌లు వేడుక చేసుకునేందుక మైదానంలోకి అడుగుపెట్టారు. దీన్ని పాయింట్‌చేసి చూపిస్తున్న ఫాన్స్ అసలు ఈ గోల్ లెక్కలోకిరాదని వాదిస్తున్నారు. ఫిఫా రూల్స్ ప్రకారం మైదానంలో ఆడుతున్న ఆటగాళ్లు మాత్రమే ఉండాలి. వాళ్లుకాకుండా వేరే ఆటగాళ్లుమైదనంలో అడుగుపెడితే దాన్ని అంపైర్‌గమనిస్తే కఠిన నిర్ణయం ప్రకటించాలి. ఆసమయంలో గోల్‌ను కూడా లెక్కలోకి తీసుకోకూడదు. కానీ అర్జెంటీనా గోల్‌లో ఇంతర ఆటగాళ్లు మైదానంలోకి రావడాన్ని అంపైర్లుగమనించలేదు. ఈ నిబంధన అమలయితే అర్జెంటీనా చేసిన మూడో గోల్ లెక్కలోకిరాదు. తర్వాత ఎంబాపే గోల్‌చేయడంతో విజయం మాకే వచ్చేదని ఫ్రాన్స్ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# పాక్ బోర్డుపై కెప్టెన్ బాబర్ అలక!



**కరాచి:** ఇంగ్లండ్‌తోజరిగిన టెస్టుసిరీస్‌లో పాకిస్థాన్ ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. మొత్తంమూడు టెస్టుల్లోను ఓటమి పాలయింది. పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డుపై కెప్టెన్ బాబర్ అజామ్ అలిగాడు. కరాచీ టెస్టులో రెండోరోజు కాసేపు బాబర్ ఫీల్డింగ్‌కురాలేదు. తలనొప్పి కారనంగా బాబర్‌మైదానంలోకి రాలేదని చెప్పినా అసలు కారణం వేరే ఉందట. ముందురోజు రాత్రి డిన్నర్‌కువెళ్లేసమయంలో సెక్యూరిటీ సిబ్బందితో వివాదంజరిగింది. ఇందుకు నిరసనగా పాక్ కెప్టెన్ మైదానంలోకి రాలేదని తెలుస్తోంది. పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ స్పందిస్తూ ఇదొక దురదృష్టకరమైన సంఘటన అన్నాడు. పిసిబి అధ్యక్షుడు రమీజ్‌రజా ఈ వ్యవహారంలో జోక్యంచేసుకోవాలని డిమాండ్‌చేసారు. ఈపరిస్థితుల్లో ఆజమ్ పిసిబి మధ్య వివాదం రావడం సరికాదన్నారు. సెక్యూరిటీ సిబ్బంది కొత్తవాళ్లుకావడంతో సమస్య వచ్చిందని, బాబర్ ఆజమ్ సెక్యూరిటీ మధ్య వివాదం జరిగిందని, ఇందుకు నిరసనగా బాబర్ మైదానంలోక ఇరాకుండా నిరసన చేసాడని, పాక్ కెప్టెన్ తన సెక్యూరిటీ విషయంలో తనబోర్డుకు వ్యతిరేకంగానే నిరసన తెలుపుతున్నాడని లతీఫ్ అన్నాడు. తన సన్నిహితులతో డిన్నర్‌కోసం క్లిఫ్టన్‌లోని ఒక రెస్టారెంట్‌వైపువెళ్లాడు. దీనితో సెక్యూరిటీ గార్డు ప్రశ్నించాడు. ప్రోటోకాల్‌ప్రకారం క్రికెటర్లు హోటల్‌నుంచి బయటకు వెళ్లేముందు సెక్యూరిటీకి సమాచారం ఇవ్వాలి. బాబర్ అలాచేయకపోవడంతో కెప్టెన్ సిబ్బంది మధ్య వాగ్వాదంజరిగింది. చివరకు బాబర్‌కుమాత్రమే గార్డుమినహాయింపు ఇచ్చాడు. దీనితో పాక్ కెప్టెన్‌కు తీవ్ర ఆగ్రహం అసహనం చెలరేగింది.

# వాహన పరిశ్రమ వృద్ధి కష్టమే: మారుతీ చైర్మన్

**ముంబై, డిసెంబరు 20:** భారత వాహన పరిశ్రమలో కీలక విభాగం అయిన చిన్న కార్లపై నియంత్రణా భారం అధికంగా ఉందని మారుతీ సుజుకి ఇండియా చైర్మన్ ఆర్‌సి భార్గవ తెలిపారు. అలాగే అన్ని విభాగాల వాహనాలపై ఏకరీతి పన్ను వ్యవస్థ ఉందని తెలిపారు. దీనివల్ల వాహన రంగ వృద్ధికి మేలు జరగదని పేర్కొన్నారు. చిన్న కార్ల కొనుగోళ్లు పూర్వస్థాయిలో జరగడం లేదన్నారు. ఇది వాహన పరిశ్రమతో పాటు దేశానికీ మంచిది కాదని ఓ కార్యక్రమంలో అన్నారు. భారత తయారీ రంగం వేగంగా వృద్ధి చెందితేనే దేశ ఆర్థిక వృద్ధి రేటు పరుగులు పెడుతుందని భార్గవ అన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపడుతున్నప్పటికీ, అంతగా ఫలితాలు రావడం లేదన్నారు. క్షేత్రస్థాయి అమలులో లోపాలే దీనికి కారణమన్నారు. వాహన పరిశ్రమలో ఆరోగ్యకరమైన వృద్ధి నమోదు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్ల కొనుగోలులో కొత్త కస్టమర్ల సంఖ్య పెరిగితేనే అది సాధ్యమవుతుందన్నారు. ఫలితంగా మొత్తం కార్లు వినియోగించే వారి సంఖ్య పెరిగి మొత్తం పరిశ్రమకు ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రస్తుతం పెద్ద కార్ల విభాగాల్లో మాత్రమే వృద్ధి కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని విభాగాల్లో ఏకరీతి పన్ను వ్యవస్థ ఉండడం సరికాదన్నారు. ప్రస్తుతం ఆటోమొబైల్స్‌పై 28శాతం జిఎస్‌టితో పాటు వాహన రకాన్ని బట్టి ఒక శాతం నుంచి 22 శాతం వరకు అదనపు సెస్సు విధిస్తున్నారు. పూర్తిగా తయారుచేసిన యూనిట్లుగా దిగుమతి చేసుకున్న కార్లపై ఇంజిన్ పరిమాణం, ధర, బీమా, రవాణ అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని 60శాతం నుంచి 100 శాతం మధ్య కస్టమ్స్ సుంకాన్ని విధిస్తున్నారు. విద్యుత్తు వాహనాల విషయానికి వస్తే, చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని రకాల కార్లపై 5శాతం జిఎస్‌టి విధిస్తున్నారని భార్గవ గుర్తుచేశారు. దీంతో ఇక్కడ కూడా ఏకరీతి పన్ను వ్యవస్థ అమలవుతోందన్నారు. ఆటో రంగంపై ఇలా భారీ పన్నుల వల్లే పరిశ్రమ వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు మధ్యాహ్నానికి ఇంట్రాడే కనిష్టాలకు చేరుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీగా పెరిగాయి. అయితే లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. ఒకదశలో సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు లాభపడింది. చివరికి 103.90 పయింట్లు నష్టపోయి 61,702.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 35.15 పాయింట్లు నష్టపోయి 18,385.30 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.82.77 వద్ద నిలిచింది. టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకి, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. ఎల్ఐసి షేరు ఇంట్రాడేలో మూడు శాతానికిపైగా పెరిగి రూ.754.40 వద్ద ఆరు నెలల గరిష్టానికి చేరింది. ప్రమోటర్లు డిసెంబరు 20న బ్లాక్ డీల్స్ ద్వారా రూ.800 కోట్ల విలువైన షేర్లను విక్రయించే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో డాలర్ ఇండియా షేరు 1.71 శాతం క్షీణించి రూ.578.85 వద్ద నిలిచింది.

# హెచ్‌డిఎఫ్‌సి వడ్డీరేట్లు పెంపు



**ముంబై, డిసెంబరు 20:** హెచ్‌డిఎఫ్‌సి తన ఆర్‌పిఎల్‌ఆర్ (రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేట్)ను 35 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో కనీస రేటు 8.65 శాతానికి చేరింది. సవరించిన రేటు ఈ నెల 20 అంటే మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. గృహరుణాలపై 8.65 శాతం వడ్డీ ఉంటుందని, అయితే ఇది 800, ఆపైన క్రెడిట్ స్కోరు ఉన్న వారికి మాత్రమేనని తెలిపింది. ఇది పరిశ్రమలోనే అతి తక్కువ రేటు అని వివరించింది. ప్రస్తుతం 740 పైన క్రెడిట్ స్కోరు ఉన్న వారికి 8.75 శాతం వడ్డీకి ఎస్‌బిఐ గృహ రుణాలిస్తోంది. ఈ ఆఫర్ 2023 జనవరి 31 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. మామూలుగా అయితే 800 క్రెడిట్ స్కోరు పైన ఉన్నవారికి ఎస్‌బిఐ గృహ రుణ వడ్డీ 8.9శాతంగా ఉంటుంది. ఇదేవిధంగా ఐసిఐసిఐ బ్యాంకు కూడా పండుగ ఆఫర్ కింద 750పైన స్కోరు ఉన్నవారికి 8.75 శాతానికే రుణాలిస్తోంది. ఈ ప్రత్యేక రేటు డిసెంబరు 31 వరకు మాత్రమే. బ్యాంకు సాధారణ రేటు 8.95శాతం నుంచి ప్రారంభమవుతుంది.

# అంబానీ, అదానీలతో పోటీకి విప్రో సై


**ముంబై, డిసెంబరు 20:** దేశంలోని అన్ని ప్రముఖ బిజినెస్ గ్రూప్స్ తమ వ్యాపారాల విస్తరణలో భాగంగా అనేక రంగాల్లోకి ప్రవేశించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ క్రమంలోనే దేశంలోని 4వ అతిపెద్ద ఐటి సేవల సంస్థ విప్రో గ్రూప్‌కు అనుబంధంగా ఉన్న విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్, ఆహార ఉత్పత్తుల రంగంలో తన వ్యాపారాన్ని విస్తరించేందుకు కేరళకు చెందిన ప్రఖ్యాత నిరాపారాను కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. కొన్ని నెలల కిందట దేశీయ ఆహార ఉత్పత్తుల మార్కెట్లోకి ప్రవేశించే ప్రణాళికను ప్రకటించింది. దీని కొంద స్నాక్స్, సుగంధ ద్రవ్యాలు, సిద్ధంగా ఉన్న ఆహార ఉత్పత్తులను విక్రయించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ వ్యాపారాన్ని విస్తరించడానికి కేరళ ప్రసిద్ధ నిరపారా కంపెనీని సొంతం చేసుకుంటోంది. దీనికి సంబంధించిన డీల్‌పై ఇప్పటికే సంతకాలు జరిగాయి. కంపెనీకి కుక్ విభాగంలో స్థిరమైన స్థానం ఉందని నిరపారా వెల్లడించింది. కేరళ కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న నిరపారాకు తన వ్యాపారంలో 63శాతం కేరళ నుంచి వస్తుండగా, 8శాతం భారతదేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన వ్యాపారంలో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి 29శాతాన్ని సంపాదిస్తోంది. గల్ఫ్ దేశాల నుంచి నిరపారా తన వ్యాపారాన్ని ఎక్కువగా పొందుతోందని విప్రో ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ అగర్వాల్ వెల్లడించారు. 1976లో ప్రారంభించబడిన నిరపారా మసాలా దినుసులతో పాటు రెడీమేడ్ పుడ్డింగ్ పౌడర్‌కు ప్రసిద్ధి చెందింది. కేరళ ప్రజలు రోజూ ఉపయోగించే ఉత్పత్తులను నిరపారా ఇంట్లోనే తయారు చేసి విక్రయిస్తోంది. నిరపారా బ్రాండ్ మసాలా దినుసులు, అప్పం, ఇడియప్పం, దోస, ఇడ్లీ మొదలైన వాటికి సంబంధించిన రైస్ పౌడర్‌లు కీలక ఉత్పత్తులుగా ఉన్నాయి. ఎఫ్ఎంసిజి రంగంలో రిలయన్స్ ఇండిపెండెన్స్ పేరుతో పోటీకి సిద్ధం అవుతుండగా, అదానీ విల్మర్ పేరుతో అదానీ గ్రూప్ కూడా భారత వ్యాపారంలో ఉంది. అయితే ఇప్పటికే అనేక ఉత్పత్తులతో ప్రజలకు చేరువైన విప్రో కన్జూమర్ దానిని మరింతగా విస్తరించేందుకే చర్యలు చేపట్టింది. నిషా అంబానీ రాకలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ వ్యాపారం శరవేగంగా వృద్ధి చెందుతోన్న సంగతి విదితమే. దేశంలో ఎఫ్ఎంసిజి రంగం చాలా పెద్దది మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను కవర్‌చేస్తున్నందన చాలా కంపెనీలు ఈ రంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాయి.



# వాణిజ్యం

# మస్క్‌ని వెనక్కి నెట్టిన అదానీ


**ముంబై, డిసెంబరు 20:** గౌతమ్ అదానీ ప్రపంచ సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ కంటే వెనుకబడి ఉండవచ్చు, కానీ గత యేడాది కాలంలో అదానీ కొన్ని విషయాల్లో మాత్రం ట్విట్టర్ సిఇఒను ఓడించి కొత్త స్థానాన్ని సాధించాడు. దీనికి ప్రధాన కారనం 2022లో ఎలాన్ మస్క్ సంపద భారీగా క్షీణించడమే. కేవలం ఒక్క యేడాదిలో ఎలాన్ మస్క్ 114 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయాడు. ఇదే సమయంలో భారత పారిశ్రామికవేత్త అదానీ సంపద మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. 2022 బాగా కలిసొచ్చింది కేవలం గౌతమ్ అదానీకి అనటం అతిశయోక్తి కాదు. ఎందుకంటే ఈ కాలంలో ఆయన ప్రపంచ కుబేరుల్లో 3వ స్థానాన్ని అధిరోహించారు. ఆసియా నుంచి ఈ ఘనతను సాధించిన తొలి వ్యాపారవేత్తగా కూడా ఈయనే నిలిచారు. అనేక కంపెనీలను కొనుగోలు చేయడంతో పాటు తన సంపదను 49 బిలియన్ డాలర్లకుపైగా పెంచుకు న్నారు. గౌతమ్ అదానీ 2022లో అత్యధికంగా సంపాదిస్తున్నవారి జాబితాలో నంబర్-1గా నిలిచారు. ఇదే సమయంలో ఎలాన్ మస్క్ మాత్రం ఈ జాబితాలో అట్టడుగు స్థానానికి చేరుకున్నారు. ట్విట్టర్ కొనుగోలు నిర్ణయంతో ఎలాన్ మస్క్ సంపద కరిగిపోయింది. పైగా



సమయానికి ట్విట్టర్ డీల్‌ముగించడం కోసం తప్పని పరిస్థితుల్లో ఆయన తన టెస్లా వాటాలను కూడా అమ్ముకోవాల్సి వచ్చింది. అలా ట్విట్టర్ కంపెనీని సొంతం చేసుకున్నప్పటి నుంచి ఆయన సంపదలో క్షీణత కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో 40 బిలియన్ డాలర్లు విలువైన టెస్లాషేర్లను ఈయేడాది విక్రయించారు. సంపద క్షీణత తర్వాత ఆయన ఆస్తి విలువ ప్రస్తుతం 156 బిలియన్ డాలర్లుగా ఉందని తెలుస్తోంది. 2022లో మస్క్ సంపాదన అత్యల్పంగా నమోదైంది. గుజరాత్, అహ్మదాబాద్ వ్యాపారవేత్త అయిన అదానీ 60యేళ్ల వయస్సులో అలుపెరుగని బాటసారిగా మారారు. ప్రపంచ కుబేరుల్లో మూడోస్థానంలో నిలిచిన గౌతమ్ అదానీ సంపద 125 బిలియన్ డాలర్లుగా ఉంది.

# యుపిఐ లావాదేవీలకూ బీమా

**ముంబై, డిసెంబరు 20:** యుపిఐ లావాదేవీలకూ బీమా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీనికోసం హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేటిఎం మొబైల్ అప్లికేషన్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ వెల్లడించింది. మోసపూరిత లావాదేవీ జరిగినప్పుడు రూ.10వేల వరకు బీమా రక్షణ లభిస్తుందని పేర్కొంది. దీని కోసం యేడాదికి రూ.30 ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది. త్వరలోనే యేడాదికి రూ.లక్ష వరకు లావాదేవీలనూ దీని పరిధిలోకి తీసుకురాబోతున్నట్లు పేర్కొంది. పేటిఎం యాప్‌లో పేమెంట్ ప్రొటెక్ట్‌ను ఎంచుకుని పేరు, మొబైల్ నంబర్ నమోదు చేసి, ప్రీమియం చెల్లించడం ద్వారా ఈ పాలసీని ఎంచుకోవచ్చని వెల్లడించింది. యుపిఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై నమ్మకం పెంచడంతో పాటు, సైబర్ నేరాల వల్ల వినియోగదారులు ఆర్థికంగా నష్టపోకుండా చూసేందుకు ఈ బీమా తోడ్పడతుందని పేటిఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భవేశ్‌గుప్తా తెలిపారు. యుపిఐ, వ్యాలెట్ ద్వారా జరిగిన డిజిటల్ ఆర్థిక లావాదేవీలను హామీ ఇచ్చిన మేరకు కవర్‌చేస్తుంది. ఏదైనా యుపిఐ మోసపూరిత లావాదేవీలను ఈ పాలసీ కవర్ చేస్తుంది. మొబైల్ వ్యాలెట్ నుంచి అనధికారిక చోరీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఫిషింగ్, ఇ-మెయిల్ స్పూఫింగ్ ద్వారా వచ్చే నష్టాలను బీమా మొత్తం వరకు కవర్ చేస్తుంది. మోసపూరిత లావాదేవీల కారణంగా ఇఎంఐ చెల్లింపులు మిస్ అయినా, కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోయినా బ్యాంకులు విధించే ఛార్జీలను హామీ ఇచ్చిన మొత్తం వరకు కవలర్ చేస్తుంది. కార్డు, మొబైల్,



ల్యాప్‌టాప్, ఇతర డివైజులు దొంగిలించడం కారణంగా జరిగిన మోసాలను పాలసీ కవర్ చేయదు. పరిమితం చేసిన వెబ్‌సైట్‌లు, గ్యాంబ్లింగ్, ప్రొఫెషనల్, బిజినెస్ కార్యకలాపాల వల్ల జరిగిన మోసాలు, క్రిప్టో కరెన్సీ నష్టాలను కవర్ చేయదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.